epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 332 పేజీలు : 10+4 వెల : 6.50

ప్రభుత్వ ఉద్యోగులకు 5వ తేదీలోపునే జీతాలు 2లో

ప్రజా కవి అందెశ్రీకి నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవి 6లో



2024

శుభాకాంక్షలు

కొత్త సంవత్సరం 2024 సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ,
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఆదివారం 2024 కొత్త సంవత్సర వేడుకల దృశ్యం

# వెలుగులు చిమ్ముతూ నవోదయం

ప్రపంచవ్యాప్తంగా అంబరాన్నంటిన కొత్త సంవత్సర సంబురాలు

**న్యూఢిల్లీ,డిసెంబరు 31:** కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామంటే ప్రజలందరిలోను ఎంతో ఉత్సాహం నెలకొంటుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజ లు, యువత, చిన్నారులు అన్ని వర్గాల్లోను కొత్తసంవత్సరజోష్ రగులుతుంది. కొత్తకొత్త ఆశలతోప్రపంచ మానవాళి మొత్తం 2024 సంవంత్సరంలోనికి ప్రవేశించింది. గతసంవత్సర అనుభవాలను నెమరువేసుకుంటూ కొత్త సంవత్సరంలో మరింతగా ముందుకు కదిలివెళ్లాలన్న లక్ష్యాలతో యువత, మహిళ, అన్ని వర్గాలు కొత్తసంవత్సర వేడుకల్లో పాలుపంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా యువత, చిన్నారులు అన్నివర్గాలుకొత్త సంవత్సర జోష్‌లో నిండిపోయారు. మొట్టమొదటిసారిగా పసిఫిక్ దీవుల్లోని న్యూజిలాండ్‌కుసమీపంలోనే ఉన్న కిరిబాటి దీవుల్లో ప్రారంభం అయినప్పటికీ న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో కొత్త సంవత్సర సంబరాలు అంబరాన్ని తాకాయి.ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, యూరోప్ దేశాల్లో అన్ని చోట్లా కొత్తసంవత్సర సంబరాలు ఆకాశాన్ని అంటాయి. క్రాకర్స్ పేల్చి కొందరు, మిఠాయిలు, చాక్లెట్లు పంచుకుంటూ మరికొందరు వీధుల్లోకి వచ్చిఒకరికొకరుశుభాకాంక్షలు తెలుపుకున్నారు. ≫2

**డిజెలు, డాన్స్‌లతో దద్దరిల్లిన భారత్ నగరాలు**

**న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో తొలుత ప్రారంభమైన వేడుకలు**

## వికసిత్ భారత్ స్ఫూర్తితో కొత్త యేడాదిలోకి..

23లో సాధించిన విజయాలు అనేకం..

మహిళా బిల్లు ఆమోదించాం..

జి-20ని ఘనంగా నిర్వహించాం..

'చంద్రయానం' చేశాం..

'ఆస్కార్'నూ సాధించాం..

మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** భారత్ ఈ ఏడాదికాలంలో ఎన్నో ఘనతలు సాధించిందని, 2023లో దేశప్రజల్లో వికసిత్ భారత్ స్ఫూర్తి రగిలిందనిప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ ఏడాదిచిట్టచివరి మన్‌కీబాత్‌లో దేశప్రజలనుద్దేశించి ఆకాశవాణి ప్రసంగంచేసారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లుకు ఈ ఏడాదిలోనే ఆమోదంలభించిందని, భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అన్నారు. దీనిపై దేశప్రజలు సంతోషం వ్యక్తంచేస్తూ లేఖలు రాస్తున్నారని గుర్తుచేసారు. ప్రతిష్టాత్మక జి20 సదస్సును విజయవంతంగా నిర్వహించామని ప్రస్తుతం భారత్‌లోని ప్రతి ప్రాంతం ఎంతో ఆత్మవిశ్వాసంతో నండి ఉందని అన్నారు. దేశప్రజల్లో వికాస, స్వయం సమృద్ధి భారత్‌స్ఫూర్తి రగిలిందని చెప్పారు. 2024లోనూ దాన్ని కొనసాగాఇంచాలనిపిలుపునిచ్చారు. ఈ ఏడాది నాటునాటు పాటకు ఆసానకర్ అవార్డు దక్కడంతో దేశం మొత్తం ఉర్రూతలూగిందని మోడీ అన్నారు ఎలిఫెంట్ విష్పరర్స్‌కు సైతం ≫2



# ఇది రైతు, మహిళ, యువత వత్సరం

కొత్త యేడాదిలో ఈ ముగ్గురి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం

రెండు గ్యారంటీలు అమలు చేశాం

మిగిలిన నాలుగు అతిత్వరలోనే చేస్తాం

సాగునీటిపై కూడా శ్వేతపత్రం ఇస్తాం

**ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలతో సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్31:** తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మీ అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. నిర్బంధాలు,ఇనుప కంచెలను తొలగించాం. పాలనలో ప్రజలను బాగస్వాములను చేశాం. ప్రజాస్వామ్య పునరుద్ధరణ,పౌరులకు స్వేచ్ఛ ఉంటుందన్న హామీని నిలబెట్టుకున్నాం. ఆరింటిలో రెండు గ్యారంటీలు అమలు చేశాం, కొత్త ఏడాదిలో మిగతా గ్యారంటీల అమలుకు సిద్దంగా ఉన్నాం అని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సిఎం రేవంత్ సందేశం విడుదల చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాలి. అభివృద్దిలో రాష్ట్రం అగ్రభాగాన ఉండాలి అన్నది మన ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. యువత భవిత మాకు ప్రాధాన్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు అందించి, వారి భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు సమూల ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్దంగా ఉంది. రైతుల విషయంలో ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం. ఈ నూతన సంవత్సరరో రైతు-మహిళ-యువత నామ సంవత్సరం'గా సంకల్పం తీసుకున్నామన్నారు. గత పాలనలో స్తంభించిపోయిన పాలన వ్యవస్థ సమూల ప్రక్షాళనకు సంకల్పించాం. ప్రజాపాలనకు అనుగుణంగా వ్యవస్థల పునర్ వ్యవస్థీకరణ జరుగుతోందన్నారు. ప్రజల గోడు వినేందుకు ప్రజాభవన్‌లో ప్రజవాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యనిర్వాహచక వ్యవస్థలో మానవీయత జోడించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిపుష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఆర్థిక,విద్యుత్ రంగాలలో వాస్తవ పరిస్థితులను శ్వేత పత్రాల ద్వారా మీ ముందు ఉంచామన్నారు. త్వరలో సాగునీటి రంగంలో జరిగిన అవినీతిపై కూడా శ్వేతపత్రంతో వాస్తవాలు వెల్లడిస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామని, దోపిడీకి గురైన తెలంగాణ ప్రజల సంపదను తిరిగి రాబడుతామని ≫2



## 16వ ఆర్థిక సంఘం చైర్మన్‌గా పనగారియా

**న్యూఢిల్లీ, డిసెంబరు31:** నీతిఆయోగ్ మాజీ వైస్‌చైర్మన్ అరవింద్ పనగారియాను 16వ ఆర్థికసంఘం చైర్మన్‌గా కేంద్రం నియమించింది. ఆయనతో పాటు రిత్వీక్‌రంజనం పాండేను కమిషన్ కార్యదర్శిగా నియమించింది. 16వ ఆర్థికసంగం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌నుప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ గతనెలలో ఆమోదించింది. ఐదేళ్లకాలానికి అంటే 2026-27 నుంచి 2030-31వరకూ ఉన్న కాలానికి సంబంధించిననివేదికను 2025 అక్టోబరు 31వ తేదీలోగా రాష్ట్రపతికి కమిషన్ అందచేయాల్సి ఉంటుంది. కేంద్రం రాష్ట్రాలమధ్య పనున్నల పంపిణీ, ఆదాయం పెంపుదలకు సంబంధించిన చర్యలను ఆర్థికసంఘం సూచిస్తుంది. ఫైనాన్సింగ్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్‌కోసం ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లపై కూడా సమీక్షజరుపుతుంది. కేంద్ర రాష్ట్ర ఆర్థికసంబంధాలపై ≫2

# 'కోడ్' కూస్తే సాధ్యమేనా?

**ఆరుగ్యారంటీలను ఫిబ్రవరిలోపే పూర్తిచేయాలి**

పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పిస్తేనే ఆ హామీల అమలు సాధ్యం: మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్31:** అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్.... వాటిపై తక్షణమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని బిఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మార్చి 17తో వందరోజులు పూర్తవుతాయని గుర్తు చేసిన హరీశ్‌రావు... ఫిబ్రవరి నెలాఖరులోపే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే ఆరు గ్యారెంటీల అమలు పరిస్థితి ఏంటీ? అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం బిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. కోడ్‌వస్తే గ్యారంటీల అమలులో మరింత జాప్యం జరిగే అవకాశంఉందని అభిప్రాయపడ్డారు. కోడ్ పేరిట గ్యారంటీల దాటవేత జరుగుతుందా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతోన్నాయన్నారు. గ్యారంటీలకు సంబంధించి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకని జీవోలు విడుదల చేస్తే కోడ్ వచ్చినా ఇబ్బంది ఉండదన్నారు. శ్వేత పత్రాలు కూడా హామీల ఎగవేత పత్రాలా? అనే అనుమానం కలుగుతోందన్నారు. ప్రభుత్వం గ్యారంటీలకు సంబంధించి ఏం చేసినా ఫిబ్రవరి 20వ తేదీ లోపే చేయాలన్నారు. ఆరు గ్యారెంటీలలో మొత్తం 13 హామీలు ఉన్నాయని, అందులో 2 హామీలుకు మాత్రం కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీల స్కీమ్స్‌ల అమలు కోసం మార్గదర్శకాలు పార్లమెంట్ ఎన్నికల కోడ్ కంటే ముందే కాంగ్రెస్ సర్కార్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ పెడితేనే హామీల అమలు సాధ్యమవుతుదన్నారు.ఈ ఖరీఫ్‌లో ఎలాగూ బోనస్ ఇవ్వలేదు, యాసంగి పంట కూడా లోక్‌సభ ఎన్నికల సమయంలోనే వస్తున్నందున పంట బోనస్‌పై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబర్ 9 నాడే రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఆసరా పింఛన్ల పెంపు, 200 యూనిట్లలోపు విద్యుత్ బకాయిల మాఫీ అమలు చేస్తామని హామీ ఇచ్చినా.. ఇంకా అమలు కాలేదని మండిపడ్డారు. ఫిబ్రవరి 3వ వారం లోపు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి ఉన్నట్లు లేకపోతే ఎగవేసే ప్రయత్నంగా చూడాల్సి ఉంటుందన్నారు. వడ్లకి బోనస్ ఇస్తాం అని కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిందన్నారు. ఇప్పుడు గైడ్‌లైన్స్ ఇస్తే యాసంగిలోనైనా ంరైతులకు లబ్ది అవుతుందన్నారు. రైతుబంధు నిధుల విషయంలో ప్రభుత్వం వైపు నుంచి స్పష్టత లేదన్నారు. దాటవేత,ఎగవేత,కోతలకు కాంగ్రెస్ సర్కార్ ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తాం అన్నారని గుర్తు చేశారు. మార్చి 17 నాటికి 100 రోజులు అవుతుదని, ఈ లోగా పూర్తి చేస్తామని, తొందర ఎందుకు అని కాంగ్రెస్ అంటుందని తెలిపారు. ప్రభుత్వం తీరు చూస్తుంటే దాటవేత, ఎగవేత అన్నట్టుగా ఉందన్నారు. ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు పెంచినట్లు చెప్పిన సర్కార్... ఎంతమందికి వర్తించిందో వివరాలు చెప్పలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వ ≫2

# కొత్త సర్కార్ 'అప్పు'చూపులు!

రూ. 13 వేల కోట్ల మేర రుణం కోరుతున్న ప్రభుత్వం

కొత్త యేడాది తొలి మూడు నెలలకు ఇండెంట్

ఇప్పటికే రూ. 1,400 కోట్లు అప్పు తెచ్చిన ప్రభుత్వం



**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కొత్త ఏడాది తెలంగాణలోని కొత్త సర్కార్ 13 వేలకోట్ల రూపాయల మేర అప్పు చేయబోతోంది. ప్రస్తుత 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చివరి క్వార్టర్ అయిన కొత్త సంవత్సరం తొలి మూడు నెలల్లో కనీసం రూ.13 వేల కోట్ల మేర మార్కెట్ రుణాలు సేకరించనుంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఐదు రోజుల్లోనే డిసెంబరు నెలలో రిజర్వ్ బ్యాంక్ నుండి రూ.1,400 కోట్లు చొప్పున తొలిసారిగా అప్పు తెచ్చింది. డిసెంబరు 12వ తేదీన రూ.500 కోట్లు, తిరిగి 19వ తేదీన మరోసారి రూ.900 కోట్లు చొప్పున రుణాలు సేకరించింది. తాజాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ.13 వేల కోట్లు తీసుకువచ్చేందుకు ఇండెంట్ పెట్టింది. ఆర్థిక శాఖ అధికారవర్గల సమాచారం మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన ప్రభుత్వాలతో రిజర్వ్ బ్యాంక్ సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో జనవరి నుండి మార్చి నెల నాటికి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మొత్తం మార్కెట్ రుణాల పరిమాణం 4,13,452 కోట్ల రూపాయలుగా ఉంటుందని తేల్చింది. ఇందులో తెలంగాణ ప్రభుత్వం జనవరి నుండి మార్చి నెల వరకూ కనీసం రూ.13వేలకోట్ల మేర బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా రుణాలను సేకరించనుంచనుంది. రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం 2024 సంవత్సరంలో జనవరి 9వ తేదీన రూ.1,000 కోట్లు, ఇదే నెల 16వ తేదీన రూ.2,000 కోట్లు, 30న మరో రూ.1,000 కోట్లతో జనవరి నెలలో మొత్తం రూ.4 వేల కోట్లకు తెలంగాణ ప్రభుత్వం బిడ్‌వేయనుంది. మళ్లీ ఫిబ్రవరి నెలలో 13వ తేదీన రూ.1,000 ≫2

## రేషన్‌కార్డుల కెవైసికి నెలాఖరు గడువు



**హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్‌కార్డు లబ్దిదారులకు ప్రభుత్వం డేట్ ఫిక్స్ చేసింది. గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న రేషన్‌కార్డు కేవైసి ప్రక్రియను జనవరి 31తో ముగియనుంది. బోగస్ రేషన్ కార్డుల ఏరివేతతో పాటు, సరుకుల దుర్వినియోగం అరికట్టేందుకు ప్రభుత్వం నో యువత్ కస్టమర్ పేరుతో రేషన్‌కార్డుల వెరిఫికేషన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2014 నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డుల ప్రక్షాళన చేపట్టలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రేషన్‌కార్డులో పేరున్న వారికి ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తూ వస్తున్నది. గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా ఎంతో మంది చనిపోగా, మరికొందరు వివాహాలు చేసుకుని అత్తారింటికి వెళ్లగా, మరికొంత మంది కొత్తకాపురాలు పెట్టారు. ఈ నేపథ్యంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం కెవైసి నిర్వహిస్తుంది. ప్రస్తుతం రేషన్‌కార్డుల్లో పేరున్న వారంతా వేలిముద్రలు వేయాలని స్పష్టం చేసింది. దీంతో రెండు నెలలుగా రేషన్ దుకాణాల్లో డీలర్లు ఈ కేవైసి సేకరిస్తున్నారు. దీనికోసం ఆధార్‌కార్డు, వేలిముద్రలు, కంటిపాప గుర్తింపును తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 70.80శాతం ఈ కేవైసి పూర్తియింది. ఇందులో 87.81శాతంతో ≫2

# అధికారుల చేతిలో దేవుడి 'చక్రం'!

**పూర్తిస్థాయి ఇఒలు లేక ఆలయాల్లో కొరవడిన పర్యవేక్షణ**

గత ప్రభుత్వ నేతల అండదండలతో

చక్రం తిప్పుతున్న కొందరు అధికారులు

ఒకచోట నియామకం.. మరొక చోట వేతనం

దేవుడి మాన్యాలు అన్యాక్రాంతం

కొత్త ప్రభుత్వంలోనైనా పరిస్థితి మారేనా?



**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తప్రభుత్వం కొలువుదీరి దాదాపు నాలుగు వారాలు కావొస్తున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ ప్రక్షాళన ఎప్పుడో అని ఆ శాఖ ఉద్యోగులలో చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వంలోని నాయకుల అండదండలతో దేవాదాయ శాఖలో కొందరు అధికారులు చక్రం తిప్పుతున్నారు. ఏళ్ల తరబడి ఒకే స్థానంలో పని చేస్తూ ఆడిందే ఆట.. పాడిందే పాటగా వ్యవహరిస్తున్నప్పటికీ వారిపై ఎలాంటిచర్యలు తీసుకున్న దాఖలాలులేవు. గత ప్రభుత్వంలో కమిషనర్ వంటి ఉన్నత స్థాయి పోస్టులో సైతం ఇన్‌చార్జిగా అనిల్‌కుమార్ బాధ్యతలు నిర్వర్తించారు. ఐదేళ్ల నుంచి పదవిలో కొనసాగుతున్న ఆయన పదవీ విరమణ చేసి రెండేళ్లయినప్పటికీ గతప్రభుత్వం ఆయనను ఇన్‌చార్జిగా కొనసాగిస్తూవచ్చింది.ఇక రాష్ట్రంలోని ≫2



ముంబయిలోని గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద ఆదివారం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించిన బిఎంసి వర్కర్లు

# వెలుగులు చిమ్ముతూ నవోదయం

కార్పొరేట్ స్థాయిలో అయితే ఉద్యోగులు అందరూ యువత మొత్తం బహిరంగప్రదేశాల్లో గుమికూడి డిజెల హోరులో కొత్తసంవత్సర జోష్‌తో ఊగిపోయారు. ప్రజలందరూ వీధుల్లోకి వచ్చి ఒకరినొకరు పలక రించుకునినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాంటిది భారత్‌కంటే మరికొన్ని ప్రపంచదేశాల్లో ముందుగానే కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభం అవుతున్నాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. కానీ అదే వాస్తవం. ప్రపంచంలో భారత్‌కంటేముందుగానే కొన్ని దేశాల్లో కొన్ని గంటల తేడాతో ముందుగానే కొత్తసంవత్సర వేడుకలు ప్రారంభం అవుతాయి. పసిఫిక్ ద్వీపకల్పదేశాలయిన టోంగా, సమోవా, కిరిబాటి, న్యూజిలాండ్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు భారత కాలమానంప్రకారం తెల్లవారుఝామున 3.30 గంటలకే వేడుకలు ప్రారంభం అవుతాయి. ఇక న్యూజిలాండ్‌లో ఆదివారం సాయంత్రంనుంచే కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభం అవుతాయి. ఇదే సమయానికి దక్షిణకొరియా, ఉత్తరకొరియా దేశాలు కొత్తసంవత్సరంలోకి అడుగుపెడతాయి. ఇక భూటాన్,నేపాల్, బంగ్లాదేశ్‌లు మనకంటే 30 నిమిషాలముందు కొత్తసంవత్సరంలోకి ప్రవేశిస్తాయి. ఇక మనకంటే వెనుక అంటే మనం జరుపుకున్న తర్వాత కొత్తసంవత్సర వేడుకలు జరుపుకునేదేశాలు కూడా ఉన్నాయి. జనావాసాలు అంతగా లేని హౌలాండ్, బేకర్‌దీవిల్లో అయితే భారత కాలమానంప్రకారం జనవరి ఒకటవ తేదీ సాయంత్రం 5.30 గంటలకుప్రారంభిస్తారు. ఇక్కడే చివరిగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. భారత్‌లోజరిగిన నాలుగున్నర గంటలకు సుమారు 43 దేశాలు ఒకేసారి కొతనత ఏడాది 2024కి స్వాగతం చెబుతాయి. వాటిలోనార్వే, ఫ్రాన్స్, ఇటలీ, ఐరోపా దేశాలతోపాటు కాంగో, అంగోలా, కామెరూన్‌వంటి ఆఫ్రికా దేశాలు కూడా ఉన్నాయి. భారత్ తర్వాత 5.30 గంటలకు ఇంగ్లండ్‌లోన్యూఇయర్ మొదలువుతుంది. అలాగే అమెరికాలో అయితే భారత కాలమానంప్రకారం జనవరి ఒకటవ తేదీ ఉదయం స్వాగతం పలుకుతారు. భారత్‌లో న్యూఇయర్‌వేడుకలు జరుపుకునే సమయానికే శ్రీలంక వాసులు కూడా వేడుకలు జరుపుకున్నారు. అనేక ప్రధాన నగరాల్లో లేజర్‌షోలు, ఫైర్‌వర్క్స్ షోలతో మారుమోగించారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో సిడ్నీ హార్బర్ వద్ద లేజర్‌షోలు జిగేల్‌మనిపించాయి.సూర్యోదయ భూమిగాపేరున్న జపాన్‌లో మనకంటే మూడున్న రగంటల ముందే కొత్తసంవత్సరంలోకి ప్రవేశించింది.2024 సంవత్సరం భారత్‌దేశంలోకి అడుగుడిన సమయం తర్వాత సుమారు 43 దేశాలు ఒకేసారి కొత్త సంవత్సరంలోకి వస్తున్నాయి. భారత్‌లో జనవరి ఒకటి ఉదయం 10.30 గంటల తర్వాత అమెరికాలోనిన్యూయార్క్ నగరంకొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. అమెరికాపరిధిలోని బేకర్, హోవార్డ్‌దీవుల్లో చివరిగా కొత్తసంవత్సరవేడుకలు జరుగుతాయి. రష్యాలో అయితే రెండుసార్లు జరుపుకుంటారు. జనవరి ఒకటి ఒకసారి, పాత జూలియన్ క్యాలెండర్‌ప్రకారం జనవరి 14 రెండోసారి జరుపుకుంటారు. జనవరి ఒకటవ తేదీ కొత్తసంవత్సర వేడుకలు జరుపుకోని దేశాల్లో చైనా, వియత్నాం, సౌదీ అరేబియా, ఇజ్రాయిల్‌లున్నాయి అక్కడ ఆదేశాల క్యాలెండర్లప్రకారం కొత్తసంవత్సర వేడుకలు జరుగుతాయి. అలాగే భారత్‌లోకూడా చిన్న పెద్ద మహానగరాల్లో కొతనత సంవత్సర జోష్‌లో యువతరెచ్చిపోయారు. వీధుల్లోకి వచ్చారు. బైకులపై ర్యాలీలు తీస్తూ హ్యాపీ న్యూయిర్ అంటూ పెద్దపెట్టున నినాదాలుచేస్తూ హడావుడి సృష్టించారు. ఢిల్లీ,ముంబయి, కోల్‌కత్తా,చెన్నై హైదరాబాద్,లక్నో, పాట్నా, అహ్మదాబాద్, ప్రముఖ పర్యాటకప్రాంతం అయిన హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లా, జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్, జమ్ములోని వైష్ణోదేవి ఆలయం వద్దకు కొత్తసంవత్సర వేడుకల్లో పాల్గొనేందుకు వేలాదిగా పర్యాటకులు తరలివచ్చారు. 12 గంటలు కాగానే కొత్తసంవత్సర కేక్‌లు కట్‌చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ ఆనందడోలికల్లో తేలియాడారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు జనవరి 5లోపునే జీతాలు!

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్‌రెడ్డి సర్కార్ శుభవార్త చెప్పనుంది. ఈ మేరకు జనవరి 5వ తేదీ లోపుగానే జీతాలు చెల్లించాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అవసరమైతే ప్రభుత్వం అమలుచేస్తున్న ఇతర పథకాలకు సంబంధించి నిధులనుతాత్కాలికంగాఅపి ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని పట్టుదలతో ఉంది. వీరితో పాటు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షను సొమ్మును కూడా విడుదల చేయనుంది.కాగా ఉద్యోగుల వేతనాలకు 3,114.94 కోట్ల రూపాయలు, పదవీ విరమణ చేసిన ప్రభుత్వఉద్యోగులకు పెన్షన్ల నిమిత్తం 1,441.87 కోట్ల రూపాయలు వెరసి దాదాపు 4,500 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది.

## గణతంత్ర వేడుకలకు తెలంగాణ శకటం

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ఈ ఏడాది భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ శకటం కనువిందు చేయనుంది. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో 2015లో ఒకసారి, 2020న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మరోసారి తెలంగాణ శకటం కనువిందు చేసింది. అనంతరం నాలుగేళ్ల తరువాత మళ్లీ ఇప్పుడు అవకాశం వచ్చింది. రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రత్యేక కమిటీ తెలంగాణ ప్రభుత్వం తరపున రూపొందించిన ఈ థీమ్‌ను పరిశీలించి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. త్రీ డీ డిజైన్‌ను చూసిన అనంతరం ఈనెల మొదటి వారంలో లాంఛనంగా దీనికి సంబంధించిన ప్రకటన చేయనుంది. తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు పొందిన రాంజీ గోండ్, కుమురం భీం, చాకలి ఐలమ్మలజీవితాలను, ప్రజాస్వామిక తిరుగుబాటుకు థీమ్‌లకు ఈసారి చోటు దక్కనుంది. కాగా, జనవరి మొదటి వారంలో సెలక్షన్ ప్రాసెస్ పూర్తయిన తరువాత ఏయే రాష్ట్రాలకు చాన్స్ లభిస్తుంది అనే విషయంపై స్పష్టత రానుంది. కాకతీయుల ఏలుబడిలో ప్రజాస్వామ్య వ్యవస్థ అనే థీమ్‌ను తొలుత ప్రతిపాదించినా పలు మార్పులను కమిటీ సూచించింది. చివరకు నిర్మల్‌లోని వెయ్యి ఊరుల మర్రి బ్యాక్ డ్రాప్‌తో రాంజీ గోండ్ పోరాటాన్ని, జల్ జంగల్ జమీన్ నినాదానికి దృశ్యరూపకంగా కొండలు, కోనలు, జోడేఘాట్లను కనిపించేలా మరో బ్యాక్ డ్రాప్‌తో కుమురం భీం ఉద్యమాన్ని, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రతిబింబించేలా కళాకారులు పొందుపరిచారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:31/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 146966
2nd Prize Rs.7000/- 58228
3rd Prize Rs.3500/-
23221 30983 39816 45613 48924
60838 77035 84674 96835 99436
4th Prize Rs.200/-
0216 1161 3087 6208 6334 7956 8036
8734 8866 9330
5th Prize Rs.100/-
0109 1882 2116 2164 3213 3675 3692
7200 7960 9695
6th Prize Rs.50/-
0096 1141 2552 4324 6315 7967 9503
0107 1197 2609 4432 6330 8272 9559
0178 1224 2744 4439 6620 8294 9596
0255 1234 2756 4469 6646 8474 9736
0386 1349 2764 4580 6849 8482 9763
0393 1749 3118 4754 6998 8554 9829
0414 1768 3206 4940 7105 8617 9866
0487 1815 3224 5023 7133 8649 9867
0490 1955 3490 5063 7176 9014 9892
0580 1959 3672 5332 7284 9093 9900
0614 2118 3764 5510 7302 9112
0807 2132 3826 5513 7552 9140
0861 2196 3961 5601 7610 9221
1081 2299 4181 6104 7611 9431
1113 2491 4286 6253 7942 9472

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 761807
2nd Prize Rs.7000/- 96604
3rd Prize Rs.3500/-
10264 31017 32814 40057 79122
82151 87781 91376 97972 98056
4th Prize Rs.200/-
0776 0961 1345 2909 3313 5875 5974
5992 7741 9286
5th Prize Rs.100/-
0814 1673 1675 1803 2307 3190 4336
4428 7936 8241
6th Prize Rs.50/-
0275 1373 2449 3624 5339 7057 8722
0345 1426 2589 3659 5482 7076 9061
0400 1490 2600 4131 5516 7250 9099
0408 1551 2616 4192 5877 7440 9172
0417 1709 2642 4284 5948 7503 9198
0439 1979 2657 4318 5966 7729 9243
0547 2114 2722 4517 5998 8039 9403
0921 2148 2735 4554 6049 8103 9507
1067 2181 2751 4569 6144 8135 9529
1089 2190 2953 4672 6243 8181 9602
1113 2217 3029 4739 6257 8325
1122 2245 3234 4949 6474 8449
1126 2302 3424 4964 6535 8542
1127 2306 3463 4990 6677 8623
1354 2399 3490 5322 6726 8718

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:31/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 924600
2nd Prize Rs.7000/- 85857
3rd Prize Rs.3500/-
02118 08353 13970 26844 41151
47958 57277 70733 71835 98528
4th Prize Rs.200/-
0692 1701 1989 3244 6487 6598 7131
9236 9320 9777
5th Prize Rs.100/-
1616 2283 2466 3825 4028 5908 5980
8376 8762 9080
6th Prize Rs.50/-
0047 1502 3160 4985 6076 7545 8715
0327 1822 3265 5005 6101 7742 9099
0370 1831 3476 5208 6119 7788 9164
0407 1985 3511 5237 6137 7935 9212
0408 2268 3527 5283 6289 7993 9418
0699 2295 3655 5305 6303 8048 9592
0711 2449 3739 5390 6305 8180 9657
0719 2460 3749 5395 6498 8181 9733
0743 2576 4064 5427 6839 8218 9779
0977 2702 4279 5439 6854 8254 9890
1142 2710 4401 5462 7135 8318
1149 2726 4535 5514 7247 8444
1231 2833 4580 5565 7357 8477
1354 3017 4646 5682 7434 8510
1470 3117 4740 5785 7483 8590

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 463124
2nd Prize Rs.7000/- 67323
3rd Prize Rs.3500/-
10604 16673 26060 34024 63572
66041 74068 80157 84764 86442
4th Prize Rs.200/-
0148 1096 2964 5286 5315 5594 8515
8583 9848 9992
5th Prize Rs.100/-
1855 2670 4073 4433 4958 5317 5601
5698 6587 9663
6th Prize Rs.50/-
0219 2336 3141 4338 5966 7385 9270
0409 2435 3204 4437 5968 7767 9355
0468 2551 3226 4475 6109 7806 9423
0536 2595 3382 4578 6281 7940 9480
0724 2597 3410 4612 6359 8032 9543
0751 2701 3568 4839 6615 8143 9555
0851 2719 3577 4929 6816 8189 9623
0873 2831 3606 5122 6843 8276 9640
0955 2877 3654 5200 6942 8384 9843
0979 2894 3726 5455 6957 8593 9948
1130 2935 3780 5463 6980 8676
1330 3047 3797 5605 7013 8816
1379 3057 4006 5621 7121 9096
1585 3065 4205 5679 7172 9119
1862 3098 4234 5722 7360 9202

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:31/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 818999
2nd Prize Rs.7000/- 45031
3rd Prize Rs.3500/-
04526 42402 46398 50418 52813
62010 77300 80655 92917 96403
4th Prize Rs.200/-
0558 2130 4501 5545 5945 6022 6056
6577 6920 7839
5th Prize Rs.100/-
1677 1804 2282 2558 2836 4476 5952
7608 8764 9941
6th Prize Rs.50/-
0013 1836 3094 4654 6139 7487 8883
0048 1843 3195 4719 6216 7755 8917
0134 1916 3280 4750 6267 7759 8925
0549 2016 3440 4852 6313 7811 9123
0658 2050 3468 4942 6357 8095 9160
0739 2080 3772 4972 6427 8196 9294
0855 2218 4187 5140 6713 8204 9371
0932 2342 4195 5459 6722 8238 9514
1117 2387 4227 5614 6787 8243 9758
1260 2393 4382 5767 6846 8290 9997
1600 2490 4391 5873 6866 8346
1636 2687 4409 5927 6880 8406
1660 2731 4586 6034 7204 8582
1715 2903 4613 6040 7222 8619
1823 2924 4643 6127 7268 8639

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 386773
2nd Prize Rs.7000/- 09836
3rd Prize Rs.3500/-
05139 06191 16562 19404 28770
32129 34290 49580 51935 58451
4th Prize Rs.200/-
0356 1287 2989 4996 5053 5368 6170
6503 9029 9878
5th Prize Rs.100/-
1122 1253 2870 3531 4113 4520 4997
6995 7623 7737
6th Prize Rs.50/-
0050 1183 2199 3571 5211 6914 8292
0139 1212 2225 3648 5223 7115 8344
0161 1213 2407 3681 5744 7258 8428
0360 1217 2529 3940 5957 7345 8592
0630 1352 2566 3963 5995 7465 8889
0631 1360 2583 4030 6089 7502 9170
0756 1422 2729 4130 6162 7534 9269
0764 1512 3042 4298 6194 7547 9548
0788 1526 3063 4390 6489 7756 9584
0794 1737 3098 4808 6571 7809 9616
0821 1749 3116 4838 6608 7839
0828 1947 3354 4899 6665 7858
0963 2004 3372 4936 6774 7885
0978 2096 3387 4953 6822 8178
0996 2159 3517 5070 6886 8179

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:31/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 449702
2nd Prize Rs.7000/- 98414
3rd Prize Rs.3500/-
18679 20161 25626 36282 39494
48663 48788 56407 85216 89784
4th Prize Rs.200/-
1072 1563 3849 4018 4282 6971 8206
9236 9391 9622
5th Prize Rs.100/-
1458 1620 2056 2344 2458 3007 4176
4849 5523 7967
6th Prize Rs.50/-
0131 1521 2567 3932 5397 7373 8982
0521 1531 2741 3975 5475 7395 9066
0595 1598 2900 3995 5482 7427 9143
0836 1640 2984 4081 5638 7753 9320
0940 1660 3152 4210 5767 7758 9392
0967 1710 3156 4415 5876 7760 9432
0985 1808 3441 4637 6103 7937 9625
1054 1841 3451 4739 6365 8010 9802
1129 1955 3486 4772 6367 8018 9806
1167 1983 3523 4798 6562 8272 9914
1227 2006 3581 4943 6619 8337
1233 2063 3661 5034 6750 8517
1250 2255 3702 5131 7034 8597
1295 2311 3725 5201 7327 8647
1461 2373 3929 5355 7359 8660

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 218595
2nd Prize Rs.7000/- 65191
3rd Prize Rs.3500/-
02671 05319 06198 16748 28306
46409 46481 51360 70581 93292
4th Prize Rs.200/-
0253 1740 1744 2301 3948 4433 7429
7892 8869 9994
5th Prize Rs.100/-
1965 2690 4250 4623 4744 5380 6517
6838 7635 8725
6th Prize Rs.50/-
0066 1194 3066 3879 5740 8196 9382
0182 1299 3162 4166 5944 8232 9397
0421 1327 3243 4382 6037 8293 9577
0476 1727 3264 4421 6106 8348 9597
0481 1755 3294 4501 6320 8649 9699
0573 1907 3344 4540 6451 8651 9719
0580 2205 3348 4621 6753 8821 9787
0583 2228 3529 4874 6935 8847 9886
0668 2230 3539 5041 7011 8955 9899
0676 2430 3626 5256 7513 9060 9970
0712 2432 3670 5298 7552 9064
0764 2721 3671 5333 7749 9199
1048 2725 3745 5499 7784 9232
1091 2760 3789 5571 7911 9334
1155 3031 3824 5713 7997 9377

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:31/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 564825
2nd Prize Rs.7000/- 53760
3rd Prize Rs.3500/-
00874 09457 27756 31484 38967
56850 60966 65414 80172 84592
4th Prize Rs.200/-
0411 1744 2144 2199 2591 2816 5514
6104 6242 6834
5th Prize Rs.100/-
0360 1210 1413 2275 2560 6433 6559
6594 6895 7409
6th Prize Rs.50/-
0021 2715 3695 5143 6716 7830 9330
0073 2740 3777 5194 6764 7891 9426
0156 2878 3857 5236 6877 7919 9533
0158 2914 3934 5254 7006 7923 9643
0339 3066 3963 5427 7144 8101 9717
0557 3175 4091 5550 7225 8553 9768
0742 3177 4167 5591 7252 8678 9817
0744 3243 4227 5595 7382 8807 9845
0924 3279 4345 5726 7500 8973 9918
1122 3289 4508 5816 7525 9040 9956
1167 3326 4624 5838 7528 9161
1376 3336 4799 5937 7686 9196
1618 3359 4933 6060 7748 9224
1815 3401 4976 6281 7750 9240
2574 3574 5089 6297 7787 9255

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 635560
2nd Prize Rs.7000/- 32125
3rd Prize Rs.3500/-
00656 03474 17042 30863 46134
47043 50761 55508 57145 58664
4th Prize Rs.200/-
0777 0969 2089 2867 3560 4013 4591
7923 8141 9928
5th Prize Rs.100/-
2771 3897 4065 4607 5233 5626 7053
8111 9744 9827
6th Prize Rs.50/-
0029 1772 3538 4781 6309 7660 9290
0126 1839 3579 4791 6422 7889 9340
0196 1972 3580 4896 6619 8030 9381
0239 2005 3635 4904 6658 8086 9463
0579 2018 3947 5052 6709 8448 9523
0660 2161 3952 5059 6732 8465 9559
0731 2344 4011 5122 6737 8519 9591
0739 2581 4039 5169 6760 8533 9825
0861 2591 4057 5520 6972 8618 9878
0873 2957 4092 5835 7105 8837 9910
0902 3086 4093 5843 7246 8848
0912 3280 4172 5962 7364 8890
1049 3310 4643 6019 7434 8987
1285 3331 4687 6219 7452 8992
1498 3473 4761 6257 7592 9079

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:31/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 843954
2nd Prize Rs.7000/- 87127
3rd Prize Rs.3500/-
19675 21449 32473 43406 54752
65561 76389 87419 98543 98823
4th Prize Rs.200/-
0085 2896 3129 4149 5867 6519 6827
8355 8413 8493
5th Prize Rs.100/-
0166 0322 1669 3589 6760 6850 7997
8592 9056 9578
6th Prize Rs.50/-
0147 0982 2167 3630 5405 7178 8637
0149 1002 2258 3658 5648 7220 8784
0218 1014 2404 3672 5739 7248 8820
0260 1088 2481 4029 5849 7331 8875
0271 1102 2506 4039 5936 7797 9057
0285 1131 2729 4153 6109 7799 9078
0293 1533 2740 4246 6192 7867 9237
0331 1565 2761 4328 6230 7972 9605
0343 1567 2902 4391 6311 8278 9677
0387 1580 2910 4555 6496 8330 9729
0609 1730 3111 4670 6505 8359
0665 1780 3162 4683 6509 8376
0684 1852 3223 4920 6644 8391
0737 1855 3448 5135 6656 8477
0927 2068 3616 5299 7059 8527

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 742124
2nd Prize Rs.7000/- 64205
3rd Prize Rs.3500/-
18143 29208 31834 42935 53578
64948 75928 86296 86843 97672
4th Prize Rs.200/-
0264 0972 1468 3770 4786 6643 7322
7388 8828 9169
5th Prize Rs.100/-
0662 1892 2207 4464 4655 6769 7766
7854 8054 8763
6th Prize Rs.50/-
0022 2074 3570 5030 6737 7930 8935
0082 2216 3584 5044 6901 7945 9030
0134 2254 3595 5329 6919 8284 9380
0184 2297 3637 5370 7147 8312 9429
0301 2558 3681 5438 7286 8324 9493
0325 2582 3741 5501 7319 8338 9508
0381 2584 3761 5542 7356 8359 9658
0689 2591 3846 5874 7534 8409 9770
0751 3075 3875 5995 7570 8468 9807
0757 3236 4071 6094 7596 8486 9964
0816 3325 4155 6189 7659 8515
0874 3401 4208 6191 7703 8540
1618 3419 4507 6349 7733 8568
1836 3428 4710 6375 7875 8641
1937 3541 4830 6614 7917 8765

# అధికారుల చేతిలో దేవుడి 'చక్రం'!

చాలా వరకు దేవాలయాల్లో పూర్తి స్థాయి ఈవోలు లేరు. ఒక దేవాలయానికి ఈవోగా ఉన్న అధికారి మరో మూడు ఆలయాలకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆయా దేవాలయాలపై పర్యవేక్షణ కొరవడి కింది స్థాయి సిబ్బంది ఒక చోట పని చేస్తూ మరొక చోట వేతనం తీసుకుంటున్నారు. మరికొన్ని దేవాలయాలలో అర్చకులే ఈవోలను శాసిస్తున్న పరిస్థితి కూడా నెలకొందంటే అతిశయోక్తి కాదు. స్థానికంగా తమకు ఉన్న పలుకుబడిని వినియోగిస్తూ విధులకు సక్రమంగా హాజరు కాకుండా వేతనం మాత్రం ఠంచనుగా తీసుకుంటున్నారని దేవాదాయ శాఖ ఉద్యోగులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా విలువైన భూములు ఉన్న దేవాలయాలకు సైతం ఈవోలుగా ఇన్‌చార్జిలు ఉండటంతో ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. మరోవైపు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత దేవాదాయ శాఖలోని ప్రధాన కార్యాలయంలో కొందరు అధికారులు పైరవీలతో కీలక పోస్టులను సంపాదించుకున్నారు. వారంతా రాజకీయ అండదండలతో అనేక ఏళ్లుగా అవే స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా, గత ప్రభుత్వం రాష్ట్రంలోని యాదాద్రి, భద్రాచలం, వేములవాడ వంటి ప్రసిద్ధ దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. వీటిలో యాదాద్రి ఆలయ బంగారు తాపడం పనులు ఇంకా ప్రారంభ దశలోనే ఉండగా, భద్రాచలం, వేములవాడ వంటి దేవాలయాల అభివృద్ధి పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఇక బ్రాహ్మణ సామాజిక వర్గంలోని పేద, మధ్య తరగతికి చెందిన కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూత అందించడం లక్ష్యంగా నెలకొల్పిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయి. పరిషత్‌లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కొంతమందికి గత కొన్ని నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రి బాధ్యతలు కొండా సురేఖకు అప్పగించారు. మంత్రి కొండా వెంటనే పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించి దేవాదాయ శాఖను సమూల ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది.

# ఇది రైతు, మహిళ, యువత వత్సరం

మాట ఇచ్చాం, ఆ దిశగా చర్యలు మొదలు పెట్టామన్నారు. ఫించన్లు,రేషన్‌కార్డులు,ఇళ్లకోసం లక్షల మంది అర్హులు పదేళ్లుగా ఎదురు చూశారు. అతి త్వరలో వారి ఆశలు ఫలిస్తాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన దుగ్ధ,ఈర్ష్యతో కొందరు అధములు చేసే తప్పుడు ప్రచారాలు,అసత్య ప్రకటనలతో గందరగోళ పడవద్దు, ఇది గత పాలన కాదు, జన పాలన, ప్రతి పౌరుడు ఈ ప్రభుత్వాన్ని చేరుకునేందుకు 24 గంటలు ద్వారాలు తెరిచే ఉంటాయి. అమరులు, ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు సేకరస్తున్నాం, ఆ కేసుల నుంచి విముక్తి కల్పించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఆటో కార్మికులు,అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రూ.5లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, త్వరలో వాళ్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు. కవి దాశరథి కలం నుంచి జాలువారిన విధంగా నా తెలంగాణ కోటీ రతనాల వీణగా.... కోట్లాది ప్రజల సంక్షేమ వాణిగా... అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలవాలని ఆకాంక్షిసూ... ఈ నూతన సంవత్సరంలో ప్రతిపౌరుడి ఆకాంక్షలు నెరవేరాలని,తెలంగాణలోని ప్రతి గడపన సౌభాగ్యం వెల్లి విరియాలని,ప్రతి ఇంటా వెలుగులు నిండాలని మనసారా ఆకాంక్షిస్తూ... అందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

# వికసిత్‌భారత్ స్ఫూర్తితో కొత్త యేడాదిలోకి..

ప్రతిష్టాత్మక అవారునడ రావడంతోభారతీయుల ప్రతిభ వెలుగుచూసిందని వానయఖానయనించారు. 2023లో భారతీయుల సృజనాత్మకతను యావత్‌ప్రపంచం వీక్షించిందని తెలిపారు. ఈ ఏడాదిలో మన క్రీడాకారులు అద్భుతప్రదర్శన చూపించారని మోడీ కొనియాడారు. ఆసియా క్రీడల్లో 107, పారాగేమ్స్‌లో 111 పతకాలతో సతానత చాటారని గుర్తుచేసారు. వన్డేప్రపంచకప్‌లోభారత క్రికెట్‌జట్టు అందరి మనసులు గెలుచుకుందని కితాబునిచ్చారు. చంద్రయాన్3 విజయంతంపై చాలామంది తనకు సందేశాలు పంపించారన్నారు. శాస్త్రవేత్తల కృషితో ఈప్రయోగం విజయవంతమైందని అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యప్రాముఖ్యతను ప్రధాని నొక్కిచెప్పారు. ఆదిశగా చేపట్టిన ఫిట్ ఇండియాలోభాగంగా తీసుకున్న కార్యాచరణను వివరించారు. ఈశాఫౌండేషన్ వనయవస్థాపకుడు సద్గురు జగ్గీవాసుదేవ్ భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్, చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్; నటుడు అక్షయ్‌కుమార్ తమ ఫిట్‌నెస్ రహస్యాలను పంచుకున్నారు. అ యోధ్యలో రామమందిరంపై దేశం మొత్తం ఎంతో ఆసక్తితో ఉందని ప్రజలు రకరకాలుగా తమ భావాలను వ్యక్తంచేస్తున్నారన్నారు. గత కొన్నిరోజులుగా శ్రీరాముడు, అయోధ్యపై కొత్తపాటలు, భజనలు, కవితలు వెలుగులోకి వచ్చాయన్నారు. వాటిలోకొన్నింటిని తాను సోషల్‌మీడియాలోపంచుకున్నానని వెల్లడాఇంచారు. ఈ చరిత్రాత్మకఘట్టంలో కళానరపపంచం తనదైన శైలిలో భాగస్వామ్యం అవుతోందని అన్నారు. అలాంటి సృజనాత్మకతను సోషల్‌మీడియాలో శ్రీరామభజన్‌తోపంచుకోవాలని పిలుపునిచ్చారు.



ఆదివారం సిమ్లాలో జరిగిన కొత్త సంవత్సర వేడుకల దృశ్యం

# కొత్త సర్కార్ 'అప్పు'చూపులు!

కోట్లు, 20న రూ.1,000 కోట్లు, 27న మరో రూ.1,000 కోట్ల చొప్పున ప్రభుత్వ బాండ్లను బహిరంగ మార్కెట్లో వేలం వేయడం ద్వారా అప్పును సమీకరించనుంది. ఇక మార్చి నెలకు సంబంధించి మొత్తం రూ.6,000 కోట్ల మేర రుణాలను సేకరించనుంది. ఇందులో మార్చి 5వ తేదీన రూ.2,000 కోట్లు, 12న రూ.1,000 కోట్లు, 12న రూ.2,000 కోట్లు, 19న రూ.2,000 కోట్లు, 26న మరో రూ.1,000 కోట్ల సేకరణకు బాండ్ల వేలానికి తెలంగాణ ప్రభుత్వం బిడ్ వేయనుంది. కాగా పస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.38,234 కోట్ల అప్పు చేయాలని గత కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో రూ.2,000 కోట్లు, మేలో రూ.4,000 కోట్లు, జూన్‌లో రూ.6,000 కోట్లు, జూలైలో రూ.5.000 కోట్లు, అగస్టులో రూ.5,000 కోట్లు, సెప్టెంబరు మొదటి వారంలో రూ.2,500 కోట్లు కలిపి అప్పటి వరకూ రూ.24,500 కోట్లు అప్పు తెచ్చింది. తాజాగా రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పటికే 1,400 కోట్ల రూపాయల మేర అప్పు సేకరించగా, ఆర్థిక సంవత్సరం చివరి క్వార్టర్‌లో మరో 13,000 కోట్ల రూపాయలకు బిడ్ వేసింది.

# రేషన్‌కార్డుల కెవైసికి నెలాఖరు గడువు

మేడ్చేల్ మల్కాజిరిగి జిల్లా అగ్రస్థానంలో ఉండగా, 54.17 శాతం వనపర్తి జిల్లా చివరి స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ఈ కేవైసికి జనవరి 31వ తేదిని చివరి తేదిగా నిర్ణయిస్తూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. రేషన్‌కార్డులలో మార్పులు, చేర్పులు, తప్పులను సరిచేసుకోవడం, కొత్త వాటి కోసం దరఖాస్తులను గురువారం నుంచి స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. శాసనసభ ఎన్నికల ముందు నాటికే 11.02 లక్షల దరఖాస్తులు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న కార్డులలో పిల్లలు, కుటుంబసభ్యుల పేర్లు చేర్చాలని దరఖాస్తుల దారులు కోరుతున్నారు. కానీ రేషన్‌కార్డులో ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఈ ప్రక్రియ పెండింగ్‌లోనే కొనసాగుతుందన్నారు. 11.02లక్షల దరఖాస్తులకు సంబంధించి 15.87లక్షల మంది పేర్లను ఆహార భద్రత కార్డుల్లో చేరాలని ఇప్పటికే వచ్చాయి. తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత 6,47,297 రేషన్ కార్డులను జారీచేసినట్లు జారీ చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వీటి 20,69,033 మంది లబ్దిపొందుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 2,82కోట్లకు పైగా రేషన్ లబ్దిదారులు రేషన్ లబ్దిదారులు ఉన్నారు. ఇందులో ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ కింద 1,91,69,000 68శాతం మంది, రాష్ట్ర కార్డులకు సంబంధించి 91,30,000 32 శాతం మంది ఉన్నారు. అయితే వీటిలో ఈ కేవైసి పూర్తిచేసింది 70.80శాతం మాత్రమే. అయితే మిగిలిన 30శాతం పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జనవరి 31వ తేదిలోగా పూర్తిచేయాలంటూ అధికారులు ఆదేశాలు అయితే ఇచ్చారు, కానీ గడువులోగా పూర్తికాకపోతే పరిస్థితి ఏమిటన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాకుండా గడువు కూడా చాలా తక్కువగా ఉందని, మరికొంత కాలం పొడగించాల్సిన అవసరం ఉందని పలువురు రేషన్ డీలర్లు అభిప్రాయపడుతున్నారు. ఎవరైనా ఆధార్ లింక్ చేసుకోని వారు వెంటనే చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ రేషన్‌కార్డుతో ఆధార్ కార్డు సీడింగ్ చేసుకోని ఖాతాదారుల రేషన్‌కార్డును నకిలీగా భావించి ప్రభుత్వం తొలగించనుంది. ప్రభుత డేటాలో కూడా మీ రేషన్ కార్డు వివరాలు తొలగిపోతాయి. దీంతో వచ్చే రేషన్ సరుకులు నిలిచిపోతాయి. రేషన్‌కార్డును ఆధార్ నెంబరుతో లింక్ చేయడానికి రేషన్‌కార్డులోని సభ్యులందరని ఆధార్ నెంబరు ఇవ్వాల్సి ఉంటుందని, వాటి ఆధారంగా ఈ కేవైసి పూర్తిచేయాల్సి ఉంటుంది.

## వారం - వర్జ్యం

తేది : 01-01-2024, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పంచమి మ.2.29, మఖ ఉ.8.35,
వ.సా.5.37-7.26,దు.మ.12.40-1.24
(2) మ.2.53-3.37, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శాస్త్ర సాంకేతిక విషయాలలో ఆసక్తి చూపుతారు. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**వృషభం :** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పటందుతారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మిథునం :** సంఘంలో గౌరవం పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగిస్తారు.

**కర్కాటకం :** ఆరోగ్యం మెరుగుపడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం :** మీ మాటల చాతుర్యంతో వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** కాంట్రాక్టులు చేపట్టే వీలుంది. ప్రముఖుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**తుల :** పారిశ్రామిక, సాంకేతిక, కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది.

**వృశ్చికం :** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు :** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దైవదర్శనం.

**మకరం :** రుణాలు తీరు ఊరట చెందుతారు. భూమి వివాదాలు తీరు నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు. రెండు, మూడు విధాలుగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటా, బయటా ప్రోత్సాహం లభిస్తుంది. రాజకీయ రంగాల వారికి పదవియోగం. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఇద్దరు ఐపిఎస్‌ల బదలీ
## నల్లగొండ ఎస్పిగా చందనా దీప్తి, సిఐడి ఎస్పిగా అపూర్వరావు

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని ఉత్తర మండల డిసిపిగా పనిచేసి ఇటీవలే డిజిపి కార్యాలయానికి బదిలీ అయిన చందనా దీప్తిని నల్లగొండ జిల్లా ఎస్పిగా నియమించగా అపూర్వరావును సిఐడిలోని మహిళా రక్షణ విభాగం ఎస్పిగా బదిలీ చేశారు. రాష్ట్రంలో కొత్త సర్కారు ఏర్పాటయ్యాక ఐపిఎస్ అధికారుల బదిలీలు జరగడం ఇది మూడవసారి కావడం గమనార్హం.

## ఛైర్మన్‌గా పనగారియా

సలహాలు ఇచ్చే రాజ్యాంగ వనయవస్థగా ఫైనాన్స్ కమిషన్ ఉంటుంది. కాగాప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి దానిస్థానంలో తీసుకువచ్చిన నీతి ఆయోగ్‌కు తొలిఛైర్మన్‌గా అరవింద్‌పనగారియాను 2015లో మోడీ సర్కారు నియమించింది. పనగారియా న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో ఆర్థిక శాఖ ఆచార్యులుగాపనిచేయడంతోపాటు ఆసియా అభివృద్ధిబ్యాంకు, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యుటిఒవంటి అంతర్జాతీయ సంస్థల్లో వివిధ హోదాల్లోపనిచేసారు. ప్రస్తుత ఆర్థికసంఘం ఛైర్మన్‌సభ్యుల పదవీకాలం 2025 అక్టోబరు 31న ముగుస్తుంది. ప్రణాళికాసంఘాన్ని రద్దుచేసి ప్రతిగా నీతి ఆయోగ్‌కు తొలిఛైర్మన్‌గా పనగారియా పనిచేసారు. 1952 సెప్టెంబరు 30న జన్మించిన పనగారియా ఉన్నత విద్యాభ్యాసం అనంతరం న్యూయార్క్‌లోని కొలంబియా యూనివరిసటీలో ఆర్థికశాఖప్రొఫెసర్‌గాపనిచేసారు.ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వం ఆర్థిక కమిషన్‌ను ఏర్పాటుచేసి కేంద్రం, రాష్ట్రాలమధ్య పన్నుల వాటాలను కోరుతుంది. ప్రభుత్వ ఆర్థికవనరులపై తగిన సిఫారసులు కూడాచేయాలని కోరుతుంది. ప్రస్తుతం కేంద్రానికి పన్నుల్లో 42శాతం వాటాలున్నాయి. కమిషన్ తన నివేదికను 2025 అక్టోబరు 31వ తేదీకల్లా అందచేస్తూ రానున్న ఐదేళ్లకాలానికి మొత్తం సిఫారసులు అందిస్తుంది. తదుపరి సంవత్సరం 2026 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ప్రారంభం అవుతుంది.

## 'కోడ్' కూస్తే సాధ్యమేనా?

హయాంలోనే రూ. పది లక్షల ఆరోగ్యశ్రీ అమలైందని తెలిపారు. జాబ్ కేలండర్‌పై కూడా మార్గదర్శకాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. రైతుబంధు డబ్బులపై మా ప్రభుత్వం అప్పుడు ప్రతిరోజు ప్రెస్ నోట్ ఇచ్చేదని, అసెంబ్లీలో శ్వేతపత్రాలు ఇచ్చిన వారికి రైతుబంధు డబ్బులపై ప్రతిరోజూ ప్రెస్ నోట్ ఇవ్వడంలో ఇబ్బంది ఏమిటీ? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతిపై రాహుల్,ప్రియాంక ఇచ్చిన హామీలకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విరుద్ధంగా మాట్లాడారని పేర్కొన్నారు. సిఎం స్థాయి వ్యక్తి వాహనాలు దాచిపెట్టడం అని మాట్లాడటం తగదని, బులెట్ ప్రూఫ్ కోసం వాహనాలను ఎవరైనా విజయవాడకు పంపాల్సి ఒదేనన్నారు.

## గణతంత్ర దినోత్సవాల్లో..
# కనువిందు చేయనున్న తెలంగాణ శకటం

### కుమురంభీం, ఐలమ్మల జీవితాల థీమ్‌కు ఆమోదం

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ఈ యేడాది భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ శకటం కనువిందు చేయనుంది. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో 2015లో ఒకసారి, 2020న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మరోసారి తెలంగాణ శకటం కనువిందు చేసింది. అనంతరం నాలుగేళ్ల తరువాత మళ్లీ ఇప్పుడు అవకాశం వచ్చింది. రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రత్యేక కమిటీ తెలంగాణ ప్రభుత్వం తరఫున రూపొందించిన ఈ థీమ్‌ను పరిశీలించి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. త్రీ డీ డిజైన్‌ను చూసిన అనంతరం ఈనెల మొదటి వారంలో లాంఛనంగా దీనికి సంబంధించిన ప్రకటన చేయనుంది.

తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు పొందిన రాంజీ గోండ్, కుమురం భీం, చాకలి ఐలమ్మల జీవితాలను, ప్రజాస్వామిక తిరుగుబాటుకు థీమ్‌లకు ఈసారి చోటు దక్కనుంది. కాగా, జనవరి మొదటి వారంలో సెలక్షన్ ప్రాసెస్ పూర్తయిన తరువాత ఏయే రాష్ట్రాలకు చాన్స్ లభిస్తుంది అనే విషయంపై స్పష్టత రానుంది. కాకతీయుల ఏలుబడిలో ప్రజాస్వామ్య వ్యవస్థ అనే థీమ్‌ను తొలుత ప్రతిపాదించినా పలు మార్పులను కమిటీ సూచించింది.

చివరకు నిర్మల్‌లోని వెయ్యి ఊరుల మర్రి బ్యాక్ డ్రాప్‌తో రాంజీ గోండ్ పోరాటాన్ని, జల్ జంగల్ జమీన్ నినాదానికి దృశ్యరూపకంగా కొండలు, కోనలు, జోడేఘాట్లను కనిపించేలా మరో బ్యాక్ డ్రాప్‌తో కుమురం భీం ఉద్యమాన్ని, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చాకలి ఐలమ్మ మూర్తిని ప్రతిబింబించేలా కళాకారులు పొందుపరిచారు. తెలంగాణ శకటం ప్రదర్శనకు వచ్చే సమయంలో దానికి ఇరువైపులా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా కొమ్ముకోయ, గుస్సాడి, డప్పుల నృత్యాల కళాకారుల ప్రదర్శన ఉంటుంది.

# రాజేంద్రనగర్ శివరాంపల్లిలో డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), డిసెంబరు 31 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లిలో డ్రగ్స్ కలకలం రేపింది. సైబరాబాద్ ఎస్‌ఓటి పోలీసులు దాడులు జరిపి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. శివరాంపల్లిలోని ఓ అపార్టుమెంట్‌లో డ్రగ్స్‌తో రెడ్ హ్యాండ్‌గా దొరికిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు సంధ్య. పోలీసుల కథనం ప్రకారం.. సన్‌సిటికి చెందిన సంధ్య (26) వృత్తి రీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. శివరాంపల్లిలోని ఓ అపార్టుమెంట్‌లో సంధ్య నివాసం ఉంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరు సంధ్య కొత్త సంవత్సరం వేడుకలలో తన స్నేహితులతో కలిసి డ్రగ్స్ సేవించాలని ప్లాన్ వేసుకున్నారు. కేరళకు చెందిన అర్జున్ (28) డేవిడ్ (27)లు హైదరాబాద్ వచ్చి శివరాంపల్లిలోని ఓ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నారు. అర్జున్, డేవిడ్‌లు ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్నారు. కాగా అర్జున్ బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు 2.7 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను తీసుకు వచ్చాడు. కొత్త సంవత్సరం వేడుకలు సందర్భంగా డ్రగ్స్ సేవించాలని అనుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌ఓటి పోలీసులు పోలీసులు శివరాంపల్లిలోని అపార్టుమెంట్‌పై దాడులు జరిపి నిందితుల వద్ద నుంచి 2.7 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సంధ్య, అర్జున్, డేవిడ్‌లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 22న 'శ్రీరామజ్యోతి' ఇంటింటా వెలిగిద్దాం

## భక్తిశ్రద్ధలతో అందరు పాల్గొనాలి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రతి ఇంట్లో జనవరి 22న ఐదు దీపాలు వెలగించి భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోడి నిర్వహించిన మన్ కి బాత్ 108వ ఎడిషన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. సికింద్రాబాద్ నామాలగుండు బిఎన్‌ఆర్ గార్డెన్‌లో స్థానిక ప్రజలు, బిజెపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2024 మన దేశానికి ముఖ్యమైన టువంటి సంవత్సరం అన్నారు. దేశంలో పార్లమెంటు ఎన్నికలు జరగనున్నా య న్నారు. మరోసారి ప్రధాని మోడి హ్యాట్రిక్ సాధించబోతున్నారన్నారు. మోడి నాయకత్వంలో దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుతుందన్నారు. రపజల ఆత్మగౌరవాన్ని దేశ ప్రతిష్టను పెంచేలా అనేక చర్యలు చేపడుతూ, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతూ మోడి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రామజన్మభూమిలో రామాలయ నిర్మాణం జరగాలని 500 సంవత్సరాలుగా అనేకమంది పోరాటం చేశారని, చాలా మంది చనిపోయాం న్నారు. దేశ ప్రజలతోపాటు ప్రపచంలోని హిందువు లందరూ జనవరి 22న శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట కోసం ఎదురు చూస్తున్నా రన్నారు. ఆ రోజు ప్రతి హిందువు ప్రతి ఇంట్లో, ప్రతి దేవాల యంలో ప్రాణ ప్రతిష్ట కార్యాక్రమంలో పాల్గొనాలన్నారు. వర్చువల్‌గా శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో ప్రతిహిందువు చ ఊడాల న్నారు. ప్రతి ఇంట్లో జనవరి 22న ఐదు దీపాలు వెలిగించి భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. స్వామివారి మహాహారతిలో పాల్గొని శ్రీరాముడి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఉన్నత విద్యా మండలి చైర్మన్, వైస్ చైర్మన్ల కొనసాగింపునకు

# ప్రభుత్వం అనుమతినిచ్చిందా?

### సెట్స్ నిర్వహణ వరకేనా? పూర్తిస్థాయిలో కొనసాగింపా?

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, వైస్ చైర్మన్లను తొలగిస్తూ గత డిసెంబర్ నెల 10వ తేదిన జీవో ఆర్‌టీ నంబరన 1624 ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 10వ తేదిన రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అపాయింట్ చేయబడిన చైర్ పర్సన్స్, వైస్‌చైర్‌పర్సన్స్‌ను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రిని, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వి వెంకటరమణను తొలగిస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలో పేర్కొన్న వారిలో మిగిలిన వారందరూ రాజీనామాలు చేశారు. కానీ వీరిద్దరూ మాత్రం రాజీనామా చేయలేదు.. జీవో వచ్చిన మరుసటి రోజు నుంచి ఆఫీసుకు రావడం లేదు. అయితే శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి నిర్వహించిన విద్యా శాఖ సమీక్ష సమావేశంలో వారిరువురూ పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వార్షిక పరీక్షల సమయం. అలాగే వివిధ ఉన్నత కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్టులు(సెట్స్)కి సంబంధించిన పరీక్షలను నిర్వహించాలి.

అయితే అందులో ప్రధానమైంది ఎంసెట్. ఎంసెట్ పరీక్షను గత 15 సంవత్సరాలుగా జేఎన్‌టీయూ నిర్వహిస్తోంది. అయితే జేఎన్‌టీయూ నుంచి ఎంసెట్ నిర్వహణ కోసం కన్వీనర్‌ను, కో కన్వీనర్‌ను నియమించాల్సి ఉంటుంది. అలాగే మిగిలిన సెట్స్ అయితే ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, పీజీలాసెట్, పీజీసెట్, ఈసెట్, పీజీఈసెట్, పీఈసెట్ తదితర సెట్స్‌ను వివిధ యూనివర్సిటీలు నిర్వహించాల్సి ఉంటుంది. వాటి కన్వీనర్లను నియమించడంలో యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్ల పేర్లను సేకరించి వారిలో నుంచి సెట్స్ కన్వీనర్లను ఉన్నతవిద్యా మండలి నిర్ణయిస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన ముఖ్యమంత్రి విద్యాశాఖ సమీక్షలో ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ వెంకటరమణలు కూడా పాల్గొన్నారు. అయితే వారిని విద్యాశాఖ సమీక్ష సమావేశానికి మాత్రమే ఆహ్వానించారా? లేకపోతే సెట్స్ పరీక్షల నిర్వహణను చూసుకోమని చెప్పి.. కామన్ సెట్స్ పూర్తయ్యే వరకు ఉండాలని సూచించారా? అనేది సందేహాంగా మారింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ లేకుండా సెట్స్ కన్వీనర్లను నియమించే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో వారిని మరికొంత కాలం కొనసాగాలనే మౌకిక ఆదేశాలు ఇచ్చారనే ప్రచారం సాగుతోంది. అయితే ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొపెసర్ లింబాద్రి కుమార్తె వివాహం ఈ నెల 4వ తేదిన ఉంది. మరుసటి రోజు అంటే జనవరి 5న వివాహా రిసెప్షన్‌ను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో లింబాద్రి ఈ నెల 6 వరకు ఆఫీసుకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఒకవేళ ప్రభుత్వం వారిని సెట్స్ పూర్తయ్యే వరకు కొనసాగాలని సూచిస్తే.. వారు సెట్స్ పరీక్షలు పూర్తయ్యే జూన్, జులై వరకు కొనసాగే అవకాశం ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత లేకపోయినప్పటికీ మౌకిక ఆదేశాలు అందాయనే సమాచారం తెలుస్తోంది.

# ఏ హోదాలో ఉన్నా తల్లిని, పుట్టిన భూమిని మరవొద్దు

### కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి
### ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్‌కు
### జీవితసాఫల్య పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 31, ప్రభాతవార్త :** మనం ఎక్కడ ఏ హోదాలో జీవిస్తున్నా జన్మనిచ్చిన తల్లిని, పుట్టిన భూమాతను మరువ కూడ దని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డి అ న్నారు. అమె రికా స్థిరనివాసులైనా తాము అమె రికాతో పాటు పుట్టి పెరిగిన తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు తమ విశేష సేవలం దించడం గొప్ప విషయమని, త్వరితగతిన అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తున్న భారతదేశం మరింతగా దూసుకు పోవడానికి మీవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆటా ప్రతినిధులను కోరారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్ప డిన ప్రజాప్రభుత్వానికి ఆటా సేవలు ఎంతో అవసరమని ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూని కేషన్స్, ఇండస్ట్రీస్, కామర్స్ శాఖల మంత్రి డి.శ్రీధర్‌బాబు ఆటా టీమ్‌ను అభినందించారు.

అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో ఆటా గ్రాండ్ ఫినాలే వేడుకలు 2023 అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జి.కిషన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వెంకట రమణ రెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావులను ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని, ఆటా వేడుకల ఛైర్, ఎలెక్ట్ ప్రెసిడెండ్ జయంత్ చల్లా, సెక్రటరీ రామకృష్ణారెడ్డి తదితరులు స్వాగతించారు. ప్రముఖ తెలుగు సినీనటుడు నట కిరీటి రాజేంద్ర ప్రసాద్‌ను ఘనంగా సత్కరించి జీవన సాఫల్య పురస్కారం ప్రదానంచేసి సినీ రంగానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.

## 3న టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం..
# దీపాదాస్ మున్షీ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం జనవరి 3వ తేదీన జరుగనుంది. పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు హాజరు కానున్నారు. గత అదివారం జరగాల్సిన విస్తృత స్థాయి సమావేశం కలెక్టర్లతో సమావేశం వల్ల జనవరి మొదటి వారానికి వాయిదా వేషిన విషయం తెలిసిందే. మరోవైపు ఎఐసిసి ఇన్‌చార్జ్ అయిన తర్వాత మొదటిసారి ఈ సమావేశంలో దీపాదాస్ మున్షి కూడా పాల్గొననున్నారు. పార్లమెంట్ ఎన్నికలే అజెండాగా ఈ పిపిసి సమావేశం జరుగనుంది.

# టెన్త్ స్పెషల్‌క్లాసుల్లో విద్యార్థులకు స్నాక్స్

### డిఇఒలకు ఆదేశాలిచ్చిన పాఠశాల విద్య కమిషనర్

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులకు రేపటి(మంగళవారం) నుంచి స్పెషల్ క్లాసులను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. అయితే స్పెషల్ క్లాసులు ఇచ్చే టెన్త్ క్లాస్ విద్యార్థులకు ప్రత్యేకంగా స్నాక్స్ అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను పాఠశాల విద్య కమిషనర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే నిధులను పాఠశాల విద్య నుంచి మంజకూరు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచడం లక్ష్యంగా లక్ష్య ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. స్పెషల్ క్లాసులను 2వ తేది(రేపు మంగళవారం) నుంచి ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు.. తిరతిగి సాయంత్రం 4.45 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు ఇప్పటికే పూర్తయిన సిలబస్‌ను రివిజన్ చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. రివిజన్ చేసే సమయంలో ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు కేంద్రీకరించాలని ఆదేశించారు. స్పెషల్ క్లాసులను పాఠశాలలోని ఆరుబయట నిర్వహించరాదని.. పాఠశాలలోన బ్లాక్‌బోర్డును ఉపయోగిస్తూ స్పెషల్ క్లాసులను కొనసాగించాలన్నారు. అలాగే రివిజన్ సందర్భంగా ప్రతి లెసన్‌కు టెస్ట్‌లను నిర్వహించాలన్నారు. టెన్త్ క్లాసుల విద్యార్థులకు సిలబస్‌ను రివిజన్ చేయడమే కాకుండా పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా చూడాలని కోరారు. రివిజన్ సందర్భంగా ప్రతిరోజూ హోం వర్క్ ఇచ్చేలా చూడాలన్నారు. ఈ స్పెషల్ క్లాసులు జనవరి 2 నుంచి ఫిబ్రవరి 29 వరకు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఏ రోజు ఏ సబ్జెక్టు అనేది నిర్ణయించిన నేపథ్యంలో డీఈవోలు టైమ్ టేబుల్ ప్రకారం స్పెషల్ క్లాసులను కొనసాగించాలని పాఠశాల విద్య కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

# మెగా డిఎస్సీలో 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

### ప్రైవేట్ వర్సిటీల్లో బిసి రిజర్వేషన్ అమలు చేయాలి:
### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి ఆర్.కృష్ణయ్య



సమావేశంలో పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి మెగా డిఎస్సీని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలకు అనుగుణంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్‌లోని బిసి భవనంలో విద్యార్థులు, ఉద్యోగులతో కలిసి ఆర్.కృష్ణయ్య సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రకాల 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా యున్నాయని, ప్రభుత్వం మెగా డిఎస్సీలో ఉపాధ్యాయ పోస్టుల న్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఖాళీలు నియామకాలపై ముఖ్య మంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రైవేట్ విశ్వవిద్యా లయాలలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో పాటు బిసి రిజర్వేషన్ కూడ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ జాతీయ ప్రధాన కార్యదర్శి గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జ సత్యంతో పాటు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ఆలయాలకు నూతన సంవత్సర శోభ

### పూలతో అందంగా ముస్తాబు..
### భక్తుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు కొత్త శోభను సంతరించుకున్నాయి. ప్రముఖ దేవాలయాలైన యాదాద్రి, భద్రాచలం, వేములవాడ, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాలను పూలతో అందంగా ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుద్దీపాలంకరణతో దేవాలయాల పరిసరాలు కొత్త కాంతిని సంతరించుకున్నాయి. సోమవారం 2024 కొత్త సంవత్సరం ప్రారంభమవుతున్న దృష్ట్యా సంవత్సరమంతా శుభం కలగాలని ప్రజలు భారీ సంఖ్యలో దేవాలయాలకు దర్శనం నిమిత్తం వస్తారు. దీంతో తోపులాటలు తలెత్తకుండా ఆయా దేవాలయాల అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా క్యూలైన్లు నిర్మించారు. అలాగే, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సిబ్బందిని అధిక సంఖ్యలో వినియోగిస్తున్నారు.




అత్యాశ దుర్గుణమే అయినప్పటికీ తరచూగా అది గొప్పతనానికి దోహదం చేస్తుంది.

-జోసెఫ్ కన్రాడ్

# ట్రంప్‌కు అన్నీ అడ్డంకులే..!

ఎన్నికల్లో ఘోరపరాభవం తర్వాత అగ్రరాజ్యం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మళ్లీ అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారు. అయితే ఆయనకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. చివరకు న్యాయశాఖ నుంచి కూడా డొనాల్డ్ ట్రంప్‌కు కళ్లెంపడుతోంది. ప్రాథమిక బ్యాలట్‌ల నుంచి కూడా ట్రంప్ పోటీ చేసేందుకు వీలులేకుండా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ అధ్యక్ష ఎన్నికల ప్రాథమికస్థాయి బాలట్ నుంచే ట్రంప్‌ను తప్పిస్తున్నట్లు ప్రకటించడంతో ఇపుడు ఆయనకు ఎన్నికల్లో పోటీచేసేందుకు అన్ని అడ్డంకులు అధిగమించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయనే చెప్పాలి. అధికారంలో ఉన్నపుడు ఆయన చూపించిన దుందుడుకు తనం, కొన్ని దేశాలపట్ల వ్యవహరించిన తీరు, మరికొన్ని దేశాల్లో మొహరించిన సంకీర్ణ సేనలన్నింటినీ ఉపసంహరింప చేసుకోవడం వల్ల ప్రపంచ దేశాల్లో అగ్రరాజ్యం పట్ల చులకనభావం ఏర్పడిందనేది అమెరికా చట్టసభల ప్రతినిధుల ప్రధాన భావనగా ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ తానే పోటీ చేస్తానని, రిపబ్లికన్ అభ్యర్థిగా కూడా తానే పోటీ చేస్తానంటూ ట్రంప్ మళ్లీ తెరపైకి రావడం వెనువెంటనే ఆయనపై ఈ నిర్ణయాన్ని ప్రకటించడంతో ఆయన ఇప్పుడు పూర్తి నిరాశకు లోనయ్యారనే చెప్పాలి. రాజ్యాంగంలోని 14వ సవరణ సెక్షన్ మూడు ప్రకారం ప్రాథమిక స్థాయి బ్యాలట్ నుంచే ట్రంప్ అనర్హుడని తేల్చారు. అయితే పురాతన కాలంనాటి చట్టాన్ని అనుసరించి ట్రంప్ ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలులేదన్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థిస్తుందా అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. అమెరికా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇపుడు ట్రంప్ భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నది నిర్వివాదాంశం. రిపబ్లికన్లలోనే అత్యధికశాతం ట్రంప్‌ను వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ట్రంప్ హయాంలో జాతివివక్ష ఆందోళనలు, క్యాపిటల్ హిల్స్‌పై దాడులు విధ్వంసం వంటివాటితోపాటు బైడెన్ కుమారుడు హంటర్‌బైడెన్‌పై విచారణకు మిత్రదేశంపై ఒత్తిళ్లు తీసుకురావడం, పలుమార్లు అభిశంసన తీర్మానాలను ఎదుర్కొనడం వంటివి ఇప్పుడు ఎన్నికల్లో పోటీచేసేందుకు ట్రంప్‌కు ప్రతిబంధకాలుగా మారాయనే చెప్పాలి. ప్రత్యేకించి క్యాపిటల్ హిల్స్‌పై దాడికేసుకు సంబంధించి ఆయన రాజ్యాంగంలోని సెక్షన్ మూడును అతిక్రమించారన్న అభియోగాలు ఎదుర్కొంటున్నారు. అదే ఆయన మళ్లీ శ్వేతసౌధం అధిపతి అయ్యేందుకు అడ్డంకిగా మారింది. అమెరికా చరిత్రలోనే ఎవ్వరికీ ఇలాంటి నిర్ణయం ఎదురుకాలేదు. అధ్యక్ష అభ్యర్థిని ఎన్నికల్లో పోటీచేయకుండా సెక్షన్ మూడును ఉపయోగించడం అనేది ఎప్పుడూ జరగలేదు. ఇపుడు ట్రంప్ తరపున న్యాయవాదులు కూడా ఇదే ప్రస్తావించి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అమెరికా చరిత్రలో మాజీ అధ్యక్షుడు మళ్లీ ఎన్నికల్లో పోటీచేయకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని 14వ సవరణలోని సెక్షన్3ను ఎప్పుడూ ప్రయోగించలేదని చెపుతున్నారు. గత ఎన్నికల్లో మైనే ప్రాంతం నుంచి ట్రంప్‌కు మెజార్టీ లభించింది. కొలరాడోలో మాత్రం 13 పర్సంటేజి పాయింట్లు నష్టపోయారు. ఏది ఎలా ఉన్నా దేశవ్యాప్తంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా కొన్ని డజ్ల వ్యాజ్యాలు దాఖలయ్యాయి. సెక్షన్3 కింద ఆయన్ను తొలగించాలన్న డిమాండ్లే ఎక్కువ వినిపించాయి. వాస్తవానికి ఈ క్లాజును 1868లోనే చేర్చారు. ఓటమి చెందిన అభ్యర్థులు మళ్లీ వారి వారి స్థానాలకు పోటీచేసేందుకు ఈ సవరణ వెసులుబాటు కల్పిస్తోంది. అయితే క్యాపిటల్ హిల్స్‌పై దాడి తర్వాత ఈ సెక్షన్ మళ్లీ తెరపైకి వచ్చింది. దీనికితోడు కొలరాడో సుప్రీంకోర్టు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి శ్వేతసౌధం పదవి చేపట్టేందుకు అనర్హుడని తేల్చిచెప్పింది. ఆ తర్వాత ఇపుడు మైనే డెమొక్రటిక్ సెక్రటరీ అదేరీతిలో తీర్పుచెప్పారు. ఈ రెండింటితోనే ఇపుడు ట్రంప్ తన భవిష్యత్తు నిర్ణయించుకునేందుకు సుప్రీంకోర్టులో దావా వేసారు. దీని ప్రకారం ప్రస్తుతం ఈ రెండు ఉత్తర్వులు కూడా పెండింగ్‌లో ఉన్నట్లేనని చెప్పుకోవాలి. ఒకవేళ సుప్రీంకోర్టు ఈ కోర్టు తీర్పులనే సమర్థించినట్లయితే ట్రంప్ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడవుతారు. దీనికితోడు శతాధిక వర్ష పార్టీ అయిన రిపబ్లిక్ పార్టీ కూడా ట్రంప్ అభ్యర్థిత్వాన్ని పరిగణనలోనికి తీసుకోవడంలేదు. అయితే కోర్టు ఉత్తర్వులు లేకుండా ఏ రాష్ట్రాలనుంచయినా సరే ట్రంప్ ప్రాథమికస్థాయి బ్యాలట్ నుంచి తొలగించడానికి డెమొక్రటిక్ సెక్రటరీలకు అధికారాలు లేవు. ఇప్పుడు అదే అస్త్రంగా మలుచుకుని సుప్రీంలో ట్రంప్ పోరాటం చేస్తున్నారు. ఇప్పుడు ట్రంప్ తరపు న్యాయవాదులు సుప్రీంలో అధ్యక్షపదవి అభ్యర్థికి సెక్షన్3 అమలు కాదన్న వాదననే వినిపిస్తున్నారు. ఒకవేళ అన్వయింపచేస్తే అది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని చెపుతున్నారు. ఈ వాదన అంతా విచారణ కొలిక్కివచ్చేసరికి సుదీర్ఘ కాలవ్యవధిని తీసుకుంటుంది. అలాగే క్యాపిటల్ హిల్స్‌పై దాడి అన్న కేసులో ట్రంప్‌ను చేర్చినా రాజ్యాంగంలోని సెక్షన్ 3కిందకు రాదని చెపుతున్నారు. ప్రభుత్వం తరపున ప్రతినిధులు మాత్రం ట్రంప్ రెచ్చగొట్టడంవల్లనే క్యాపిటల్ హిల్స్‌పై దాడి జరిగిందన్న వాదనను తెచ్చారు. ఇప్పుడు ఒక్క కేసుతోనే ట్రంప్ రాజకీయ భవిష్యత్తు నిర్ధారణ అవుతుంది. మొత్తంగా పరికిస్తే అమెరికా చరిత్రలోనే ఒక మాజీ అధ్యక్షుడు మళ్లీ పోటీచేయకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని ప్రత్యేక అధికరణాన్ని ప్రయోగించడం మొట్టమొదటిసారి అని చెప్పవచ్చు. సుప్రీం తీర్పు ట్రంప్‌కు ప్రతికూలం అయితే ఇక ఇక్కడితో ట్రంప్ రాజకీయ శకం ముగిసినట్లేనని చెప్పకతప్పదు.



అదృష్టం నుదుట లేదు మానవుడు చేసే కృషిలోనే ఉంది.

ఆస్కార్‌వైల్డ్



అధికారం నిలుపుకోలేని వారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యంకాదు.

జెఫర్‌సన్

# ప్రజావాక్కు



## ఇంత వివక్షా?

**తెలంగాణలో** ఉపాధ్యాయుల బదలీలు పదోన్నతులు ఊరించి ఊరించి ఎనిమిదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రారంభించారు. గెజిటెడ్‌హెడ్‌మాస్టర్‌ల బదలీలు పూర్తి చేసి పదోన్నతుల వరకు వచ్చేసరికి ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రభుత్వ విభాగంలో జిహెచ్‌ఎమ్ ప్రమోషన్లు రెండు మల్టీజోన్‌లలో పూర్తిచేశారు. రెండో మల్టీ జోన్‌లో కోర్టుకేసు నెపంతో పక్కకు పెట్టారు. ఈలోపు పాత ప్రభుత్వం పోయి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కానీ రెండో మల్టీజోన్‌లో స్థానిక సంస్థల హైస్కూళ్లలో ఇంతవరకు ప్రమోషన్లు ఇవ్వలేదు. ఈ చర్య రెండో మల్టీజోన్‌లోని పాఠశాలల పట్ల, ఉపాధ్యాయుల పట్లవివక్ష చూపుతున్నారు. ఒకేరాష్ట్రంలో ఒకజోన్ వారికి ప్రమోషన్ ఇచ్చివేరొకజోన్ వారికి ఇవ్వకపోవడం రాజ్యాంగం కల్పించిన అవకాశాలను నిరాకరించడమే అవుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## త్వరగా పూర్తి చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలో సమ్మక్క,సారక్క మహా జాతర రెండు సంవత్సరాలకి ఒకసారి అంగరంగవైభవంగా జరుగుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మన రాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే ఈ జాతర ప్రారంభం కావడానికి ఇంకా 55 రోజులు మాత్రమే ఉంది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడం లేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు, మంచినీటి వసతుల పనులు పూర్తి కావాల్సి ఉంది.

-కె.శ్రావణ్,హైదరాబాద్

## ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు నిర్మూలించాలి

**ఇటీవల** కాలంలో ప్రపంచంలో ముఖ్యంగా మనదేశంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్‌కవర్లు, బాటిల్స్ వలన కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు మిగిల్చి పారేయడం వలన అవి పశువులుతిని చనిపోతున్నాయి. అవిఅలాగే పేరుకొనిపోయి పర్యావరణం దెబ్బతింటుంది. కావునా ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల, సూసూర్యాపేటజిల్లా

## అమలు చేయాలి

**వివిధ** నేరాలు చేసి కారాగారాల్లో శిక్షను అనుభవిస్తోన్న ఖైదీల పరిస్థితి ప్రస్తుతం చాలా దయనీయంగా మారింది. వీరికి కూడా బయట ఉంటున్న అందరిలాగే హక్కులు ఉంటాయి. కానీ ఇవేవి జైళ్లశాఖ అధికారులను పట్టించుకోవడం లేదు. ధనికులైన ఖైదీల అవసరాల విషయంలో అధికారులు వారికి అనుకూలంగా ఉంటూ, సాధారణ ఖైదీల విషయంలో అవమానీయంగా వ్యవహరిస్తున్నారని, అలాగే వీరికి ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు సరైన వైద్యం అందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. భారత న్యాయ కమిషన్ ఈవిధమైన పరిస్థితులను మెరుగుపరిచేందుకు2017వ సంవత్సరంలో పలు సూచనలను చేసింది. పోలీసు అధికారులు అనవసరంగా వ్యక్తులను అరెస్ట్ చేయరాదని, మేజిస్ట్రేట్లు, ప్రాథమిక విచారణ జరపకుండా రిమాండ్ విధించరాదని పేర్కొంది. కానీ ఇవేవి మనదేశంలో ఉన్న జైళ్లల్లో అమలు కావడం లేదు. ఖైదీల భద్రత విషయంలో, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి. అలాగే వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో ఉపాధి కల్పించే అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడం, దూరవిద్య విధానంలో విద్యార్హతలు సాధించేలా ప్రోత్సహించడం జైలు అధికారుల బాధ్యత.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## ఉద్యమ కేసులు

**మలిదశ** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 250 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ప్రకటించడం చాలా సంతోషకరం. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉద్యమకారుడిపై నమోదు అయిన కేసుల వివరాలు, బైండ్ ఓవర్ కేసులు. రైల్వే కేసులు, కోర్టు కేసులు, జైల్ బరో కేసుల వివరాలను ఉద్యమకారుల వివరాలను ప్రతి పోలీస్ స్టేషన్ ద్వారా ప్రభుత్వం సేకరించి వారికి న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## విమర్శలు తగవు

**అధికారంలోకి** వచ్చిన వెంటనే చెప్పినవన్నీ చేయడం, ఇచ్చిన హామీలు నెరవేర్చటం ఎవరికి సాధ్యంకాదు. అందుకు సమయం పడుతుంది. ఆ తరువాత విమర్శలు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాని అలా ఎప్పుడూ జరగడం లేదు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన పార్టీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

--ఎన్.శర్మ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# ఊహాకందని భారత్ 2024 రాజకీయ చిత్రపటం

*ఇండియాలోని ఓటర్లు ఎక్కువగా ఆడవారికి కష్టకాలంలో సానుభూతి చూపిస్తారు. అలాంటి సానుభూతే రానున్నఎన్నికల్లో ఓటర్లు ప్రియాంకకు చూపిస్తే ఫలితాలు కాంగ్రెసుపార్టీకి అనుకూలంగా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. పార్లమెంట్ మీద దాడి, 370 ఆర్టికల్ తీర్పు మీద చెలరేగిన రాజకీయ దుమారం. ఫారిన్ పాలసీలో మనదేశం తప్పటడుగులు లాంటివి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2024 భారతదేశ రాజకీయ చిత్రపటం కొంచెం గజిబిజిగా ఊహాకందని విధంగానే ఉంది. అందుకే వేచి చూడాలి.*



రావులపాటి సీతారాంరావు

భారతదేశ రాజకీయ ముఖచిత్రం 2024 సంవత్సరంలో ఏవిధంగా ఉండబోతున్నదన్న విశ్లేషణ తలబెట్టినప్పుడు ఇప్పుడున్న పరిస్థితులలో ఉత్తరభారతంలో బిజెపి గట్టిగానే, దాదాపు గెలుపు గుర్రం మీద స్వారీ చేస్తున్న దాఖలాలు మొన్నటి మూడు రాష్ట్రాలలోని విజయాలు తెలియచేస్తున్నాయి. అయితే రాబోయే సార్వత్రిక ఎన్నికలు, ముఖ్యంగా లోక్‌సభ ఫలితాలు, ఏవిధంగా ఉండబోతాయన్న దానికి సమగ్ర అవగాహనతో కూడుకున్న విశ్లేషణ తప్పకుండా అవసరం ఉంటుంది. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అదే మాదిరి ఉంటాయన్న అంచనాలు చాలాసార్లు తప్పిపోయిన చరిత్ర మనదేశ రాజకీయాలకు ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని బిజెపి మిత్రపక్షాలు ఆశాజనకంగా ఉన్నాయి. అయితే అప్పటి బిజెపికి ఉన్న మిత్రపక్షాలు కొన్ని దూరమయ్యాయి. కొన్ని సందిగ్ధంలో ఉన్నాయి. యాంటీ ఇన్‌కంబెన్సీ ఫ్యాక్టర్ కూడా పరిగణనలోకి తీసుకున్నప్పుడు మిశ్రమ ఫలితాలు వస్తాయేమోనన్న భయం కూడా పాలకపక్షానికి ఉంది. మోడీ హవా ఉందా అంటే జవాబు చెప్పడం కష్టం. హవాలనేవి ఎన్నికల తర్వాతనే తెలుతాయి. ముందర 'హవా'ల అంచనా సాధ్యపడదేమో! కాంగ్రెసు పార్టీ 'ఇండియా' కూటమిని ఎంత వరకు విజయతీరాలకు తీసుకొనిపోతుందో చెప్పడం కష్టం! దక్షిణ భారతంలో మొన్నటి తెలంగాణా విజయంతో ఊపిరి పీల్చుకొనే అవకాశం రాజకీయంగా లభించినా, తన ఏలుబడిలోని రాష్ట్రాలు కోల్పోవటం తీవ్రమైన పరిణామంగానే భావించకతప్పదు. కర్ణాటక, తెలంగాణ కాంగ్రెసు ఖాతాలో పడ్డాయి. దక్షిణ భారతంలో అనుకూల పరిస్థితులు కనపడుతున్నాయి. కానీ తమిళనాడు, కేరళలో రాజకీయ పరిణామాలు సరిగ్గా అంచనా వేయడం కష్టం. సామ,దాన భేద దండోపాయాలు తన పార్టీ స్వలాభం కోసం ఉపయోగించుకోవడంలో మోడీ ఎవరికీ తీసిపోడు. నిజానికి ఒక ఆకు ఎక్కువే చదివిన రాజకీయ స్వలాభాపేక్ష పరుడిగా లెక్కించక తప్పదు. సంకోచం లేకుండా ఇన్‌కంటాక్స్ సి.బి.ఐలతోపాటు ఇ.డీని ప్రతిపక్షాలను రానున్న ఎన్నికల దృష్ట్యా కట్టడి చేయడం బిజెపి పార్టీ ఎడతెరపి లేకుండా చేస్తూనే ఉంది. అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న కేంద్ర పాలకులు విభజించి, కొందరు బలమైన నాయకులను తమలో కలుపుకోవడానికి ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. తెలంగాణలో కెసిఆర్‌తో పిల్లీ-ఎలుక ఆట ఆడినా, ఫలితం దక్కకపోవడం పరిగణించాల్సిన విషయం. తమిళనాడులో మంత్రుల మీద రెయిడ్స్, అరెస్టులు, డి.యం.కే పార్టీని బలవంతుడైన స్టాలిన్‌ను గూడా భయపెట్టే పరిస్థితులు కల్పించబడుతున్నాయి. ఢిల్లీలో కేజ్రీవాల్ తన డిప్యూటీ సియం అరెస్టుతో బాటు రిలీఫ్ లేని జైలు నివాసంతో బెంబేలు ఎత్తే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్రలో శివసేనను దాదాపు కాళ్ల బేరానికి తెచ్చే ఏర్పాటు అనేకరకాల వ్యూహాలతో చేసినా చీల్చబడ్డ శివసేనకు ప్రజల మద్దతు, సానుభూతి ఎంతవరకు లభ్యపడిందో ఎన్నికల తర్వాత గానీ తెలియదు. వెస్ట్ బెంగాల్ సి.యం మమతా బెనర్జీ, మోడీని ఎదిరించి పోరాడుతున్నది కానీ అక్కడ కూడా కేంద్ర ప్రభుత్వం సంస్థల వినియోగంతో ఆమె పోరాటపటిమ మోడీని ఎంతవరకు నిలవరిస్తుందో చెప్పడం కష్టం. అయితే ద్విపక్షాలు కలిసి పోరాడుతాం అని బయటకు చెబుతున్నా క్షేత్రస్థాయి నిర్ణయాలు అందుకుఅనుగుణంగా లేవు. ఎవరు అవునన్నా, కాదన్నా, నెహ్రూ కుటుంబానికి దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యేక స్థానం ఉంది. అనేక



రకాల ఇబ్బందులు బిజెపి పార్టీ, అధికారం నిలుపుకోవడం కోసం తలపెటుడుతున్నప్పటికీ కాంగ్రెసు పార్టీ దాదాపు 20 శాతం ఓటు బ్యాంకు ఇంచుమించు కొన్ని రాష్ట్రాల్లో అన్ని ఎన్నికలలోనూ నిలబెట్టుకుంటూనే ఉంది. హెచ్చుతగ్గులు, గెలుపు ఓటములు పరిస్థితులకు అనుగుణంగా మారుతుండొచ్చు. కానీ ఇతర ప్రాంతీయ పార్టీలూ, విపక్షాలూ, కాంగ్రెసు నాయకత్వాన్ని బిజెపిని ఒకేసారి సవాలుచేసి విజయాన్ని సార్వత్రిక ఎన్నికలలో హస్తగతం చేసుకొనే అవకాశం ఏమాత్రం లేదు. ఈచిన్నపాటి అంచనాను ప్రతిపక్షాలు పరిగణనలోకి తీసుకోకుండా విజయం కనుచూపుమేరలో కనపడకున్నా, తమ పక్షంనుంచే ప్రధానమంత్రి కావాలని బయటకు చెప్పకుండానే బేరసారాలు చేయడం, రాజకీయ అపరిపక్వతనూ, అవగాహనలేని ఆశనూ బహిర్గతం చేస్తున్నాయి. కొంత తగ్గి కాంగ్రెసు పార్టీ 'ఇండియా' కూటమి ఐక్యత కోసం మొదట్లో పనిచేసింది. కానీ పోను పోను స్వలాభ రాజకీయాలు కూటమిలో పెచ్చుమీరటంతోతాడోపేడో తేల్చుకోవాల్సిన పరిస్థితి తమ పార్టీ అస్తిత్వం కోసం ఏర్పడింది. ఎన్నాళ్ల నుంచో రాజకీయాలు చేస్తున్న మహారాష్ట్ర శరద్ పవార్, వెస్ట్‌బెంగాల్ మమత, ఢిల్లీ కేజ్రీవాల్ ప్రతిపక్షాల ఐక్యత విషయంలో ఒకడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు వేసి మరింత గజిబిజిని సృష్టిస్తున్నారు. వాళ్ల ప్రాంతీయంగా కొన్ని లాభాలు పొందినా కేంద్రంలో 2024లో బిజెపి మిగిలిన ఎన్డీయే పక్షాలు అధికారంలోకి వచ్చి మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవుతే 2029 నాటికి వారి పార్టీలకు మరింత గడ్డుపరిస్థితులను కల్పించి రాజకీయ చిత్రపటంలో ఆ పార్టీలు కనుమరుగయ్యేలా చేసినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేనేలేదు. ఇహ నితీష్‌కుమార్ బీహార్‌కు వస్తే ఎంతో అనుభవం కలిగి సామర్థ్యం ప్రదర్శించిన నితీష్ ఇప్పుడు ఏంచేస్తున్నాడో, ఏం చేయబోతున్నాడో ఎవరికీ అర్థం కావడం లేదు. జనతాదళ్ పార్టీని నడిపించే తీరు విమర్శలకు దారితీస్తున్నది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా కోపతాపాలు ప్రదర్శించడం, వెనువెంటనే క్షమాపణలు చెప్పడం, పాత, కొత్త రాజకీయ మిత్రులను తేడాలేకుండా దునుమాడటం నితీష్‌కు నిత్యకృత్యంగా మారింది. కొత్తగా ఆయన రాష్ట్రంలో ఇంగ్లీషు భాష పట్ల వ్యవహరించే తీరు పెక్కు విమర్శలకు దారితీస్తున్నది. ఇండియా కూటమి సమావేశంలో హిందీ ఉపన్యాసం తర్జుమా ఇంగ్లీషులో కావాలని తమిళనాడు ఎంపి బాలు అడిగినందుకు కుమార్ పెద్ద ఉపన్యాసమే ఇచ్చి జాతీయ భాషహిందీ కాబట్టి అందరూ నేర్చుకోవాలని చెప్పడం, దక్షిణ దేశం రాజకీయ నాయకులను ఇరుకున పెట్టింది. నితీష్ కావాలనే 'యాంటీ ఇంగ్లీషు స్టాండ్' తీసుకున్నట్లుగా కనపడుతున్నది. ఒక విధంగా బిజెపినుంచి విడిపోయిన తర్వాత ఆర్‌జెడి (రాష్ట్రీయ జనతాదళ్) సహకారంతో ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతంముఖ్యమంత్రి పదవిని ఆర్నెల్ల తర్వాత ఇస్తామని ఇవ్వకపోవడంతో ఆర్‌జెడి, డిప్యూటీ సియం తేజస్వీ యాదవ్ ఒత్తిడిని అధిగమించడానికి ఇలాంటి 'ట్రిక్స్' ప్రయోగిస్తున్నాడేమోనన్న సందేహం కూడా చాలా మంది రాజకీయపండితులకు కలుగుతున్నది. యాంటీ ఇంగ్లీష్ ప్లాంక్‌ను అప్పటి తమ నాయకుడు రామ్‌మనోహర్ లోహియా, కర్పూరీ థాకూర్ అవలంభించినట్లుగానే గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ విధంగా అవలంభిస్తున్నారా అన్న ఆలోచన కూడా చాలా మంది బీహారీలకు వస్తున్నది. ప్రధానమంత్రి అభ్యర్థిగా ముందువరసలో ఉన్న నితీష్ రాజకీయ పరిస్థితులను అదుపుచేయలేక బలహీనపడుతున్న విషయం స్పష్టంగా అవగతమవుతున్నది. ఇండియా రాజకీయ కూటమిలోని బలమైన నాయకులు ఏకతాటి మీద లేకుండా తలోమాట అనడం. వాస్తవానికి బిజెపి కూటమిని బలపరుస్తున్నదనే చెప్పవచ్చు. అయితే ప్రజలు ప్రజాస్వామ్య పరిధిలో అనూహ్యంగా ఎన్నికలలో స్పందించి అంచనాలను తలకిందులు చేయడం మన దేశంలో దాదాపు ప్రతిఎన్నికలలోనూ జరుగుతున్నది. తెలంగాణ ఫలితాలుఅందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. రాహుల్ గాంధీ జోడోపాదయాత్ర కొంతమేర అతని ఇమేజిని పెంచిన మాట వాస్తవం. మరో యాత్రకు సన్నద్ధమవుతున్న తరుణంలో ఏమేర కాంగ్రెసు పార్టీ బలపడుతుందో చూడాల్సి ఉంది. అదే విధంగా ప్రియాంక గాంధీ కూడా ఎన్నికల సమయంలో ప్రముఖపాత్ర పోషించే అవకాశం ఉంది. ఆమె మీద బిజెపి పార్టీ వెనక ఉండి కేసులు పెట్టిస్తున్నదనే ఆరోపణ కూడా వినిపిస్తున్నది. ఇండియాలోని ఓటర్లు ఎక్కువగా ఆడవారికి కష్టకాలంలో సానుభూతి చూపిస్తారు. అలాంటి సానుభూతే రానున్నఎన్నికల్లో ఓటర్లు ప్రియాంకకు చూపిస్తే ఫలితాలు కాంగ్రెసుపార్టీకి అనుకూలంగా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. పార్లమెంట్ మీద దాడి, 370 ఆర్టికల్ తీర్పు మీద చెలరేగిన రాజకీయ దుమారం. ఫారిన్ పాలసీలో మనదేశం తప్పటడుగులు లాంటివి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2024 భారతదేశ రాజకీయ చిత్రపటం కొంచెం గజిబిజిగా ఊహాకందని విధంగానే ఉంది. అందుకే వేచి చూడాలి. •

# మత్తుమందులు జ్ఞానశూన్యానికి మూలమా?


కత్తి పద్మారావు

భారతదేశంలో నేడు మతం మత్తులో, మాదకద్రవ్యాల మత్తులో కులోన్మాద మత్తులో కునారిల్లుతుంది. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన యువత మాదకద్రవ్యాలు స్వీకరించి మతిని పోగొట్టుకుంటున్నది. అంటే దాని మూలాన్ని మనం వెతకవలసిన అవసరం ఉంది. మాదకద్రవ్యాలు స్వీకరించి మత్తులో కొట్టుమిట్టాడుతూ కుటుంబానికి, సమాజానికి క్షోభ తెస్తున్నవారు కూడా స్వేచ్ఛగా ఈ కార్యక్రమాలను నిర్వహించడానికి కారణం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి వల్లే ఇబ్బడిముబ్బడిగా నల్లధనం సంపాదించిన కుబేరుల పిల్లలు మత్తు మందులను స్వీకరిస్తున్నారు. తర్వాత మత్తుమందు వ్యాపారులుగా మారుతున్నారు. ఇకపోతే మయన్మార్ ప్రపంచంలో రెండో అతిపెద్ద నల్లమందు ఉత్పత్తిదారు. సింథటిక్ మత్తుమందులు అక్కడ భారీగా తయారవుతున్నాయి. థాయ్‌లాండ్, లావోస్, మయన్మార్‌లు మాదకద్రవ్య స్వర్ణ త్రిభుజిగా పేరు గాంచాయి. ఈశాన్య భారతంలోని మణిపూర్, మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌లకు మయన్మార్‌తో 1,648 కిలోమీటర్ల మేర సరిహద్దు ఉంది. సరైన పహారా లేని ఈ సరిహద్దు అక్రమ చొరబాట్లకు అనుకూలంగామారింది. భారత్, మయన్మార్‌ల మధ్య జరిగిన తెగలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించడానికి ఒప్పందం ఉంది. దానివల్ల మయన్మార్ తెగలు సరిహద్దు నుంచి 16 కిలోమీటర్ల దూరం వరకు భారత్‌లోకి వీసా లేకుండా స్వేచ్ఛగా ప్రయాణించగలుగుతుంది. మయన్మార్ సైనిక ప్రభుత్వంపై తిరుగుబాటు శక్తులు దాడులు చేస్తున్నాయి. దాంతో సరిహద్దుపై సైన్యం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించలేకపోతోంది. మరిన్ని ప్రాంతాలకు తిరుగుబాటు విస్తరించడంతో సైన్యం దేశంలో తీవ్రనిర్బంధం అమలు చేస్తోంది. ఈ అస్థిర పరిస్థితులు భారత్‌కు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. తిరుగుబాటు అణచివేసే క్రమంలో మయన్మార్ సైన్యం పెద్ద ఎత్తున జనమరణాలకు దిగుతోంది. రోహింగ్యాల ఊచకోతకు పాల్పడుతోంది. నిజానికి భారతదేశంలో మత్తుమందులు, మాదకద్రవ్యాలు, మద్యం, సిగరెట్‌లు ఎంతోమంది యువకుల ఊపిరితిత్తులను మూత్రపిండాలను, గుండెను, రక్తనాళాలను ధ్వంసంచేస్తున్నాయి. ఇప్పటి యువకులకు ఒంటరితనం పెరిగింది. కారణం వారి తల్లిదండ్రులు వారికి సమయం ఇవ్వట్లేదు. ఎవరికోసం డబ్బు సంపాదించుకుంటున్నారో వారికోసమే సమయం ఇవ్వకపోవడం వల్ల వారు మత్తుమందులకు బానిసలై వారి ఆరోగ్యం శిథిలమవుతుంది. తల్లిదండ్రులు అంటే పిల్లలకు ఎంతో ప్రేమ. వారికి వీరు మొదటి టీచర్. అటువంటి తల్లిదండ్రులు ఎవరి వ్యాపకంలో వారు ఉండి, ధన సంపాదన కాంక్షతో పిల్లల్ని నిర్లక్ష్యం చేయడంవల్లే యువత మత్తు మందుల్లోకి జొరబడుతున్నారు. అందుకే తల్లిదండ్రులు పిల్లలే ప్రధానమైన సంపద అనుకోవాలి. నిజానికి మత్తుమందులు, మద్యం ఒక అలవాటు మాత్రమే. ఈ అలవాట్లు మాన్పించగల శక్తి తల్లికే ఉంది. అందుకు తల్లి ఇప్పటి పిల్లల వ్యక్తిత్వం మీద దృష్టి పెట్టాలి. ఒక బిడ్డ పుట్టినప్పుడు ఆశిశువుని ఎలా రక్షించుకోవాలనే తపన ఆమెకు ఉంటుంది. పురుషులు ఎక్కువగా వైద్యశాస్త్రం రాయడంవల్ల స్త్రీలకు అన్యాయంజరిగింది. ముఖ్యంగా గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్‌లు, విజ్ఞాన కేంద్రాలు, మ్యూజియంలు, పార్కులు, మొబైల్ గ్రంథాలయాలు, ప్లేగ్రౌండ్స్ వంటివి రూపొందించాలి. విజ్ఞాన శాస్త్రరంగం విస్తరిస్తే ఈ బలహీనతలు తగ్గుతాయి. నిజానికి విజ్ఞాన శాస్త్రరంగంలో మనకుతెలియని అంశాలెన్నో ఉంటాయి. ఆ తెలియని అంశాలను మన ఊహాగానాలతో పూరించుకొనటం వల్ల విజ్ఞాన పరిమితులు తొలగిపోవు. అయితే 19వ శతాబ్ద మధ్య కాలం నాటికి పెంపొందిన శాస్త్ర సంచయస్థాయి ఈ ఊహాగాన పద్ధతిని సవాలు చేసింది. ప్రకృతి పరిణామాన్ని మానసిక అనుమానంద్వారా లేక తర్కం ఆధారంపై మాత్రమే వివరించే పాత విధానాన్ని శాస్త్రీయ విజ్ఞానం మార్చివేసింది. జ్ఞానసూరులు ఎక్కడో లేరు మనలోనే ఉన్నారు. మతం, మత్తు వ్యసనాన్ని అధిగమిద్దాం. •

# రాక్షస క్రీడ ర్యాగింగ్‌ను అరికట్టలేరా?

డి.జె. మోహన రావు

డిసెంబర్ 23వ తేదీన వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ జరగడం చాలా దారుణమైన విషయం. ఈ ఘటనలో 81మంది విద్యార్థులు సస్పెన్షన్ అయ్యారు. ఆది మానవుడి నుండి నాగరికత సమాజంలోకి మనిషి అడుగు పెట్టినా బుర్రలో ఎక్కడో దాగి ఉన్న పైశాచిక బుద్ధి అనుకూల పరిస్థితులలో బయటకు వచ్చి బుసలు కొడుతుంది. ఎదుటివారి నిస్సహాయక పరిస్థితే ఇవతలి వాడికి అనుకూల పరిస్థితి. విద్యార్థుల స్థాయిలో ఇదిర్యాగింగ్ రూపంలో బయటపడుతుంది. ర్యాగింగ్ ఓ పైశాచిక క్రీడ. సూక్ష్మంగా చెప్పాలంటే ర్యాగింగ్ అనేది ఎదుటివాడిని ఇబ్బంది పెట్టి దానినిచూసి ఆనందపడే ఒక పాశవిక చర్య. ర్యాగింగ్ అనగా కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు మనస్తాపం కలిగించే రీతిలో ప్రవర్తించడం. మన దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ అనేది కలవరపెట్టేదనేది వాస్తవం. దీని వలన అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయి. వేలాది మంది తెలివైన విద్యార్థుల భవిష్యత్ నాశనం అవుతున్నాయి. లోతుగా చూస్తే ఇది జూనియర్లపై వివక్షత చూపడమే. ఈ వివక్షత అనేది రంగు, జాతి, మతం, కులం, లింగం, ప్రాంతీయత, పుట్టిన ప్రదేశం, నివాసస్థలం, ఆర్థిక నేపథ్యం వంటి అనేక రూపాలలో ఉంటుంది. జూనియర్ శారీరకంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా అధికస్థాయిలో ఉంటే ర్యాగింగ్ చేయడానికి భయపడతారు. ఏంత తెలివితేటలు ఉన్నా కూడా బలహీనులే బలవుతున్నారు. ఒక్కోసారి ఈ వేదనను భరించలేక తగు సమయంలో పరిష్కరించేవారు లేక ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. ఈ ర్యాగింగ్‌లో శారీరక హాని లేదా ఆరోగ్యానికి లేదా వ్యక్తికి ఏదైనా ఇతర ప్రమాదం కలిగించే చర్యలు ఉంటాయి. ఈ ర్యాగింగ్‌కు ఓ రిషితేశ్వరి, ప్రీతి లాంటి వారు ఎంతో మంది బలయ్యారు. ఏకే గంగూలీ నేతృత్వంలోని ధర్మాసనం 'అందరూ ఒకే విధమైన మనస్తత్వంలో ఉండరని, కొందరు అత్యంత సున్నిత మనస్కులై చిన్నపాటి విషయాలకే ఉద్రేకానికి గురవుతుంటారు'అని పేర్కొంది. డెబ్భైవ దశకం చివరిలో ఒకప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో ఇద్దరు ఫ్రెషర్లు మరణించిన తరువాత భారత ప్రభుత్వం దేశంలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ మొదటిసారి నోటిఫికేషన్‌ను జారీచేసింది. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాలని విశ్వజాగృతి మిషన్ దాఖలు చేసిన పిల్‌పై గౌరవనీయులైన సుప్రీంకోర్టు 1999లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ని



కోరడంతో న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేపీఎస్‌ఉన్ని ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు యూజీసీ నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా సున్నితత్వం కోసం చేపట్టాల్సిన పలు చర్యలు కమిటీ సిఫార్సు చేసింది. విద్యార్థులను ర్యాగింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. ర్యాగింగ్‌ను అరికట్టడంలో విఫలమైన సంస్థలను అడ్మిషన్లకు దూరంగా ఉంచాలని కూడా సూచించింది. విద్యార్థుల అడ్మిషన్ రద్దు నుంచి రూ.లక్ష వరకు జరిమానా విధించే వరకు శిక్షలు విధించాలని ఈ కమిటీ సూచించింది. తీవ్రతను బట్టి మూడు సంవత్సరాల వరకు కఠినకారాగార శిక్ష విధించవచ్చని తెలిపింది. 2006లో గౌరవ సుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిరోధించడానికి మార్గాలు, పద్ధతులను సూచించడానికి సి.బి.ఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె. రాఘవన్ ఆధ్వర్యంలో మరొక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ పలు కీలక పరిశీలనలు చేసింది. పాఠశాల దశనుంచే మానవీయ విలు వలను పెంపొందించడంలో మన వైఫల్యం ర్యాగింగ్‌గా పరిగణించబడుతుంది. ర్యాగింగ్ జరిగినట్లయితే యాజమాన్యం, ప్రిన్సిపల్ బాధ్యతవహించాలని సుప్రీం కోర్టు ఆదేశాలున్నాయి. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు కమిటీ కొన్నిబలమైన సిఫార్సులు చేసింది. క్యాంపస్‌లలో ర్యాగింగ్ కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యు.జి.సి)ఉన్నత విద్యాసంస్థలలో ర్యాగింగ్ ముప్పును అరికట్టడంపై నిబంధనలు 2009 పేరున తీసుకువచ్చింది. దీని ప్రకారం ర్యాగింగ్‌కి పాల్పడినవారికి సస్పెన్షన్లు విధించవచ్చని, స్కాలర్‌షిప్, ఫెలోషిప్లు నిలిపివేయొచ్చు. పరీక్షలకు హాజరు కాకుండా డీబార్, పరీక్షల ఫలితాలను నిలుపుదల, హాస్టల్ నుండి బహిష్కరణ, అడ్మిషన్ల రద్దువంటివి చేయొచ్చు. ఇంకా ఏదైనా ఇతర సంస్థలో ప్రవేశం నుండి డిబార్ చేయొచ్చని తెలిపింది. వీటిని ఉన్నత విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధచట్టాన్ని ప్రవేశపెట్టింది. ర్యాగింగ్ అనేది కళాశాలలే కాకుండా విద్యను బోధించే ఏ సంస్థ అయినా, అనాధశరణాలయం, విద్యార్థి వసతిగృహం, ట్యూటోరియల్ వంటి విభాగాలన్నీ ఇదే కోవలోకి వస్తాయని ఇవీకాక ఈసంస్థల వెలుపల కూడా అనగా రోడ్లు, బస్సులు ఆగే ప్రాంతం, రైల్వే స్టేషన్లు, విమానశ్రయాలు, వైద్యశాల వంటి ప్రదేశాల న్నింటోనూ ర్యాగింగ్ జరపటం నేరం. ఒక విద్యార్థికి ర్యాగింగ్ ద్వారా అవమానం చేసి అతన్ని బాధించడం జరిగితే 6 నెలల వరకు జైలుశిక్ష 1000 రూపాయల వరకు జరిమానా విధంపబడుతుంది. ర్యాగింగ్ సందర్భంగా మరణించటం జరిగిన లేదా ఆవిద్యార్థి ఆత్మహత్యకులోనైనా నేరస్తునికి జీవిత ఖైదులేదా 10 సం॥ల వరకు జైలుశిక్ష, 50వేల రూపాయల వరకు జరిమాన విధింపబడతాయి. •

# కొత్త యేడాది.. సరికొత్త ప్రయోగం



ఖగోళ అధ్యయనం కోసం శాస్త్రవేత్తలు సిద్ధం చేస్తున్న ఎక్స్‌పో శాట్

## పిఎస్ఎల్‌వి సి-58కు మొదలైన కౌంట్‌డౌన్

### ఖగోళ అధ్యయనమే లక్ష్యంగా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం

### షార్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యాన ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** 2024 నూతన సంవత్సరం తొలిరోజు భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆవిర్భావం తర్వాత నూతన సంవత్సరం తొలిరోజున రాకెట్‌ను ప్రయోగించడం ఇదే తొలిసారి. గత ఏడాది వరుసగా ఎనిమిది రాకెట్ల ప్రయోగంతో ఘన విజయాలు సొంతం చేసుకున్న మన అంతరిక్ష శాస్త్రవేత్తలు 2024లోనూ అదే విజయాల బావుటా ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. 2023లో భారత్‌కు అన్నివిధాలా కలిసివచ్చే భారీ రాకెట్ బాహుబలి నుంచి అతి చిన్న రాకెట్ టెస్ట్ వెహికల్ డి1 దాకా ఇస్రో అన్ని తరహా రాకెట్లను మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి సక్సెస్ ఫుల్‌గా లాంచ్ చేశారు. సోమవారం ఉదయం 9.10 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు.

ఈ రాకెట్ ద్వారా 469 కిలోల బరువు ఉన్న ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇది ఖగోళ అధ్యయనాన్ని జల్లెడ పట్టడానికి ఇస్రో రూపొందించింది. 2022లో నాసా ఇటువంటి ఉపగ్రహాన్ని ప్రయోగించి అంతరిక్షంలోని మార్పు చేర్పులను పసిగడుతోంది. ఆ కోవలో మన ఎక్స్‌పో శాట్ కూడా ఐదేళ్ల పాటు సేవలందిస్తుందని ఇస్రో శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అత్యంత సాంకేతిక ఉపకరణాలను ఈ శాటిలైట్‌లో అమర్చి పంపిస్తున్నారు. భూమి నుంచి 650 కిలోమీటర్ల దూరం అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తూ ఈ రాకెట్ ఖగోళ అధ్యయనానికి ఉపయోగపడనుంది.

**అందరి కళ్లు నాలుగవ దశపైనే**

నాలుగు దశలతో నిర్మించిన పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్‌లో చివరి దశ కీలకంగా మారింది. ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చిన తర్వాత ఈ నాలుగవ దశ కిందికి దిగుతూ వచ్చి పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ 3 రూపంలో మరొక అంతరిక్ష కక్ష్యలో చేరి పనిచేయాల్సి ఉంది. ఇందులో ఏకంగా 10 పేలోడ్లను ఇస్రో పంపిస్తోంది.

ఈ రాకెట్‌లోని నాలుగవ దశ 2.5 మీటర్ల ఎత్తు, 1.34 మీటర్ల వెడల్పుతో 1.6 టన్నుల ద్రవ ఇంధనం నింపి ఉంటుంది. ఈ దశలో ఉన్న పోయం తాత్కాలిక కక్ష్య నుంచి వివిధ అంతరిక్ష సంస్థలు, ప్రైవేటు వారు రూపొందించిన ఉపకరణాలు పనిచేస్తాయి. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేశారు. షార్‌లో మొదటి సంవత్సరం తొలిరోజునే రాకెట్ ప్రయోగ వీక్షణకు వచ్చే సందర్శకుల కోలాహలం కనిపించనుంది.



# మళ్లీ ఉక్రెయిన్‌పై డ్రోన్లతో రష్యా దాడి

**కీవ్, డిసెంబరు 31:** రష్యా ఆదివారం మరోసారి ఉక్రెయిన్‌పై డ్రోన్లతో విరుచుకుపడింది. రాజధాని కీవ్, ఖర్కీవ్ నగరాల్లోని జనావాసాలపై భారీ స్థాయిలో డ్రోన్ల దాడులు జరిపాయి. రష్యాలోని సరిహద్దు నగరమైన బెల్గోరోడ్‌పై శుక్ర, శనివారాల్లో ఉక్రెయిన్ బలగాలు చేసిన దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే కీవ్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కొన్ని డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ చెబుతోంది. ఖర్కీవ్ నగరంలో కేఫ్‌లు, అపార్ట్‌మెంట్ భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని అక్కడి నగర మేయర్ ధ్రువీకరించారు. శుక్రవారం రష్యా దళాలు కీవ్‌పై క్షిపణితో దాడిచేయడంతో 39 మంది మరణించిన విషయం విదితమే. 160 మంది గాయపడ్డారు. గత రెండురోజుల నుంచి రష్యాపై కీవ్ దళాలు కూడా వరుసగా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఇక ఖర్కీవ్‌పై శనివారం జరిపిన దాడుల్లో 19 మంది గాయపడ్డారు.

రష్యాలోని సరిహద్దు నగరమైన బెల్గోరోడ్‌పై శుక్ర, శనివారాల్లో ఉక్రెయిన్ బలగాలు దాడులు చేశాయి. ఈ ఘటనల్లో 14 మంది మరణించారని, పలువురు గాయపడ్డారని ప్రాంతీయ గవర్నర్ వ్యాకెస్లావ్ గ్లాడ్‌కోవ్ తెలిపారు. పలుకార్లు మంటల్లో కాలిపోయాయని వివరించారు. సాధారణంగా ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ దళాలు రాత్రి సమయంలో దాడులు చేస్తాయని, ఈసారి పగలే నగరం నడిబొడ్డున విరుచుకుపడ్డాయని గవర్నర్ తెలిపారు. 32 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేశామని రష్యా అధికారులు ప్రకటించారు. మరోవైపు నల్ల సముద్రంలో రష్యాకు చెందిన ఓ భారీ సైనిక రవాణా నౌకను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ దాడి చేసింది. ఈ ఘటనలో నౌక ధ్వంసమైంది.

# సింగ్రౌలిలో భూ ప్రకంపనలు

### భయంతో పరుగులు పెట్టిన జనం

**భోపాల్, డిసెంబరు 31:** మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలీలో ఆదివారం భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 2.33 గంటల సమయంలో రిక్టర్ స్కేల్‌పై 3.6 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూమికి పది కి.మీ. లోతులో భూకంపం కేంద్రం గుర్తించినట్లు పేర్కొంది. మధ్యాహ్నం ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో జనం భయాందోళనకు గురై పరుగులుపెట్టారు. ఈ భూకంపంతో ఎలాంటి నష్టం జరిగిందని సమాచారం లేదని తెలిపారు. అయితే, సింగ్రౌలీలో భూకంపం సంభవించడం గత వారంలో ఇది రెండోసారి. ఇంతకుముందు ఈ నెల 26న తేలికపాటి ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై 3.3 తీవ్రతతో భూమి కంపించింది. వారంలో రెండోసారి భూకంపం రావడంతో జనం ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలాఉండగా.. ఆదివారం మూడు రాష్ట్రాల్లో భూకంపం సంభవించింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మూడు ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. వేకువజామున 1.36 గంటలకు కల్పాలో 3.4, సిమ్లాలో 1.53 గంటలకు 2.4, ఉదయం 3.05 కిన్నౌర్‌లో 2.5 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. మిజోరాంలోని కోలాసిబ్‌లో ఉదయం 4.17 గంటలకు రిక్టర్ స్కేల్ పై 3.6 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వివరించింది. భూ ప్రకంపనలు తక్కువ స్థాయిలో ఉండడంతో ఎలాంటి నష్టాలు జరుగలేదని అధికార వర్గాలు తెలిపాయి.

# కొరియా ద్వీపకల్పంలో యుద్ధం అనివార్యం!

### ఉత్తర కొరియా నియంత కిమ్ హెచ్చరిక



**ప్యాంగ్‌యాంగ్, డిసెంబరు 31:** కొత్త ఏడాది సందర్భంగా ఎవరైనా శుభాకాంక్షలు తెలపడమో లేదా శుభవార్తలు చెప్పడమో చేస్తారు. కానీ.. ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మాత్రం యుద్ధం అనివార్యమంటూ హెచ్చరికలు జారీ చేశాడు.అలాగే.. కొత్త ఏడాదిలో తన తదుపరి లక్ష్యాలను ప్రకటించాడు. అమెరికా, దక్షిణ కొరియా కలిసి సైనిక కార్యకలాపాలను విస్తరిస్తున్న తరుణంలో.. వాటిని ఎదుర్కోవడం కోసం యుద్ధ సంసిద్ధత కోసం ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉత్తర కొరియా అధికారిక మీడియా కెసిఎన్ఎ వెల్లడించింది.

'2023లో ప్రయోగించిన తొలి సైనిక నిఘా శాటిలైట్ విజయవంతం అయింది. దానిని ఆపరేషన్ చేసిన అనుభవం ఆధారంగా.. 2024లో మరో మూడు అదనపు సైనిక నిఘా శాటిలైట్స్‌ని పరీక్షిస్తాం. ఫలితంగా.. అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికత అభివృద్ధిని ప్రోత్సహించడానికి వీలవుతుంది' అని అధికార వర్కర్స్ పార్టీ సమావేశంలో కిమ్ జోంగ్ ఉన్ చెప్పినట్లు కెసిఎన్ఎ తెలిపింది. అలాగే.. మరికొన్ని అణ్వస్త్రాలనూ సమకూర్చుకుంటామని, మానవరహిత పరికరాలనూ ప్రవేశపెడతామని ఆయన వెల్లడించారు. అమెరికాతో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న సవాళ్ల నేపథ్యంలో.. తమ ఆయుధ సంపత్తిని మరింత బలోపేతం చేసుకుంటామని కిమ్ పునరుద్ఘాటించారు. కొత్త ఆయుధాల ప్రయోగ పరీక్షల పరంపర కొత్త సంవత్సరంలోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాలు 2023లో అనూహ్య చర్యలు తీసుకున్నాయని.. తద్వారా కొరియా ద్వీపకల్పంలో ఎప్పుడైనా యుద్ధం చెలరేగే అవకాశం ఉందని కిమ్ జోంగ్ ఉన్ పేర్కొన్నాడు. కాబట్టి.. సామర్థ్యాలను సమకూర్చుకోవడం ఎంతో అవసరమని నొక్కి చెప్పాడు. శత్రువులు తమను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే.. వాటిని దీటుగా తిప్పికొట్టేందుకు సమగ్ర, పరిపూర్ణమైన సైనిక సంసిద్ధత అవసరమని తెలిపాడు. అవసరమైతే దక్షిణ కొరియా భూభాగాన్ని తుడిచిపెట్టేసేందుకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చాడు. దక్షిణ కొరియాతో ఐక్యమయ్యే అవకాశాన్ని ఉత్తర కొరియా తోసిపుచ్చిందన్న ఆయన.. ప్యాంగ్యాంగ్ తప్పనిసరిగా ప్రత్యర్థి దేశం వైపు తన దిశను ప్రాథమికంగా మార్చుకోవాలని చెప్పుకొచ్చాడు.

ఇదిలా ఉండగా.. 2019లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో చర్చలు విఫలమయ్యాక కిమ్‌జోంగ్ తన ఆయుధ సంపత్తిని పెంచుకునే పనిలో పడ్డారు. ఒక్క గత యేడాదిలోనే 100కుపైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇందుకు ధీటుగా అమెరికా, దక్షిణ కొరియా కలిసి తమ సైనిక కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. అణ్వస్త్ర సామర్థ్యంతో కూడిన జలాంతర్గాములను సైతం రంగంలోకి దింపింది. ఈ నేపథ్యంలోనే.. వచ్చే యేడాది యుద్ధం సంసిద్ధతకు కిమ్‌జోంగ్ ఉన్ పిలుపునిచ్చాడు.



# కాలిఫోర్నియాలో రాకాసి అలల అలజడి

**కాలిఫోర్నియా, డిసెంబరు 31:** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగిసిపడుతున్నాయి. మూడురోజులుగా తీరానికి సమీపంలోని నివాసాలపై విరుచుకుపడుతున్నాయి. వీటిప్రభావంతో చాలా వాహనాలు కొట్టుకుపోయాయి. పలువురు గాయాలపాలయ్యారు. అలలు సుమారు 20నుంచి 40 అడుగులెత్తులో వస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంచురాలో సముద్రపు అలలు దాదాపు పదిమందిని ఈడ్చుకువెళితే తాము కాపాడినట్లు అగ్నిమాపకశాఖ అధికారులు చెపుతున్నారు. అలల తాకిడికారణంగా ఎనిమిది మంది ఆసుపత్రి పాలయ్యారు. భారీ అలల ప్రభావంతో ఈరాష్ట్రంలోని చాలాతీరప్రాంతాలను మూసివేసారు. సముద్రపునీరు చొచ్చుకొస్తుండటంతో వ్యాపార సముదాయాలుకూడా దెబ్బతింటున్నాయి. వెంచురా కౌంటీతీరప్రాంతంలో రక్షణగోడను దాటి అలలు ఎగిసిపడుతున్నాయి. దీనితో రోడ్లపై నిలిపి ఉంచిన కార్లు కొట్టుకునిపోయాయి. ఇక్కడ చాలా ఇళ్ల గ్రౌండ్‌ఫ్లోర్లలోకి నీరువచ్చిందని ఫైర్‌కెప్టెన్ బ్రియన్ మెక్‌గ్రాత్ వెల్లడించారు. రెండురోజుల నుంచి తీరప్రాంతాల్లో చాలాచోట్ల పరిస్థితి ఇలాగే ఉందని ఫైర్ అధికారులు చెపుతున్నారు. ప్రజలు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. హార్మోస్, మనహట్టన్, ఫాలోస్ వెర్డోస్ బీచ్‌ల్లోకూడా ఇదేపరిస్థితినెలకొన్నది. కాలిఫోర్నియా తీరప్రాంతంలో తుపాను ప్రభావంతో భారీగా అలలు ఎగిసిపడుతున్నట్లు తెలుస్తోంది. కాలిఫోర్నియా, ఒరెగాన్ తీరప్రాంతాల్లోని దాదాపు 60 లక్షలమంది ఈఅలల ప్రభావాన్ని చవిచూస్తున్నారు.


# ప్రధాని మోడీ తమిళనాడు, లక్షద్వీప్‌ల పర్యటన



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ప్రధాని నరేంద్రమోడీ జనవరి రెండు, మూడు తేదీల్లో తమిళనాడు, కేంద్రపాలితప్రాంతం లక్షద్వీప్‌లోపర్యటిస్తారు. ఈ సందర్భంగా వేలకోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపన, పూర్తయిన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేస్తారని పిఎంఒ అధికారిక ప్రకటన జారీచేసింది. రెండవ తేదీ మోడీ తిరుచిరాలపల్లిచేరుకుంటారు. అక్కడ భారతీదాసన్ యూనివర్సిటీ 38వ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. అక్కడే ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనే ప్రధాని 190,850 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. ఈప్రాజెక్టులు వైమానిక, రైలు, రోడ్డు, చమురు గ్యాస్, షిప్పింగ్ ఉన్నత విద్యారంగాలకు సంబంధించినవిగా ఉన్నాయి. అక్కడినుంచి బయలుదేరి మోడీ లక్షద్వీప్‌లోని అగట్టికి చేరుకుని ఒక బహిరంగసభలోప్రసంగిస్తారు. మూడో తేదీ లక్షద్వీప్‌లోని కవరట్టికి చేరుకుని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. టెలికమ్యూనికేషన్లు, తాగునీరు. సౌరశక్తి, ఆరోగ్యరంగాలకు చెందినప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. తిరుచిరాపల్లిలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్‌భవనాన్ని ప్రారంభిస్తారు. 1100 కోట్లతో నిర్మించిన ఈ భవనం 44 లక్షలమంది ప్రయాణీకులకు సాలీనా సేవలందిస్తుంది. పీక్ అవర్స్‌లో 3500 మందిప్రయాణీకులవరకూ సేవలందిస్తుంది. అలాగే 160 కిలోమీటర్ల మధురై ట్యూటికోరిన్ రైల్వేలైన్, మరో మూడుప్రాజెక్టులకు విద్యుదీకరణ పథకాలనుప్రారంభిస్తారు. ఇక్కడే తొమ్మిదివేల కోట్ల విలువైన చమురుగ్యాస్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. పెట్రోలియం, సహజవాయురంగంలో ఈప్రాజెక్టులవల్ల పారిశ్రామిక, దేశీయ, వాణిజ్య అవసరాలకు సరిపడేవిధంగా ఈప్రాజెక్టులు ఉంటాయి. కల్పాక్కంలో ఇందిరాగాంధీ సెంటర్‌ఫర్ ఆటమిక్ రీసెర్చి కేంద్రంలో ఫ్యూయల్ రీప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 400 కోట్లతో ఈ ప్లాంట్‌ను పూర్తిచేసారు. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఈ కేంద్రం రూపొందించారు. అలాగే తిరుచిరాపల్లిలో 500 పడకల బాయ్స్ హాస్టల్‌ను ప్రారంభిస్తారు. తిరుచిరాపల్లి నిట్ ఈ హాస్టల్ నిర్మించింది. లక్షద్వీప్‌లో 1150 కోట్లప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. కోచి లక్షద్వీప్ ఐలాండ్స్ సబ్‌మెరైన్ ఆప్టికల్‌ఫైబర్ కనెక్షన్ ప్రాజెక్టును కూడా మోడీ ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులో లక్షద్వీప్ మొత్తం వేగవంతమైన ఇంటర్నెట్ లభిస్తుంది.

# జమ్ముకాశ్మీర్ వేర్పాటువాద సంస్థ తెహ్రీక్ -ఇ- హురియత్‌పై కేంద్రం వేటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ అనుకూల వేర్పాటు వాద సంస్థ తెహ్రీక్ ఈ హురియత్(తేహ)ను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. జమ్ముకాశ్మీర్‌లో ఈ సంస్థ వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ పాకిస్థాన్‌కు అనుకూల వైఖరితో నడుస్తోందని కేంద్రం విచారణజరిపి నిర్ధారించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ ఈ గ్రూప్ మొత్తంగా భారత్ వ్యతిరేకప్రచారం నిర్వహిస్తోందని, వేర్పాటువాదాన్ని రెచ్చగొడుతూ ఉగ్రవాద కార్యకలాపాలకు ఊతం ఇస్తోందని ఆరోపించారు. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేదిలేదని చెపుతున్న హోంమంత్రి ఏ వ్యక్తి అయినా సంస్థ అయినా ఈ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు నిర్ధారణ అయితే సరైన గుణపాఠం చెపుతామని అన్నారు. దెహ్రీక్ ఈ హురియత్ జెఅండ్‌కె (తేహ)ను చట్టవ్యతిరేక సంఘంగా నిర్ణయించారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంపరిదిలో ఈసంస్థను నిషేధిస్తున్నట్లుప్రకటించారు. వేర్పాటువాదాన్ని ప్రోత్సహించి ఇస్లామిక్ పాలన రావాలంటూ విస్తృత ప్రచారంచేసిందని హోంమంత్రి పేర్కొన్నారు.



పాకిస్థాన్ సానుకూల సంస్థగా నిలిచిన ఈ సంస్థ ముందు సయ్యద్ ఆలిషా గిలానీ అధ్యక్షతన పనిచేసేది. మసారత్ ఆలమ్‌భట్ పనిచేసిన ఈసంస్థలో భారత్‌కు వ్యతిరేకంగాను, పాకిస్థాన్‌కు అనుకూలంగాను ప్రచారం నిర్వహించిందన్న అభియోగాలున్నాయి. ప్రస్తుతం భట్ జైలులో ఉన్నాడు. ఆయన పార్టీ ముస్లింలీగ్‌ఆఫ్ జమ్ముకాశ్మీర్‌ను కూడా ఈనెల 27వ తేదీ కేంద్రహోంశాఖ నిషేధిత సంస్థగా ప్రకటించింది.

# అయోధ్య విరాళాలకోసం సైబర్ ముఠాల క్యూఆర్ కోడ్‌మోసం



**లక్నోడిసెంబరు 31:** అయోధ్య రామాలయానికి విరాళాలపేరుతోభక్తులను దోచుకునేందుకు కొన్ని ముఠాలు సైబర్ దాడులుచేస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు సోషల్‌మీడియాలో క్యూఆర్‌కోడ్ ఇతర విధానాలను అనుసరిస్తున్నారని విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది. రామమందిరనిర్మాణ పనులను శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టు పర్యవేక్షిస్తోంది.

విరాళాలు సేకరించేందుకు ఎవ్వరికీ అధికారం ఇవ్వలేదని విహెచ్‌పి ప్రతినిధి వినోద్ బన్సాల్ అన్నారు. సోషల్‌మీడియాలో మాత్రం రామాలయం పేరుతో తప్పుడు పేజీలు సృష్టిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆలయ ప్రారంభోతనసవం పేరు చెప్పిప్రజలను లూటీచేసేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. క్యూఆర్‌కోడ్, ఫోన్ యుపిఐలద్వారా ఆలయానికి విరాళాలు ఇవ్వాలని అడుగుతున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. ఈ తరహాలోనే ఓ మోసపూరితపేజీని చూపిస్తూ సోషల్‌మీడియా ఎక్స్ హ్యాండ్‌ల్‌లో పోస్టుచేసారు. ఇలాంటి వాటిపట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇదేవిషయమై ఉత్తరప్రదేశ్ ఢిల్లీ పోలీసులతోపాటు కేంద్ర హోంశాఖకు ఇటీవల లేఖరాసామని విహెచ్‌పి ప్రతినిధి వినోద్ బన్సాల్ పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటిమోసాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ప్రజలుకూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఓ విడియో సందేశం విడుదలచేసారు. చారిత్రక అయోధ్య రామాలయ ప్రారంభోతనసవం ఎంతో సంతోషకరమైనదని ఈ సమయంలో అనేక మందికి ఆహ్వానాలు పంపుతున్నామని అన్నారు.

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన

# అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

### కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ స్వాధీనం

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం వేడుకల్లో డ్రగ్స్ అమ్మేందుకు ప్రయత్నించిన ఇద్దరు అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్‌కు చిక్కారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఏడున్నర లక్షల రూపాయల విలువ చేసే కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి శ్రీబాల ఆదివారం మీడియాకు వెల్లడించారు. గుంటూరుకు చెందిన సూరిలీల నవీన్ సాయి (25) బిటెక్ వరకు చదివాడు. పంజాబ్‌లో బి టెక్ చదువు తున్న సమయంలోనే ఇతను డ్రగ్స్‌కు అలవాటు పడ్డా డు. దీని తరువాత ఈ వ్యసనం మరింత ముదిరి డ్రగ్ స్మగ్లర్‌గా మారాడు. కొంతకాలంగా ఇతను శివార్లలోని మణికొండలో వుంటూ డ్రగ్స్ దందా చేయసాగాడు, కాగా ఇతని మిత్రుడు గుంటూరుకే చెందిన బొర్ర వీరసాయి (25) కారు డ్రైవర్‌గా వుంటూనే డ్రగ్స్ దందా చేస్తున్నాడు. ఇతను కూడా మణికొండలోనే వుంటున్నాడు. ఇద్దరు కలిసి ఢిల్లీలో తమకు తెలిసిన మరో బడా డ్రగ్ స్మగ్లర్ నుంచి తరచు కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ తక్కువ ధరకు కొని దానిని హైదరాబాద్‌లో గ్రాముల చొప్పున ఎక్కువ ధరకు అమ్ముతూ దండిగా సంపాదించసాగారు.

హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకల్లో కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ అమ్మి మరింత సంపాదించాలని నిర్ణయించుకుని డిసెంబర్ 12వ తేదీన ఢిల్లీలో తమకు తెలిసిన స్మగ్లర్ నుంచి కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎను కొనుగోలు చేసి దానిని నగరానికి తరలించి తమ వద్ద వుంచుకున్నారు. కాగా ఆదివారం జూబ్లీహిల్స్‌లో తమకు నమ్మకంగా వుండే వారికి అమ్మేందుకు యత్నిస్తుండగా పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ఇద్దరిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి వంద గ్రాముల ఎండిఎంఎ, 116 గ్రాముల బ్రౌన్ షుగర్, రెండు గ్రాముల కొకైన్‌ను, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ ఏడున్నర లక్షల రూపాయలు. పట్టుబడ్డ నిందితులను తదుపరి వి చారణ కోసం జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించారు.

### జనవరి 22న మహారాష్ట్ర మొత్తం

# దీపావళే

### అయోధ్య రామమందిర ప్రారంభోత్సవంపై సిఎం షిండే

**ముంబయి, డిసెంబరు 31:** అయోధ్యలోని రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ముంబయి మహానగరంలోని దేవాలయాలన్నింటినీ విద్యుద్దీపాలతో అలంకరించాలని జనవరి 22వ తేదీ రెండోసారి దీపావళి జరుపుకోవాలని మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే పిలుపునిచ్చారు. ముంబయిలో పారిశుధ్యనిర్వహణ, స్వచ్ఛతా కార్యాచరణపై షిండే మాట్లాడుతూ రామ్ మందిరం వచ్చేనెల 22వ తేదీ ప్రారంభం అవుతుందని, అందువల్లనే బిఎంసి కమిషనర్‌ను దేవాలయాలన్నింటినీ అలంకరించి ఆరోజు దీపావళి పండుగ తరహాలో జరుపుకోవాలని ఆదేశించామన్నారు. ఆరోజు ముంబయిలోని అన్నిదేవాలయాలకు ఈ హంగులు సిద్ధంచేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే మహారాష్ట్రలోని అన్ని ప్రాంతాల్లోను దీపావళి పండుగ తరహాలో రామమందిరం ప్రారంభోత్సవ వేడుకలను జరుపుకుంటారన్నారు. దేశ ప్రజల కలలను ప్రధానిమోడీ సాకారంచేసారని, రైల్వేలు అయినా, ఎయిర్‌పోర్టులు అయినా ఆయన ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు.

# ఔరంగాబాద్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

### ఆరుగురు సజీవదహనం

**ఔరంగాబాద్(మహారాష్ట్ర) డిసెంబరు 31:** మహారాష్ట్రలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఔరంగాబాద్ సమీపంలోని వలూచ్‌ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఒక హ్యాండ్‌గ్లోవ్స్ తయారీ కంపెనీలో ఆదివారం తెల్లవారుఝామున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే సజీవదహనం అయ్యారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ అగ్నిప్రమాద ఘటనకు సంబంధించిన విషయాన్ని స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీనితో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్‌సిబ్బంది తీవ్రంగా కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. ఛత్రపతిశిబాజీ ఎంఐడిసి ప్రాంతంలో ఉన్న ఈ గ్లోవ్స్ తయారీ కంపెనీ ఉంది. సుమారు 10 నుంచి 15 మంది నిద్రిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో కొందరు అప్రమత్తమై ప్రమాదం నుంచి తప్పించుకోగా ఆరుగురు మాత్రం అందులోనే చిక్కుకుని పోయి సజీవదహనం అయ్యారని తెలిపారు. ఈ ఘటనలో మరికొందరు గాయపడ్డారు.

ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్సపొందు తున్నారు. రాత్రిసమయంలో ప్రమాదంజరగడంతో గాఢనిద్రలో ఉన్న కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

# ఒక్కరోజులో కరోనా తాజా కేసులు 841

### మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 841 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,13,272కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,75,602మంది కోలుకోగా 4,309 మంది చికిత్స పొందుతున్నారు.

# త్వరలో ఉపాధ్యాయ సంఘాలతో సమస్యలపై చర్చిస్తా



## ఎస్‌టియు టిఎస్ డైరీ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకోవడానికి త్వరలోనే ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడానికి అంగీకరించారని ఎస్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు. ఎస్‌టీయూ టీఎస్ రూపొందించిన 2024 డైరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం పర్వతరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందం గౌడ్‌లు రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే ఉపాధ్యాయ సంఘా లతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పట్ల కూలంకశంగా చర్చిస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఉపాధ్యాయుల బదలీలు, ప్రమోషన్లను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు.

# 32 యూట్యూబ్ ఛానళ్లు ఉంటే బాగుండేది

## ఆ నెటిజన్ సూచన ఉత్తమం: మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో 32 ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడానికి బదులు 32 యూట్యూబ్ ఛానళ్లు పెట్టుకుని ఉంటే బాగుండేదని ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై మాజీమంత్రి కెటిఆర్ స్పందించారు. ఆ నెటిజన్ చేసిన సూచన ఉత్తమమైనదని, అతడి ఆలోచనతో తాను ఏకీభవిస్తున్నానని తెలి పారు. కనీసం కెసిఆర్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు ఆ 32 యూట్యూబ్ ఛానళ్లు ఉపయోగపడేవని నెటిజన్ అభిప్రాయ పడ్డారు. ఆలోచిస్తుంటే నెటిజన్ అభిప్రాయం సబబుగానే కనిపిస్తోందని కెటిఆర్ పేర్కొన్నారు. 32 యూట్యూబ్ ఛానల్స్ పెట్టుకుని ఉంటే దుష్ప్రచారాన్ని ఎదుర్కోవడం సులభమయ్యేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బిసిలకు న్యాయం జరగాలంటే కులగణన చేయాలి

## కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** బిసిలకు న్యాయం జరగాలంటే కులగణన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మాట నిలబెట్టుకునే తత్వం ఇందిరమ్మ కుటుంబంలో ఉందన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇస్తా అని ఇచ్చార న్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అధికారంలోకి రాగానే చేసిందన్నారు. ఇప్పుడు రాహుల్‌గాంధీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనచేసి అన్ని కులాలకు న్యాయం చేస్తామన్నారు. రాహుల్ గాంధీ కులగణన చేస్తామన్న హామి తప్ప కుండా అమలు చేస్తారని చెప్పారు చేస్తారన్నారు. కాంగ్రెస్‌లోని కేంద్రంలో కూడా అధికారంలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉందన్నారు.

### కొత్త సంవత్సరం వేడుకల నేపథ్యంలో..

# నిబంధనలు సడలించిన ఎక్సైజ్ శాఖ

## అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు, 1 వరకు బార్లు ఓపెన్

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** కొత్త సంవత్సరం వేడుకల నేపథ్యంలో తెలంగాణ ఎక్సైజ్ శాఖ నిబంధనలు సడలించింది. ఇందులో భాగంగా ఆదివారం అర్ధరాత్రి 12 గంటల వరకు, 1 గంట వరకు బార్లు, పబ్‌లు తెరిచి ఉంచేందుకు అనుమతించింది. దీంతో వైన్ షాపుల ఎదుట మందుబాబుల హడావుడి పెరిగింది. కొన్ని వైన్ షాపులు ఆఫర్లను కూడా ప్రకటించాయి. దీంతో మద్యం ప్రియులు భారీగా లిక్కర్ కొనుగోలు చేశారు. ఇక బార్లు, క్లబ్బులు, ముందస్తు అనుమతితో జరిగే ఈవెంట్లలో అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం విక్రయాలకు ప్రభుత్వం అనుమతించింది. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు మద్యం విక్రయాలకు ప్రభుత్వం అనుమతించింది. మరోవైపు, కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా పోలీసు శాఖ పలు ఆంక్షలు, మార్గదర్శకాలను జారీ చేశారు. రోడ్లపై వాహన ప్రమాదాలు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఆదివారం రాత్రి 8 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించింది. తాగి వాహనాలు నడిపితే బండిని సీజ్ చేయడంతో పాటు రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షపడే అవకాశం ఉందని ప్రకటించారు.

### సిఎం రేవంత్ ఆధ్వర్యంలో

# ఆర్టీసికి మంచి రోజులు

## టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మంతు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎస్ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయని టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే కొత్త బస్సులను కొనుగోలు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సచివాలయంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క కొత్త బస్సు కూడా కొనలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీలలో భాగంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో పాటు ఆర్టీసీకి వెంటనే రూ.374 కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం ప్రకటించారు. అలాగే, ప్రయాణికుల అవసరాల దృష్ట్యా కొత్తగా సుమారు 2000 బస్సులు కొనడానికి నిర్ణయించి వెంటనే 80 బస్సులను ప్రారంభించడం కాంగ్రెస్ పార్టీకి ప్రయాణికుల సంక్షేమం పట్ల ఉన్న ప్రత్యేకశ్రద్ధకు నిదర్శనమన్నారు. దీనివల్ల ఆర్టీసి బలోపేతం అవడంతో పాటు ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగు పడుతుందని పేర్కొన్నారు.

# నామినేటెడ్ ఎమ్మెల్సీగా ప్రజాకవి అందెశ్రీ

## సిఎం రేవంత్ నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** తన పాటలు, రచనలతో తెలంగాణ ప్రజలను చైతన్యపరచిన ప్రజాకవి,ప్రకృతి కవి అందెశ్రీకి త్వరలో నామినేటెడ్ పదవి వరించనుంది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పదేళ్ల వరకు ఆయనకు ఎలాంటి గుర్తింపు లభించలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు గుర్తించాలని నిర్ణయించింది. అందెశ్రీకి నామినేటెడ్ ఎమ్మెల్యేగా నియమించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయించారని సమాచారం. ప్రస్తుతం గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో ఒకటి అందెశ్రీతో భర్తీ చేయనున్నారు. మరొక ఖాళీని తెలంగాణ ఉద్యమనేత ప్రొఫెసర్ కోదండరాంతో భర్తీ చేయాలని అనుకున్నప్పటికీ ఆయన్ను ప్రభుత్వ సలహాదారు లేదా రాజ్యసభకు పంపించాలని సిఎం యోచిస్తున్నట్టు తెలిసింది. అందెశ్రీతో పాటు మరొకరిని నామినేటెడ్ ఎమ్మెల్సీగా ప్రతిపాదనలను ఈ వారంలోనే గవర్నర్ తమిళిసైకి పంపించాలని సిఎం నిర్ణయించారని తెలిసింది.

# నూతన విద్యావిధానంపై జాతీయస్థాయిలో ఉద్యమం

## ● ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాలు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ రూపొందించిన నూతన విద్యా విధానం .. విద్యను కాషాయీకరణ చేసేలా ఉందని.. దానిని వ్యతిరేకిస్తూ జాతీయ స్థాయిలో ఉద్యమం చేపట్టనున్నట్లు భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) ప్రకటించింది. ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం దేశవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అందులో భాగంగా తెలంగాణలోకూడా నిర్వహించినట్లు సంఘం రాష్ట్ర కార్యదరి టి నాగరాజు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం జెండాను రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ భారతదేశ విద్యార్థి ఉద్యమంలో అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాలకు వేగుచుక్కగా నిలిచిందన్నారు. దేశంలో 1936లో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విద్యార్థులను స్వాతంత్ర్య ఉద్యమంలో నిలిపిన భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలని సూచించారు. అందరికీ విద్య- అందరికీ ఉపాధి కల్పించాలని అసలైన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని 1970 డిసెంబర్ 29-31 వరకు మొదటి మహాసభలు కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో జరుపుకొని ఈ దేశంలో ఆవిర్భావం చెందిందిందన్నారు. నాటి నుంచి నేటి వరకు రాజ్యాంగ రక్షణ, విద్యారంగంలో సమాన విద్యావకాశాలు అందరికీ చదువు, చదువుకున్న వారికి ఉపాధి కల్పించాలని అనేక పోరాటాలు నడిపిందన్నారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న బీజేపీ తన మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ ఏజెండాను విద్యారంగంలో అమలు చేయాలని కుట్ర చేస్తుందని మండిపడ్డారు. విద్యారంగంలో సిలబస్ మార్పులు, జాతీయోద్యమ వీరుల చరిత్ర పాఠ్యాంశాల్లో నుంచి తీసివేయడం చేస్తుందన్నారు. చదువుల్లో మూఢవిశ్వాసాలను నింపి విద్యారంగంలో విద్వేషాలు రెచ్చగొడుతోందన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యారంగంలో కార్పొరేట్ శక్తులను, విదేశీ యూనివర్సిటీలను తీసుకొని వచ్చి దేశ విద్యారంగానిన ధ్వంసం చేయాలని చూస్తోందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా విద్యా విధానంలో మార్పులు చేశారని మండిపడ్డారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

## అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

## ఎంజిఎంలో సమీక్ష సమావేశం



**ప్రభాతవార్త, వరంగల్ :** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వైద్య, విద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజారోగ్య రక్షణ ధ్యేయంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. కోవిడ్ వ్యాప్తి దృష్టిలో పెట్టుకుని ఎంజీఎంలో నివారణ చర్యలకు వైద్యులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి 170 కోవిడ్ వైద్య పరీక్షలు నిర్వహించగా, 29 మందికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఇందులో 10 మంది రోగులు ఆస్పత్రిలో చేరి ఇద్దరు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. గతంలో పోలిస్తే కోవిడ్ వ్యాధికి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు.

అలాగని నిర్లక్ష్యం వహించకూడదని, కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆస్పత్రిలో 100 ఆక్సిజన్ బెడ్స్, మూడు ఆక్సిజన్ ట్యాంకులు సిద్ధంగా ఉంచామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాతో పాటు ప్రత్యామ్నాయంగా ఐదు జనరేటర్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఆస్పత్రిలో 14 ఆపరేషన్ థియేటర్లలో మూడు పనిచేయడం లేదని, వాటిని తొలగించి పేషంట్ల అటెండెంట్ల కోసం షెడ్స్, టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. టీఎస్ఎంఐడీసీ ద్వారా ఆస్పత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలన్నారు.

**మందుల కొరత ఉండొద్దు**

ఎంజీఎం ఆస్పత్రిలో మందుల కొరత ఉండొద్దని, రోగులకు కావలసిన మందులు ఉచితంగా అందించాలని ఆదేశించారు. రక్షిత మంచినీటి అందించడంతో పాటు క్రిటకల్ కేర్ యూనిట్ల దగ్గర ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎంజీఎంలో ఇంజనీరింగ్ వ్యవస్థలో ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా పరిష్కరించేందుకు గాను ఒక బయో ఇంజనీర్‌ను అవుట్ సోర్సింగ్‌పై నియమించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలని, అందుకు నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. ఆస్పత్రి ఆదాయ వనరులు పెంచుటకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా అద్దె చెల్లించని దుకాణ దారులకు నోటీసులు జారీచేసి వసూలు చేయాలన్నారు. ఆస్పత్రిలో ఉన్న 100 లీటర్ల కెపాసిటీ జనరేటర్లకు నెలకు అవసరమైన 700 లీటర్ల డీజిల్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో వైద్యఆరోగ్యశాఖ మంత్రితో సమావేశమై ఆస్పత్రి అభివృద్ధి మరింత మెరుగైన సౌకర్యాలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్, కేఎంసీ ప్రిన్సిపల్ మోహన్‌దాస్, టీఎస్ఎంఐడీసీ ఎస్ఈ దేవేంద్రకుమార్, విద్యుత్ డీఈ మల్లికార్జున్, ఆర్ఎంఓ మరళి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

## 39.24 లక్షల కేసుల పరిష్కారం : న్యాయసేవల సంస్థ కార్యదర్శి గోవర్ధనరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 39.24 లక్షల కేసులు పరిష్కారమయ్యాయి.
పలు కేసులకు సంబంధించిన కక్షి దారులకు రూ.190 కోట్లు పరిహారంగా చెల్లించి నట్లు రాష్ట్ర న్యాయసేవల సంస్థ సభ్య కార్యదర్శి ఎస్ గోవర్ధనరెడ్డి వెల్లడించారు. ఉన్నత న్యాయ స్థానంలో జరిగిన లోక్ అదాలత్‌లో సంస్థ చీఫ్ ప్యాట్రన్, చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ పి శ్యాంకోషీ, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ టి వినోద్ కుమార్ పాల్గొన్నారని పేర్కొన్నారు. హైకోర్టులో జరిగిన లోక్ అదాలత్‌లో 285 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. జస్టిస్ జె శ్రీనివాసరావు, జస్టిస్ జి శ్రీదేవి ధర్మాసనాలు కేసులను పరిష్కరించారని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో లోక్ అదాలత్‌ను జస్టిస్ పి.శ్యాంకోషి ప్రారంభించారు. జిల్లాలో 7 లక్షలకు పైగా కేసులు పరిష్కార మయ్యాయని సంస్థ జిల్లా కార్యదర్శి ఇ ఇందిర తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో న్యాయ వాదులు, అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** పెట్రోల్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు. 2017 సంవత్సరం నుండి తమకు రావాల్సిన కమిషన్‌ను పెంచలేదని తెలిపారు. అపూర్వ చంద్ర కమిటీ సిఫార్స్‌ల ప్రకారం కమిషన్‌ను చెల్లించే విధంగా చూడాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఈ



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న పెట్రోల్ డీలర్‌లు

ఆదివారం పలువురు పెట్రోల్ డీలర్లు కేంద్రమంత్రిని కలిసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రతి ఆరు నెలలకోసారి పెట్రోల్ డీలర్‌ల కమిషన్‌ను పెంచి ఇవ్వాలని అపూర్వ చంద్ర కమిటీ సిఫార్స్ చేసిందని వారు మంత్రికి వివరించారు. కాని అంశాన్ని త్వరలోనే కేంద్ర పెట్రోలియం మంత్రి, ప్రధానమంత్రిల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో డీలర్‌లు మర్రి అమరేందర్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, సురేష్, ఖాలీద్, బ్రిజ్ గోపాల్, గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కొత్త బడ్జెట్ కసరత్తుకు శ్రీకారం

**ప్రాధాన్యతలకు అనుగుణంగా కేటాయింపులు**
**జనవరి 11కు ప్రతిపాదనలు సమర్పించాల్సిందే**
**ప్రభుత్వ శాఖలకు స్పష్టం చేసిన ఆర్థిక శాఖ**
**2024-25 ఆర్థికానికి వార్షిక అంచనా, బడ్జెట్ ఏర్పాట్లు షురూ**

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** వచ్చే 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌కు రేవంత్‌రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించి ఆర్థిక శాఖ కసరత్తును ప్రారంభించింది. కొత్త అంచనా బడ్జెట్‌కు అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలని ప్రభుత్వ శాఖలకు ఆర్థిక నోట్ పంపించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు మారిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా పథకాలకు అవసరమైన మేరకు నిధుల కేటాయింపులు పేర్కొన్నాలని కోరింది. రానున్న ఆర్థిక సంవత్సరంలో వ్యయం అయ్యే మొత్తానికి సంబంధించిన వివరాలను నిర్వహణా వ్యయం, పథకం వ్యయం కింద ఇవ్వాల్సి ఉంటుంది. ప్రాధాన్యలకు అనుగుణంగా మాత్రమే ప్రతిపాద నలను రూపొందించి జనవరి 11వ తేదీ నాటి కల్లా ఆన్ లైన్లో సమర్పించాలని స్పష్టం చేసింది. ఇందుకుగాను జనవరి 2వ తేదీ నుండి ప్రత్యేక వెబ్ సైట్ అందుబాటులో ఉంచుతోంది. దుబారా, అనవసర వ్యయం వంటి వాటికి ఫుల్‌స్టాప్ పెట్టి వాస్తవంగా అవసమైన నిధుల మేరకు మాత్రమే రూపొందించాలని తెలిపింది. ఆదాయ, వ్యయాల మధ్య పొంతన ఉండేలా సాధ్యమైనంత వరకూ లెక్కల వివరాలు ఉండే విధంగా ప్రతిపాదనలు పంపాలని పేర్కొంది. ఏవైనా కొత్త పథకాలు ప్రతిపాదిస్తే అవి ప్రారంభమయ్యే అవకాశం ఉన్న తేదీ, అంచనా వ్యయం వంటి వివరాలను ప్రతిపాదనల్లో పొందుపరచాలని వెల్లడించింది. డిసెంబరు 31వ తేదీ నాటికి పథ కాల వారీగా చేయాల్సిన చెల్లిం పులు, వా టి వివరాలను కూడా ఆన్ లైన్లో నమోదు చేయా లని తేల్చిచెప్పింది. ఇదే సమయంలో వివిధ కార్పొరేషన్లు, ఇతర వాటికి సంబంధించి తీసుకున్న రుణాల పూర్తి వివరాలను కూడా అందులో పేర్కొనాలని సూచించింది. ప్రస్తుత పనులు, ధరలను దృష్టిలో ఉంచుకుని 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చే రాబడుల వివరాలను పేర్కొనాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు, నిధుల లీకేజీలను అరికట్టి బడ్జెట్ ప్రతిపాదనలకు పంపే సమయంలో ఆర్థిక నియంత్రణ పాటించాలని సూచించింది. అంతేకాకుండా కేడర్ వారీగా పోస్టులు, ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల వివరాలు, నిర్ణీత నమూ నాలో సమర్పించాల్సి ఉంటుంది. కొత్తగా చేరే అవకాశం ఉన్న ఉద్యోగుల సంఖ్యను కూడా ఇవ్వాలని వాటి వివరాలను జనవరి 6వ తేదీ లోపు వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరింది. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించిన అంచనాల్లో వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించిన కేటాయింపులకు అనుగుణంగా మాత్రమే ఉండాలని, అంతకన్నా ఎక్కువ నిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని ఆర్థిక శాఖ తేల్చి చెప్పింది.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి స్మగ్లర్లు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల్లో గంజాయి వ్యసనపరులకు గంజాయి అమ్మి దండిగా సంపాదించాలని ఒడిషా నుంచి గంజాయి ని ఖరీదు చేసి హైదరాబాద్‌కు తెచ్చి అమ్మేందుకు యత్నించిన ఇద్దరు స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 2.6 కిలోల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి శ్రీబాల ఆదివారం మీడియాకు వెల్లడించారు. సూర్యాపేట్‌కు చెందిన కనుకుర్తి సాయినవీన్ (27) ఓ డ్రగ్ స్మగ్లర్. ఇతని స్నేహితుడు సూర్యాపేట్‌కే చెందిన చాట్ల వంశి (19) కూడా స్మగ్లర్. ఇందులో చాట్ల వంశి ఒడిషా నుంచి తనకు తెలిసిన గంజాయి స్మగ్లర్ నుంచి కిలోల కొద్ది గంజాయి కొని దానిని పలు మార్గాలలో హైదరాబాద్‌కు తరలించి, ఇక్కడ



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి స్మగ్లర్లు

గ్రాముల లెక్కన అమ్ముతుంటాడు. ఇతనికి కొంతకాలం క్రితం పరిచయం అయిన సాయి నవీన్ కూడా స్మగ్లర్ కావడంతో ఇద్దరికి దోస్తానా కుదిరింది. కొన్ని రోజుల క్రితం వంశి ఒడిషా నుంచి మూడు కిలోల గంజాయి తెచ్చి, రెండు కిలోలను సాయి నవీన్‌కు అమ్మి మిగతా సరుకును తన వద్ద వుంచుకున్నాడు. ఇలా ఇద్దరి వద్ద వున్న గంజాయిలో సాయి నవీన్ 300 గ్రాములు, వంశి వంద గ్రాములను అమ్మ గా మిగతా సరుకును నూతన సంవత్సర వేడుకలకు వెళ్లే వారికి అమ్మేందుకు రెడీ అవుతున్న తరుణంలో ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలో వుండగా దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ఇద్దరిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరి వద్ద 2.6 కిలోల గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఉస్మానియా యూనివర్శిటీ పోలీసులకు అప్పగించారు. కాగా వీరిలో సాయి నవీన్‌పై గతంలో డ్రగ్స్ అ మ్మినందుకు ఆరు కేసులుండగా వంశిపై రెండు కేసులున్నాయి.

# సైబర్ సెక్యూరిటీ పటిష్టం చేయాలి

## బ్యాంకులకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సైబర్ నేరాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జోనల్ నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులను ఆదేశించింది. సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయడానికి ఇండియన్‌సైబర్ క్రైమ్‌కో ఆర్డినేషన్ సెంటర్‌కు సహకారం అందించాలని కోరింది. పని చేయని బ్యాంకు ఖాతాల నుండి చేసే విత్ డ్రాయెల్స్‌కు సంబంధించి కఠినమైన నియంత్రణ ఉండలని స్పష్టం చేసింది. పెరుగుతున్న సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపుల మోసాలపై సమీక్షించేందుకు సీనియర్ బ్యాంక్ అధికారులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, పేమెంట్ అగ్రిగేగర్లతో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే సమావేశాన్ని నిర్వహించింది. ఏజెన్సీల మధ్య సమాచార మార్పిడిని పెంచాలని ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి వివేక్ జోషి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలతో సమన్వయం చేయడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇండియన్‌సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పేరుతో నోడల్ ఏజెనెన్సీ ఏర్పాటు చేసిందని వివరించారు. దీని ద్వారా ఈ ఏడాది 600 కోట్ల రూపాయల విలువైన అనుమానాదాస్పద లావాదేవీలను బ్లాక్ చేయడం జరిగిందని తెలిపారు. కాగా సైబర్ క్రైమ్ రిపోర్టులపై స్పందించే సమయాన్ని బ్యాంకులు తగ్గించుకోవాలని సూచించారు. తద్వారా గోల్డెన్ పీరియడ్ లోపు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ గోల్డెన్ పీరియడ్ సాధారణంగా హెల్ప్‌లైన్ నంబరు 1930 ద్వారాసైబర్ నేరంపై ఫిర్యాదు చేసిన 30 నిముషాల తర్వాత ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతీ రాష్ట్రంలోని ప్రతీ జోన్‌కు ఒక నోడల్ అధికారిని నియమించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# ఫ్యామిలీ 24, టి 6 టిక్కెట్లు నిలిపివేసిన ఆర్టీసి

## మహిళా ప్రయాణికుల రద్దీతో తాజా నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జారీ చేసే ఫ్యామిలీ 24, టీ 6 టికెట్ల జారీని ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. ఈమేరకు ఆదివారం ఎక్స్ వేదికగా సంస్థ ఎండి విసి సజ్జన్నార్ మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న నేపథ్యంలో రద్దీ పెరిగిందనీ, దీంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఫ్యామిలీ 24, టీ 6 టికెట్లను జనవరి 1 నుంచి పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ టికెట్లను జారీ చేయాలంటే ప్రయాణికుల గుర్తింపు కార్డులను కండక్టర్లు చూడాలనీ, వారి వయసును నమోదు చేయాలనీ, మహాలక్ష్మి స్కీం వల్ల మహిళా ప్రయాణికుల రద్దీ పెరగడంతో ఈ టికెట్ల జారీకి కండక్టర్లకు చాలా సమయం పడుతోందని పేర్కొన్నారు. ఫలితంగా సర్వీసుల ప్రయాణ సమయం కూడా పెరుగుతోందనీ,దీంతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించవద్దన్న ఉద్దేశ్యంతో ఈ టికెట్ల ఉపసంహరణ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వివరించారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మహిళలకు ఉచిత ప్రయాణ హామీ దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం అమలును ప్రారంభించింది. దీంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది.

# నేటి నుంచి ఎగ్జిబిషన్..

## నెలన్నరపాటు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా పేరుగాంచిన నాంప ల్లిలోని పారిశ్రామిక ఎగ్జిబిషన్ సోమవారం ప్రారంభం కానుంది. సిఎం రేవంత్ రెడ్డి దీని ని ప్రారంభించనున్నారు. కాగా పారిశ్రామిక ఎగ్జిబిషన్‌ను పురస్కరించు కుని నేటి నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఎగ్జిబిషన్ జరిగే పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిం చారు. ఈ మేరకు సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదవారం ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి.

1. సుల్తాన్‌బజార్ నుంచి జాంబాగ్ మీదుగా నాంపల్లి వచ్చే ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులు, భారీ వాహనాలను ఎంజె మార్కెట్ చౌరస్తా నుంచి అబిడ్స్ వైపు మళ్లి స్తారు.
2. పోలీసు కంట్రోల్ రూం, బషీర్‌బాగ్ నుంచి నాంపల్లి వచ్చే ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులు, భారీ వాహనాలను బాబు జగజీవన్ రాం చౌరస్తా మీదుగా అబిడ్స్ వైపు మళ్లిస్తారు.
3. బేగంబజార్ ఛత్రి నుంచి మాలకుంట వైపు వచ్చే భారీ వాహనాలను అలస్కా జంక్షన్ మీదుగా దారుసలాం, ఏక్ మీనార్ వైపు మళ్లిస్తారు.
4. దారుసలాం నుంచి గోషామహల్ వైపు వచ్చే భారీ వాహనాలను అలస్కా జంక్షన్ మీదుగా బేగంబజార్, సిటీ కాలేజి నుంచి నయాపూల్ వైపు మళ్లిస్తారు.
5. మూసాబౌలి నుంచి నాంపల్లి వైపు వచ్చే వాహనాలను సిటీ కాలేజి వద్ద నయాపూల్, ఎంజె మార్కెట్ వైపు మళ్లిస్తారు.

# సంక్షేమ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఫిబ్రవరి 11న పరీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణలోని సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాల్లో 5వ తరగతిలో ప్రవేశానికిగాను ఫిబ్రవరి 11వ తేదీన పరీక్ష నిర్వహిస్తోంది.

2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో చేరేందుకు నిర్వహిస్తున్న ఈ పరీక్షకు ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులుగా గురుకుల విద్యాలయాల సంస్థ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్ష రాయాలనుకునే విద్యార్థులు 2024 జనవరి వరకూ ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు.

# నయా జోష్‌తో 'చే'యూతనిస్తాం!

## కొత్త ఏడాదిలో అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో నయా జోష్‌తో 'చే'యూత నిస్తామని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు.

తెలంగాణలోని ప్రతి మహిళా మహాలక్ష్మిగా ఉండాలని, రైతన్నలందరికీ భరోసా ఇవ్వాలని, గృహాలన్నీ 'జ్యోతి'తో వెలగాలని... ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలని... అంతర్జాతీయ స్థాయిలో విద్యారంగం వికసించాలని ఆయన తన సందేశంలో కోరుకున్నారు. ప్రజలందరికీ ఆరోగ్యధీమా దక్కాలని, వృద్దులు, వికలాంగులు, వితంతువులందరికీ 'చే'యూత నివ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు నయా జోష్‌తో అర్హుల దరిచేర్చేందుకు సిద్దంగా ఉన్నామని పేర్కొన్నారు. అర్హులెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పథకాలన్నీ వారి చెంతకే చేరేలా పారదర్శక పాలనను అందిస్తామని హామీ ఇచ్చారు. నూతన ఏడాదిలో ప్రతీ ఒక్కరి మొములో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.

## ఐఏఎస్ ఆఫీసర్స్ నూతన సంవత్సర వేడుకలకు

# హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి దంపతులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31: హైదరాబాద్ బేగంపేటలో ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలకు ఘనంగా జరిగాయి. ఈ వేడులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ వేడులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎన్నికల సంఘం సీఈవో వికాస్‌రాజు, అన్ని శాఖల ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ అధికారులు కుటుంబ సభ్యుల సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు

# బొకేలు, పుష్పగుచ్ఛాలతో రావద్దు

## మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం 2024 సందర్భంగా ఇద్దరు కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. తమకు శుభాకాంక్షలు చెప్పేందుకు బోకేలు, పుష్పగుచ్ఛాలు తీసుకురావద్దని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆదివారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, పుష్పగుచ్ఛాలతో తనకు శుభాకాంక్షలు చెప్పవద్దని, అందుకయ్యే ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిధికి పంపాలని కోరారు. అదే విధంగా పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, బోకేలు తేకండి..వాటి బదులు పుస్తకాలు, నోటుబుక్కులు ఇవ్వాలని, పేద పిల్లలకు వాటిని పంచుతామని సూచించారు.

## సీఎం జగన్ ప్రభుత్వానికి

# మరో ఛాన్స్ లేదు

## బిజెపి నేత లంక దినకర్



**విజయవాడ, డిసెం బరు31, ప్రభాత్ వార్తప్రతినిధి:** ఏపీలో సీఎం జగన్ ప్రభు త్వానికి మరో ఛాన్స్ లేదని భారతీయ జన తా పార్టీ రాష్ట్ర కీలక నేత లంక దినకర్ వ్యాఖ్యానించారు.దాదాపు అయి దేళ్ళ జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా బలహీన పర్చిందన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఏ విధంగా సహకరించడం లేదనే విమర్శల్లో నిజం లేదన్నారు.జగన్ ప్రభుత వ్వం కేంద్ర సహకారంతోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విజయవాడలోని భార తీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో దినక రన్ మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ విధానం చాలా అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పొత్తులపై భారతీయ జనతాపార్టీ అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుం దన్నారు. ప్రస్తుతానికి తాము జనసేనతో పొత్తులో ఉన్నామన్నారు. టీడీపీపై పొత్తుపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ హ్యాట్రిక్ ప్రధాన వుతారన్నారు. రాష్ట్రంలో కాం గ్రెస్‌ను ప్రజలు ఎప్పుడో తిరస్కరించారన్నారు. ఆపార్టీకి సమీపంలో భవిష్యత్తు లేదన్నారు.

# నేరాలు.. శిక్షలూ పెరుగుదల

## హత్యలు 15 శాతం, హత్యలతో కూడిన బందిపోటు
## దొంగతనాలు 44.83 శాతం, చోరీలు 8.40 శాతం,
## సైబర్ నేరాలు 18 శాతం పెరుగుదల
## 6.96 శాతం పెరిగిన వైట్‌కాలర్ నేరాలు



**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి నుంచి వేరుపడి పదేళ్ల క్రితం ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో గడచిన ఏడాది (2023)లో మొత్తం మీద నేరాల సంఖ్య 8.97 శాతం పెరిగిందని పోలీసు గణాంకాలు చెబుతున్నా అనేక కేటగిరిలో నేరాలు చాలా వరకు పెరగడం కలవరపరిచే అంశంగా చెప్పాలి. ఓవైపు విజిబుల్ పోలీసింగ్ రాష్ట్ర వ్యాప్తంగా పెరగడం, 11 లక్షల 10 వేల 994 సిసి కెమెరాలు వుండడం, అధునాతన టెక్నాలజి అందుబాటులోకి వచ్చినా సైబర్, వైట్ కాలర్ నేరగాళ్లు మాత్రం కాలర్ ఎగరవేస్తూ ఎప్పటికప్పుడు కొత్త తరహాలో నేరాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతూనే వున్నారు. మొత్తం మీద 2023లో పోలీసు గణాంకాల్లో నే రాల పెరుగుదల 8.97 శాతంగా వుంది. గత ఏడాదితో పోలిస్తే ఇది నాలుగున్నర శాతం ఎక్కువగా వుండడం పోలీసు శాఖకు షాక్‌గా చెప్పాలి. 2023లో నేరాల పె రుగుదలలో హత్యలతో కూడిన బందిపోటు దొంగతనాలది అత్యధికంగా 44.83 పెరుగుదల వుంది. గత ఏడాదితో పోలిస్తే 2023లో ఈ తరహా నేరాలు 15 పెరిగా యి. దీని తరువాత సైబర్ నేరాల పెరుగుదల 18 శాతంగా వుంది. సైబర్ నేరాలు ఏయేటికాయేడు పెరిగి పోతూనే వుండడం అన్నివర్గాలను కలవర పరుస్తోంది. 2023లో 700 కోట్ల రూపాయలకు పైగా ధనాన్ని సైబర్ నేరగాళ్లు లూటీ చేశారు. ఇదే సమయంలో వైట్ కాలర్ నేరాలు సైతం 6.96 శాతం పెరిగాయి. సైబర్, వైట్ కాలర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు పోలీసులు కొత్త ఎత్తుగడలు వేస్తూనే వున్నా ఈలోపే నేరస్తులు నూతన వ్యూహాలతో నేరాలు చేస్తూ అందినంత దోచుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లకు సంబంధించిన కేసుల్లో 114 కోట్ల రూపాయలను దేశ వ్యాప్తంగా పలు బ్యాంకుల్లో వుండగా జప్తు చేయగా బాధితులకు దక్కిన నగదు కేవలం ఏడు కోట్ల రూ పాయలే కావడం గమనార్హం. రెండేళ్ల క్రితం సైబర్ నేరగాళ్లు మహేష్ బ్యాంకును సర్వర్‌ను హాక్ చేసి 12 కోట్ల రూపాయలకు పైగా లూటీ చేయడం దేశ వా ్యప్తంగా స ంచలనం రేపింది. అంతకు ముందు ఇదే తరహాలో మూడు బ్యాంకులను సైబర్ నేరగాళ్లు లూటీ చేసినా బ్యాంకులు కళ్లు తెరవక పోవడంతో మహేష్ బ్యా ంకు నిండా మునిగింది. ఈ కేసుల్లో కొందరు నేరగాళ్లు పట్టుబడినా వారి వద్ద నుంచి నయాపైసా కూడా లభించలేదు. 2023 ఏడాదికి సంబంధించి పోలీసు శాఖ వి డుదల చేసిన నేరాలకు సంబంధించిన గణాంకాల జాబితాలో కొన్ని రకాల నేరాలు పెరిగినట్లు, ఇంకొన్ని తగ్గినట్లుగా వుంది. మొత్తం మీత 2023లో రెండు లక్షల 13 వేల 121 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. గత ఏడాదికన్నా ఇది కొంతమేర పెరిగింది. సైబర్ నేరాల పెరుగుదల కూడా ఎక్కువగానే వుంది. 2023లో 175 మంది నేరగాళ్లపై పిడి అమలు చేశారు. 2022లో 431 మందిపై పిడి అమలు చేయడం గమనార్హం. ఇక మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ ఇతరుల మ రణానికి బాధ్యులుగా వున్న వ్యక్తుల ఉదంతాలు ఈసారి చాలా వరకు తగ్గడం గమనార్హం. పోలీసు పరిభాషలో కల్పబుల్ హోమిసైడ్‌గా పిలిచే ఈ తరహా కేసులు 2023లో 23.32శాతం తగ్గాయి. రోడ్డు ప్రమాదాల సంఖ్య కొంతమేరకు తగ్గడం మంచి పరిణామమే అయినా వీటిని మరింత తగ్గించేందుకు కృషి చేయాల్సి వుంది.

## రాష్ట్రవ్యాప్తంగా 2018 నుంచి 2023 వరకు జరిగిన అన్ని రకాల నేరాల వివరాలు

| క్రమ సంఖ్య | నేరాల వివరాలు | 2018 | 2019 | 2020 | 2021 | 2022 | 2023 |
|---|---|---|---|---|---|---|---|
| 1 | హత్యలతో కూడిన బందిపోటు దోపిడీలు | 41 | 41 | 44 | 93 | 51 | 59 |
| 2) | బందిపోటు దోపిడీలు | 45 | 42 | 30 | 46 | 29 | 42 |
| 3) | దోపిడీలు | 524 | 456 | 305 | 464 | 501 | 495 |
| 4) | దొంగతనాలు | 3899 | 4230 | 3476 | 4381 | 4431 | 4803 |
| 5) | సాధారణ చోరీలు | 10548 | 10689 | 8330 | 18277 | 14,494 | 14,393 |
| 6) | హత్యలు | 666 | 722 | 660 | 871 | 780 | 789 |
| 7) | అల్లర్లు | 564675 | 708 | 971 | 402 | 447 | |
| 8) | కిడ్నాపులు, నిర్బంధించడం | 1206 | 1205 | 1033 | 2551 | 1308 | 1362 |
| 9) | అత్యాచారాలు | 1565 | 1790 | 1934 | 2577 | 2293 | 2284 |
| 10) | దాడికి సంబంధించిన కేసులు | 15291 | 15870 | 18059 | 18265 | 18153 | 19551 |
| 11) | చీటింగ్ | 8694 | 9016 | 9072 | 15741 | 21499 | 22996 |
| 12) | క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ | 480 | 568 | 484 | 2963 | 461 | 451 |
| 13) | ఇతర ఐపిసి కేసులు | 58625 | 59206 | 53971 | 69,229 | 67,363 | 70,469 |
| 14) | కల్పబుల్ హోమీసైడ్ కేసులు | 198 | 412 | 220 | 224 | 223 | 71 |
| 15) | రోడ్డు ప్రమాదాలు | 21,570 | 16,898 | 19248 | 19456 | 19497 | 20,669 |
| 16) | రోడ్డు ప్రమాదాల్లో మృతులు | 6964 | 6033 | 6690 | 6746 | 6886 | 6788 |
| 17 | రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డవారు | 21,999 | 16,591 | 18,316 | 18,413 | 18290 | 19.137 |

# కొలిక్కిరాని బిఎస్సీ నర్సింగ్ మేనేజ్‌మెంట్ కేటగిరి సీట్ల భర్తీ

## సందిగ్ధంలో నర్సింగ్ విద్యార్థుల భవితవ్యం
## నీట్ అర్హత నిబంధనను తొలగించాలని అభ్యర్థన

**భద్రాచలం, ప్రభాతవార్త :** బీఎస్సీ (నర్సింగ్) కోర్సులో మేనేజర్‌మెంట్ కేటగిరికి చెందిన సీట్ల భర్తీ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో ఏమి తోచని అయోమయం స్థితిలో బీఎస్సీ (నర్సింగ్) విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కోర్సులో సుమారు 3వేల సీట్లు ఖాళీగా ఉండగా అడ్మిషన్ నియామకాలను సడలించాలని తెలంగాణ నర్సింగ్ విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బీఎస్సీ (ఎన్) కోర్సులో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నందు 3వేల సీట్లు నింపబడలేదని, ఖాళీగా ఉన్నాయని, కన్వీనర్ కేటగిరిలో 500ల సీట్లు, మేనేజ్‌మెంట్ కేటగిరిలో 2500ల సీట్లు ఖాళీగా ఉన్నాయని, కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరి బీఎస్సీ (నర్సింగ్) ప్రవేశంలో ఒకే రకమైన ప్రవేశ నియమాలను వర్తింపజేయాలనే నిబంధనలను నడలించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 112 నర్సింగ్ కళాశాలలో ఉండగా 6500ల మంది విద్యార్థులు బీఎస్సీ నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో 21 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు 1500ల మంది విద్యార్థులకు కన్వీనర్ కేటగిరిలో విద్యార్థులకు ప్రవేశం కలదు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ నర్సింగ్ కళాశాలలు 91 ఉన్నాయి. వాటిలో 5వేల మంది విద్యార్థులకు ప్రవేశం కలదు. అందులో 3 వేల మంది కన్వీనర్ కేటగిరి, 2500ల మందికి మేనేజ్‌మెంట్ కేటగిరిలో ప్రవేశం కలదు. ప్రభుత్వ/ ప్రైవేటు కళాశాలల్లో మొత్తంగా 500 కన్వీనర్ కేటగిరి సీట్లు, 2500 మేనేజ్‌మెంట్ సీట్లు ఖాళీగా ఉన్నాయి.

ఇండియన్ నర్సింగ్ నిబంధనల ప్రకారం కన్వీనర్ మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి ఒకే రకమైన విధానంతో విద్యార్థులకు ఎంసెట్ అర్హతతో జీవో పర్సెంటైల్‌తో చేర్చుకోవడానికి అర్హత కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేసింది.

అయితే కాళోజీ నారాయణ హెల్త్ విశ్వ విద్యాలయం వరంగల్ మాత్రం కన్వీనర్ కేటగిరికి ఎంసెట్ క్వాలిఫైడ్ జీరో పర్సెంట్ అర్హత కల్పిస్తూ మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ పరీక్షలో అర్హత సాధించాలని నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను కేఎన్ఆర్ యూనివర్సిటీని పాటించడం లేదని, కావున మేనేజ్‌మెంట్ కేటగిరిలో 2వేల సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆవేదన చెందుతున్నారు.

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు అడ్మిషన్ (ప్రవేశ) ప్రమాణాలు సడలించి నర్సింగ్ విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ గత 10 సంత్సరాలుగా ఇంటర్మీడియట్ పరీక్షల ర్యాంకు ఆధారంగా విద్యార్థులకు బీఎస్సీ నర్సింగ్ చదవడానికి అర్హత కల్పించారు. కావున ఎంసెట్ అర్హత పొందిన విద్యార్థులకు జీరో పర్సెంటైల్ ఆధారంగా మేనేజ్‌మెంట్, కన్వీనర్ కేటగిరిలకు అర్హత కల్పించాలని, భర్తీ కాని సీట్లను ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశానికి అర్హత కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, కేఎన్ఆర్ యూనివర్సిటీ అధికారులను విద్యార్థులు కోరుతున్నారు.

దీని వలన 3వేల మంది విద్యార్థులకు తగిన న్యాయం జరుగుతుందని, ఈ విద్యాసంవత్సరం నష్టపోకుండా కాపాడాలని నర్సింగ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు.

# కళాశాల స్థలంపై కబ్జాదారుల కన్ను

## కాపాడుకోలేక ప్రిన్సిపల్ ఇబ్బందులు

**తొట్టంబేడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పట్టణం లోని ఏరియా ఆస్పత్రి సమీపంలో ఏస్వీఏ కళాశాల సమీపంలో శ్రీవిద్యా ప్రకాశనంద బాలి కల జూనియర్ కళాశాలకు 1995లో అప్పటి రెవెన్యూ అధికారులు అయ్యలనాడు చెరువులోని సర్వేనంబర్ 185/12లో 6.67 ఎకరాల స్థలాన్ని కళాశాలకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడి ఆవరణలో బాలికల కోసం కళాశాలను నిర్మించారు. అయితే నాబార్డు నిధులతో కొత్త భవనాలు కూడా నిర్మించారు. ఇక్కడ స్థలంలో కొందరు కబ్జాదారులు గతంలో గోడను కట్టి వేయడంతో ఆగ్రహించిన విద్యార్థినులు నిర్మించిన ప్రహరీగోడను కూల్చివేశారు. ఇక మరికొందరు నాయకుల పేర్లు చెప్పి దర్జాగా కబ్జా చేసుకోడం పరిపాటిగా మారిపోయింది. ఇక్కడ మరికొందరు కబ్జాదారులకు ఈస్థలం వరంగా మారడంతో రాత్రికి రాత్రే కట్టడాలు నిర్మించేస్తున్నారు. ఇక కొందరు సంఘం కోసం భవనాలు నిర్మించుకుం టామని తీరానిర్మించేశాక ఇంటిని చేసుకుం టున్నారు. తాజాగా బుధవారం రాత్రి కళాశాల ప్రాంగణంలో కొందరు కబ్జారాయుళ్ళు స్థలాన్ని చదును చేయడంతో గురువారం కళాశాలకు వచ్చిన ప్రిన్సిపల్ సుధాకర్ గమనించి రెవెన్యూ, పోలీసు అధికారులకు పిర్యాదుచేశారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవాలంటే ప్రహరీగోడ కట్టడం ఒక్కటేమార్గం.దీనికి నిధులు లక్షల్లో వెచ్చించాల్సి ఉంది. రెవెన్యూ అధికారులు కూడా తమ సర్వే యర్లతో సర్వేచేయించి పూర్తిస్థాయి కళాశాల



కళాశాల ప్రాంగణంలో చదును చేసిన స్థలం దృశ్యం

విస్తీర్ణం ఇదేనంటూ స్కెచ్ ఇచ్చారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవాలంటే ఇక్కడి ప్రాంగణం లోనే విద్యార్థినులకు వసతిగృహాలు నిర్మించిన ట్లయితే బాగుంటుంది. ఈదిశగా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలి. ఉన్నస్థలాన్ని అయినా కాపాడుకోవాల్సిన అవసరం తమపై ఉందంటూ ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్ శతవిధాల ప్రయత్నిస్తున్నా కూడా కబ్జాదారులు రాత్రికి రాత్రే స్థలాన్ని కబ్జాచేసి కట్టడాలు నిర్మించుకుంటున్నారు. ఇది కబ్జాదారు లకు వరంగా మారుతోంది. దీనిపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కెసిఆర్ కిట్ మార్చిన తెలంగాణ ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** కెసిఆర్ కిట్ పేరును రేవంత్ సర్కార్ మార్చింది. ఈ మేరకు కెసిఆర్ కిట్‌ను మదర్ చైల్డ్ హెల్త్ కిట్(ఎంసిహెచ్-కిట్)గా అధికారులు నామకరణం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో గత ప్రభుత్వ పథకాల పేర్లను అధికారులు మార్చారు. అప్పటికే సిద్దంగా ఉన్న కిట్లపై, సంబంధిత పేపర్లపై కొత్త పేరు రాసి ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.

# నేటి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో న్యూ ఇయర్ సందర్భంగా సోమవారం మద్యం విక్రయాలకు ఏపీ ప్రభుత్వం అనుమతి నిచ్చింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీచేసింది.ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ నిర్వహించే మద్యం దుకా ణాల్లో విక్రయాల సమయాన్ని అర్ధరాత్రి 12 గంటల వరకు రెస్టారెంట్లు, హోటళ్ళు, ఈ వెంట్లు, బార్లలో రాత్రి ఒంటి గంట వరకు అను మతినిచ్చింది.ఆదివారంతో పాటుగా జనవరి1న కుడా రెండ్రోజుల పాటు మద్యం విక్రయ సమ యాన్ని పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఇదే సమయంలో కొత్త సంవత్వరం వేడుకల్లో అక్రమ మద్యం,నాటుసారా విక్రయాలపై దృష్టి పెట్టాలని అబ్కారీ శాఖను ప్రభుత్వం ఆదేశిం చింది. ఇదే సందర్భంలో నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. రాత్రులు మద్యం తాగి రోడ్లపైకి వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ ్చరించింది.కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేప థ్యంలో నూతనవత్సర వేడుకలపై ఆంక్షలు విధి స్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.విజయవాడ, విశాఖ, గుంటూరు. రాజమంత్రి, ఏలూరు, కాకి నాడ వంటి నగరాలతో సహా అన్ని ప్రాంతాల్లో తప్పని సరిగా నిబంధనలను పాటించాలని స్పష్టం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో అయి దుగురు/ అంతకు మించి జనం గుమికూడటాన్ని నిషేధించింది.

# 'కెప్టెన్ మిల్లర్' సెన్సార్ కంప్లీట్

నేషనల్ అవార్డు విన్నింగ్ సూపర్‌స్టార్ ధనుష్ తాజా పాన్‌ఇండియా మూవీ కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుంది.. సెన్సార్ బోర్డు యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ఈచిత్రానిన విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.. సంక్రాంతి శెలవులు ఈచిత్రానికి కలసిరా



నున్నాయి.. కెప్టెన్ మిల్లర్ అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే పీరియాడిక్ యాక్షన్ డ్రామా.. ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను టిజిత్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్ దిల్ త్యాగరార్జున్ త్యాగరాజన్ నిర్మించారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా టీజర్ సంచలనం రేపింది.. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది.. సందీప్ కిషన్, డాక్టర్ శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ పాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రం తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# 90స్... చాలా అందమైన కథ తప్పకుండా అలరిస్తుంది: హీరో శివాజీ

హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రల్లో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్‌సిరీస్ 90స్.. ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిబింబించే ఈ వెబ్‌సిరీస్‌ను ఎంఎన్‌ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ మేడారం నిర్మిస్తున్నారు. నవీనన మేడారం సమర్పిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి స్పందన రాబట్టుకుంది..తాజాగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. శివాజీ గురించి అతడి కొడుకు తన క్లాస్‌మేట్‌కు వివరించే సీన్‌తో ఆరంభైన ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూరయింది.. శివాజీ లెక్కల మాస్టార్ చంద్రశేఖర్‌గా అలరించారు..



శివాజీ కుటుంబంబ, ఇల్లు , స్కూల్‌లో పిల్లల అల్లరి. ఇవన్నీ చాలా ఆహ్లాదకరంగా ఉన్నాయి.. అలనాటి అందమ్నై జ్ఞాపకాలతో పాటు మధ్యతరగతి కుటుంబాల ఆనందాలు, సరదాలు సంఘర్షణలను ఎంతో అందంగా మనసుని హత్తుకునేలా ట్రైలర్‌లో చూపించారు. 90వ దశకం నాటి పరిస్థితులను ప్రతిబింబించేలా సినిమాటోగ్రఫీ, సెట్స్‌ను తీర్చిదిద్దారు.. సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు. శివాజీ మాట్లాడుతూ, 90స్ చాలా అందమైన కథ అని అన్నారు. విన్న వంఎటనే చేయాలని అన్పించిందన్నారు. ఇది సెట్స్‌పైకి వెళ్తుందనగా నాకు బిగ్‌బాబస్ అవకాశం వచ్చిందన్నారు.ఆ అవకాశం గురించి టీంతో చెప్పానని, నా కోసం ముందుగఆనే షూటింగ్‌ను మొదలు పెట్టారన్నారు. కార్యక్రమంలో వాసుకి, దర్శకుడు ఆదిత్య హాసన్, నితిన్ చక్రవర్తి, మౌళి తదితరులు మాట్లాడారు.. ఈసిరీస్ తెలుగు ఓటిటి ఈటివి విన్ వేదికగా 2024 జనవరి 5వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.

# జనవరి 5న రానున్న'14డేస్ లవ్'



సుప్రియ ఎంటర్‌టైనింగ్స్ పతాకంపై హరిబాబు దాసరి నిరానమతగా అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో నాగ రాజు బోదెం దర్శకత్వంలో నిర్మించిన యూత్ ఫుల్ అండ్ కుటుంబ కథా చిత్రం 14డేస్ లవ్... మనోజ్ పుట్టూర్ చాందిని భాగవని హీరోహీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం లో రాజీ రవీంద్ర సనా సునూర్ కీలకపాత్రల్లో నటిం చారు.. అంజలి ఐడ్రీమ్ రాజా శ్రీధర్ తదితరులు నటించారు. కుటుంబ విలువలను కాపాడే యత్నంలో ఆ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది.. అన్న కోణంలో దర్శకుడు నాగ రాజు బోదెం అత్యంత ఆసక్తికరంగా చిత్రీకరిం చారు.. సంప్రదాయ విలువలున్న ఈచిత్రం జనవరి5న విడుదలకు సిద్ధంగా ఉంది.

# ఘనంగా విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డులు

విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డులు–2023ను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా సీనియర్ నటుడు మురళీమోహన్‌ను ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడారు.. సినీపెద్ద మురళీమోహన్‌గారు సినీ రంగంలో 50ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ సత్కారం జరగటం ఆనందంగా ఉందన్నారు. మురళీమోహన్‌గారి కోసం ఈ

## మురళీమోహన్‌కు ఘనసత్కారం

ఈవెంట్‌కు రావటం జరిగిందన్నారు. ఒక మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మురళీమోహన్ గారని అన్నారు. ఆయన్ని సన్మా నించుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన ఒక సినీ యాక్టర్‌గా చూశాను రాజకీయనాయకుడిగా చూశానన్నా రు. బయట మంచి వ్యక్తిగా కూడ చూడటం జరిగిందన్నారు విష్ణు బొప్పన గారు విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డుల ను క్రమం తప్పకుండా నిర్వహించటం అభినందనీయమని అన్నా రు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈ సన్మానం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు.. విష్ణు బొప్పన గారు ఇలాగే అవార్డుల వేడుకలను కంటిన్యూట చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. తన 50 ఏళ్ల సినీకెరీర్ పూర్తయిన సందర్భంగా నటసింహ చక్రవర్తి బిరుదుతో సత్కరించటం చాలా ఆనందాన్ని కల్గిస్తోందన్నారు. విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత విష్ణు మాట్లాడుతూ, ఈ వేడుక ఇంత ఘనంగా జరగటం ఆనందంగా ఉందన్నారు. ఏటా పేద కళాకారులకు స్కూల్ ఫీజపులు లేదా ఆర్థికసాయం అందించటం జరుగుతోందన్నారు. ఈసారి వికాలంగులకు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారి చేతుల మీదుగా చెక్కులు అందజేయటం జరిగిందన్నారు.. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా మరెన్నో చేయాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సీతారామం దర్శకువు హను రాఘవపూడి, తెలుగుచలనచిత్ర నిర్మాతల మండలి గౌరవ కార్యదర్శి టి. ప్రసన్నకుమార్, బింబిసార దర్శకుడు వశిష్ట, కమెడియన్ శ్రీనివాస్‌రెడ్డి, హీరోయిన్ ఎస్తేర్, గాయని హారిక నారాయణ, గాయకుడు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.






లేటెస్ట్ ఫొటో షూట్: కియారా అద్వానీ

# 'బబుల్‌గమ్'కు గొప్ప విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయమైన చిత్రం బబుల్ గమ్.. ఘన విజయాన్ని అందుకుంది... మానస చౌదరి హీరోయిన్‌గా నటించిన ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మించింది.. డిసెంబర్ 29న విడుదలన ఈచిత్రం అద్భుతమైన స్పందనతో బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను అందుకుంది.. ఈ




నేపథ్యంలో యూనిట్ పోస్ట్‌రిలీజ్ సెలబ్రేషన్స్‌ను గ్రాండ్‌గా నిర్వహించింది.. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ, ప్రేక్షకులకు ధన్యవాదాలు అనాననరు. ఇది ప్రేమ, ఆత్మగౌరవానికి సంబంధించిన కథ అన్నారు. ప్రతిఒక్కరి జీవితంలో కచ్చితంగా జరుగుతూ ఉంటుందన్నారు. అందుకే ఈచిత్రానికి అందరూ కనెక్ట్ అవుతున్నారని అన్నారు.. స్పందన బాగా క్రేజీగాఉందన్నారు. దర్శకుడు రవికాంత్ మాట్లాడుతూ ఈచిత్రానికి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. రేపటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లకు టూర్ చేస్తున్నామని తెలిపారు. ఇంత గొప్ప సక్సెస్‌ను అందించిన ఆడియెనన్స్‌కు కృతజ్ఞతలు అని తెలిపారు. కార్యక్రమంలో రైతు జొన్నలగడ్డ, శ్రీచరణ్ పాకాల తదితరులు

# 2023 నా కెరీర్‌లో మర్చిపోలేనిది: నటుడు శ్రీతేజ్



2023 కూడ తన నట జీవితంలో మర్చిపోలేని విధంగా అభివర్ణించారు నటుడు శ్రీతేజ్. ప్రస్తుతం పలు చిత్రాల్లో బిజీగా నటిస్తున్నారు. అందులో పుష్ప2 కూడ ఉంది.. తాజాగా తన కెరీర్ గురించి మీడియాతో మాటాడ్లడారు.. ఇటీవల విడుదలైన మంగళవారం ఘన విజయం సాధించిందన్నారు.. తనకు మంచి పేరు తెచ్చిందన్నారు. ఈచిత్రంలో గురజ రోల్‌కు నన్ను ఎంపిక చేసినందుకు దర్శకుడు అజయ్ భూపతిగారికి థాంక్స్ అన్నారు.. అలాగే నిర్మాత సురేష్‌గారు, స్వాతిగార్లకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈరోల్ గురించి చెప్పినపుడు డిఫరెంట్ వేరియేషన్స్ అనుకున్నామన్నారు. ఈ పాత్ర గురించి విజువల్‌గానే నేను చాలాథ్రిల్ అయ్యానని అన్నారు.. మరో కొత్త రకం పాత్రను చేసే అవకాశం దొరికింది అని హ్యాపీగా ఫీలయ్యాయనని అన్నారు. ఇపుడు సినిమా సూపర్ హిట్ కావటంతో ఆ సంతోషం డబుల్ అయ్యిందన్నారు.. రవితేజ గారి రావణాసురలో దేవరాజ్ రోల్ చేశానని, మంచి రోల్ ఇచ్చినందుకు మేకర్స్‌కు ధన్యవాదాలు అని తెలిపారు. నిర్మాత అభిషేక్‌గారికి తనను ఎంతగానో ప్రోత్సహించిన హీరో రవితేజగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఇదే ఏడాది నటించిన దళారి సినిమా కూడ రిలీజ్ అయ్యిందన్నారు.. నిర్మాత వెంకట్‌గారికి దర్శకుడు గోపాల్ గారికి థాంక్స్ అన్నారు. 2023 నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. 2024లో హీరోగా నటిస్తున్న బహిష్కరణ వెబ్‌సిరీస్ జీ5లో స్ట్రీమింఘ్ కాబోతోందని అన్నారు. ర్యాంబో చిత్రం అన్నారు. నా రాబోయే చిత్రాలను కూడ ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు..

# ఒక మంచి సినిమాగా ప్రేక్షకుల ఆదరణ

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్నసినిమా సర్కారు నౌకరి.. ఈచిత్రంలోభావన హీరోయిన్‌గా నటించింది.. సర్కారు నౌకరి చిత్రానిన ఆర్కే టెలీషో బ్యానర్‌పై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. సర్కారు నౌకరి సినిమా న్యూఇయర్ సందర్భంగా జనవరి 1న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఆదివారం మీడియాకు ప్రదర్శన చేశారు..హీరోర ఆకాష్ మాట్లాడుతూ, ఈచిత్రం



మా కెరీర్‌కు ఫస్ట్‌స్టెప్ అన్నారు. కొత్త ఏడాదిలో మొదటిరోజు మీ ముందుకు రాబోతోందని అన్నారు.. ఈ మొదటి అడుగులోనే ప్రేక్షకులు విజయాన్నిఅందించి బ్లెస్ చేస్తారని ఆశిస్తున్నామన్నారు. సర్కారు నౌకరిలో ప్రభుత్వ ఉద్యోగి పాత్రలో మీకు కన్పిస్తానని, సొసైటీకి మంచి చేయాలనే తాపత్రయం ఒకవైపు,కుటుంబం, స్నేహితుల నుంచి ఎదుర్కొనే సంఘర్షణ మరోవైపు నా క్యారెక్టర్‌కు అన్ని ఎమోషన్స్ తీసుకొస్తాయన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు గంగనమోని శేఖర్, హీరోయిన్ భావన మాట్లాడారు.



# కీలక షెడ్యూల్ కంప్లీట్

ప్రామిసింగ్ యంగ్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, దర్శకుడు సాగర్ చంద్ర, ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తున్న యూనిక్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ బిఎస్ఎస్10 కోసం కలిసి పనిచేస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు.. హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌న...ఈ హైబడ్జెట్ చిత్రం టాప్ ప్రొడక్షన్ వాల్యూస్, రిచ్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో కీలకమైన షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా మేకర్స్ కొన్ని వర్కింగ్ స్టిల్స్‌ను విడుదలచేశారు.. మేకర్స్,ఆసిక్తకరమైన అప్‌డేట్ ఇచ్చారు.. టైటిల్ ఫస్ట్‌లుక్ జనవరి 3న శ్రీనివాస్ బెల్లంకొండ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు.. బెల్లంకొండను పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయటానికి సాగర్ కె.చంద్ర పవర్‌ఫుల్ స్క్రిప్టును రాసుకున్నారు. ఈచిత్రంలో కొంతమంది ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# కల్ట్.. హిలేరియస్‌గా ఉంటుంది: విశ్వక్‌సేన్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మల్టీ ట్యాలెంటెడ్ హీరోగా వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్నారు. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించటానికి తన హోం బ్యానర్ వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్‌లో చిత్రాలను తీయాలని నిర్ణయించుకున్నారు. 25 మంది కొత్త యాక్టర్స్‌ను పరిచయంచేస్తున్నారు.. తన కొత్త ప్రొడక్షన్ వెంచర్ 3ను తాజాగా అనౌన్స్ చేశారు.. ఈచిత్రానికి కల్ట్ అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. కామెడీథ్రిల్లర్‌గా తెరకెక్కుతునన ఈ చిత్రానికి కథను అందించిన విశ్వక్‌సేన్, తాజుద్దీన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ప్రొడక్షన్ లాంచ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు.. యదార్థంగా జరిగిన సంఘటన నుంచి స్ఫూర్తి పొంది ఈచిత్రాన్ని రాశానని అన్నారు. ఈచిత్రంతో తాజుద్దీన్ గారిని దర్శకుడిగా పరిచయం చేస్తున్నానని తెలిపారు. ఇందులోముగ్గురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు లీడ్ పాత్రల్లో ఉంటారన్నారు..ఈచిత్రం ద్వారా 25 మంది కొత్త నటులు పరిచయంఅవుతున్నారని తెలిపారు. ఈచిత్రం చాలా హిలేరియస్‌గా ఉంటుందని, ఒక మంచి సందేశం కూడ ఉంటుందన్నారు.. దర్శకుడు తాజుద్దీన్ మాట్లాడుతూ, ఇది నాకు మొదటి చిత్రమన్నారు. విశ్వక్‌గారు ఈసినిమా కథ చెప్పినపుడు చాలా థ్రిల్లింగ్ అన్పించిందన్నారు. త్వరలో ఈచిత్రం ప్రారంభం కానుంది..



# చిగురించే ఆశల నూతన సంవత్సరం

**డిసెంబర్ 31 నుంచే ఎప్పుడు డేట్ మారుతుందా ఎంత హడావిడి చేద్దామా అనే ఆలోచనతో యువత ఉంటారు. ఇంక తేదీ మారటమే ఆలస్యం బైక్‌ల మీద చక్కర్లు కొడుతూ 'హ్యాపీ న్యూ ఇయర్ ' అని ఊరంతా చుట్టేస్తారు. కుర్రకారే కాదు పెద్ద వాళ్లు కూడా ఈ హడావుడిని చూసిసంబరపడతారు. అయితే ఇదంతా 2023 ముందు జరిగిన విషయాలు., నూతన ఆశయాలు, ఆకాంక్షలతో ఈ 2024సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలుకుదాం..**




మన సంప్రదాయం కాకపోయినా అనుసరిస్తున్న ఈ విధానము యొక్క విశిష్టతను తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఆంగ్ల మాస నామాలైన నెలల నామకరణ విధానాన్ని తెలుసుకుందాం.

ప్రస్తుతం మనం అనుసరిస్తున్న క్యాలండర్ కాలమాన పట్టిక గ్రెగేరియన్ పట్టిక ఈ పట్టికకు ఒక నిర్దిష్ట ప్రామాణం ఉన్నట్లు కనబడదు. అయితే క్రీ.శ. 1582లో పోప్ గ్రెగేరియన్ సరిచేసిన క్యాలండర్‌గా చెప్ప వచ్చును. దీని ప్రకారం యదార్ధ సంవత్సరానికి 24.6 సెకెన్ల ఎక్కువ సమయం లెక్కించటం జరుగుతోంది. దాని ప్రకారం ఒక రోజు ఎక్కువ వస్తుంది. ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త జాన్ వెర్షల్ ఈ లోపాన్ని సవరించటానికి ఒక మార్గాన్ని సూచించారు. అది క్రీ.శ4000 సంవత్సరమును లీప్ సంవత్సరంగా లెక్కించకుండా వదిలేయడం. ఈ లోపాలను సవరించడం అవసరమని 'నానాజాతి సమితి' ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘము 185 రకాల ప్రణాళికలను పరిశీలించి క్రీ.శ. 1926లో ఒక నివేదిక ఇచ్చింది. కాని ఇంతవరకు అది ప్రగతి సాధించలేదు. అదే సమయంలో సంవత్సర ప్రారంభము వివిధ దేశాలలో వివిధ ఆచారాలననుసరించి ఉగాదినాడు ప్రారంభమయ్యేది. అయితే సంవత్సర ఆరంభము అందరికీ ఒకే విధంగా అంటే ఒకే నెలలో, ఒకే తేదీన వస్తే బాగుంటుందని ఫ్రాన్స్ చక్రవర్తి చార్లస్ 15వ శతాబ్దిలో నిర్ణయించి, అప్పటివరకూ 11వ నెలగావున్న జనవరిని ఒకటవ నెలగా ప్రారంభించి, నూతన సంవత్సర వేడుకలు జరిపాడు. అప్పటి నుండి నేటి మన నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలు ప్రారంభమైనాయి. ముందుగా దీనిని ఫ్రాన్స్, ఇటలీ, పోర్చుగీసు, స్పెయిన్ అంగీకరించి ప్రారంభించారు. తరువాతి కాలంలో ప్రపంచములోని అన్ని దేశాలు అనుసరించటం జరిగింది. 'జనవరి' మాసానికి 'జనస్' అనే రోమన్ దేవతయొక్క నామం నిర్ణయించటం జరిగింది. జనస్ దేవత ముందుకు, వెనుకకు ముఖాలు కలిగివుంటుంది. 'ఫిబ్రవరి' లాటిన్ నామధేయమైన 'ఫిబ్రువరిస్' నుండి రూపాంతరము చెందినది.



కుజగ్రహాన్ని ఆంగ్లములో 'మార్స్' అంటా నెమన్లు కుజగ్రహాన్ని అధికంగా కొలిచే రోజులు కలిగిన మాసాన్ని 'మార్చి' నెలగా నామకరణం చేయటం జరిగింది. 'ఏప్రిలిస్' అనే లాటిన్ పదానికి 'ఏప్రిల్'గా పిలుచుట జరుగుతోంది. 'మయా' అనే గ్రీకు దేవత నామాన్ని 'మే' నెలగా భావిస్తారు. రోమన్లు అధికంగా కొలిచే గురుగ్రహ భార్యయైన 'జునో' నామము నుండి 'జూన్' నెల ఆవిర్భవించింది. రోమన్ దేశానికి చెందిన 'జూలియస్‌సీజర్' జన్మదినాన్ని పురస్కరించుకుని 'జులై' మాసం నామకరణం చేయబడింది. రోమన్ చక్రవర్తియైన 'అగస్టాస్' గుర్తుగా 'ఆగస్టు' నెల వాడుకలోకి వచ్చింది. లాటిన్ శబ్దమైన 'సెప్టె' నుండి 'సెప్టెంబరు' అవతరించింది. అలాగే లాటిన్ శబ్దమైన 'అక్టో' నుండి 'అక్టోబరు' ఉద్భవించింది. అలాగే లాటిన్ పదాలైన 'నోవెమ్' నుండి 'నవంబరు', డిస్‌మ్' నుండి 'డిసెంబరు' నామకరణం చేయటం జరిగింది. ఈ విధమైన నామకరణ విధానాన్ని స్థూలంగా పరిశీలిస్తే నామకరణ విధానములో సరైన శాస్త్రీయుత కనబడదు. మన దేశానికి కాలమాన పట్టిక ఋషులచే సరైన ప్రామాణి కతన పాటించి తయారు చేయ బడింది. కొన్ని వేల సంవత్సరాల తర్వాత కూడా వచ్చే కాల మానాన్ని మన ఋషులు మన కందించారు. ఏనెలలో, ఏరోజున, ఏగ్రహణం వస్తుంది. ఎన్ని గంటలకు ప్రారంభమవుతుంది. ఎప్పుడు పూర్తవుతుంది మొదలైన వారం, తేదీ వివరాలతో మనకందించారు. ఈ ఘనత మన ఋషులకు, మన జ్యోతిష్కులకు చెందుతుంది. ప్రకృతి పరంగా వసంత ఋతువును చైత్ర శుద్ధ పాద్యమినాడు ఉగాదిగా, సంవత్సర ప్రారంభముగా భావిస్తాము. చైత్రము, వైశాఖము, జ్యేష్టము మొదలైన తెలుగు నామాలు కలిగిన మన మాసాలు ఆంగ్లమాస కాలమానానికి అనుసంధానించబడినవి. వ్యవహార సౌలభ్యం కోసం ప్రపంచ దేశాలు అన్నీ అనుసరించే విధానాన్నే మనం అనుసరిస్తున్నాము. అందువలన ప్రభుత్వ కార్యకలాపాలు ఆ మాసన్ని అనుసరించే జరుగుతుంది. దైనందిన విషయ వ్యవహారాలలో మాత్రము తెలుగు మాస విధానాన్ని కొనసాగిస్తున్నాము. 'ఉగాది' అనేది కూడా మనదేశంలో ఒక్కొక్క ప్రాంతానికి ఒకొక్క విధంగా ఉంటుంది. కొందరు చాంద్రమానాన్ని అనుసరిస్తే మరికొందరు సౌరమానాన్ని అనుసరిస్తారు.






అందువలన ఉగాది అనుసరణలో కూడా ప్రాంతీయ భేదము కనబడుతుంది. మన భారతీయ సిద్ధాంతము గ్రహ సంచారాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. ఆంగ్ల సంవత్సరము మన రెండు తెలుగు ఉగాదుల సమ్మేళనముగా ఉంటుంది. సాధారణంగా మొదటి మూడు ఆంగ్లమాసాలు ఒక ఉగాది ముగింపుగాను, తరువాతి తొమ్మిది ఆంగ్లమాసాలు మరొక తెలుగు ఉగాదితో కొనసాగింపుగాను వుంటుంది. సంవత్సరంలో సాధించిన విజయాలు, పొందిన అపజయాలు, అసంపూర్ణంగా మిగిలిన వ్యవహారాల పరిశీలన వంటివి మనం సంవత్సరాంతములో చేసుకుంటూ, వచ్చే నూతన సంవత్సరంలో అనుసరించవలసిన విధివిధానాలపై ఒక ఆలోచన చేసుకుంటాము. కార్యప్రణాళిక రూపొందించు కుంటాము. ప్రపంచము నాస్తిక, ఆస్తిక వ్యక్తుల కలయికగా ఉంటుంది. ఖగోళంలోని గ్రహాల సంచారము మానవ గతివిధులపై ప్రభావం చూపుతుందనేది వాస్తవము. అందుకే మనలో చాలా మంది గ్రహసంచార ఫలితాలు తెలుసుకోవటంలో ఆసక్తి కనబరుస్తారు. జ్యోతిషమనేది ఒక శాస్త్రము, సూర్యోదయ, సూర్యాస్తమయ, గ్రహణ విషయాలు, నక్షత్ర సంచార నిర్ణయాలు మొదలైనవి లెక్కించటంలో ఒక నిర్దుష్ట విధానముంటుంది. వీటిని ఆధారం చేసుకుని ప్రతీ గ్రహము మానవ మేధస్సుపై, మనస్సుపై, నడవడికపై ఎటువంటి ప్రభావము చూపుతుందనేది నిర్ణయిస్తారు. వీటిని స్థూలంగా మనం జాగతక ఫలితాలు అని పిలుస్తాము. వ్యాపారాలకు అనుకూల సమయమైతే వ్యాపారస్థులకు లాభసాటిగా ఉంటుందని, వాతావరణ పరిస్థితులననుసరించి రైతులు లేక వ్యవసాయదారులు లేక, దళారీ ఫలిత నిర్ణయముంటుంది. వరదలు, తుఫానులు, ఎండలు, వడగాల్పులు, చలితీవ్రత మొదలైన వాటిని అనుసరించి ప్రజల స్థితిగతులు అంచనా వేస్తారు. యుద్ధ పరిస్థితులు ఉంటే అది మొత్తం దేశంపై ప్రభావం చూపుతుంది. ఇలా అనేక కారణా సంకలనంతో, కూర్పుతో జాతక నిర్ణయాలు చేస్తారు. ఈ 2024 సంవత్సరం అందరికి అనుకూలంగా ఉండి ధన, ధాన్య సమృద్ధిని కలిగిస్తుందని ఆశిద్దాం. ఆహ్లాదకర వాతావరణంలో అందరం సమిష్టిగా పనిచేసి ఉత్తమ ఫలితాలు సాదిద్దాం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

సర్వేజనా సుఖినోభవన్తు..

**- దేవులపల్లి పద్మజ**

# 16వ పాశురం

**నాయగనాయ్ నిన్ఱ నన్దగోపనుడైయ
కోయిల్ కాప్పానే! కోడిత్తోన్ఱుమ్ తోరణ
వాశల్ కాప్పానే! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్
ఆయర్ శిఱుమియరోముక్కు, అఱైపఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నలే వాయ్‌నేర్‌న్దాన్
తూయోమాయ్ వన్దోమ్ తుయిలెళ పాడువాన్,
వాయాల్ మున్న మున్నమ్ మాత్తాదే అమ్మా! నీ,
నేశనిలైక్కదవమ్ నీక్కేలో రెమ్బావాయ్॥**

## తిరుప్పావై



**పదహారవ పాట**

**మా నంద నాయకుని మణి మందిరాన్ని
కంటికి రెప్పవలె కాచి రక్షించు
క్షేత్రపాలక తలుపు తెరిచి పంపించు
పాలిచ్చి చంపేటి పాపి పూతన కాము
చిగురుటాకుల నడిమి చిన్ని మొగ్గలము
పసితనము వీడని పల్లెపడుచులము
నీలిరత్నము వంటి తిరుమేను కలవాని
నవనీతచోరుని నందగోపాలుని
మేలుకొలుపులు పాడి లేపవచ్చితిమి
పచ్చతోరణమున్న పసిడి ద్వారమును
దయతలచి తెరువు మా ద్వారపాలక స్వామి,
ఆశతో వచ్చితిమి అడ్డు చెప్పక నీవు .**

**భావం:** అది నందగోపాలుని భవనము. జెండాలతో ప్రకాశించుచున్నవి. తోరణములతో అలంకరించబడి యున్నది. మణులతో పొదగబడిన తలుపులు గలది. లోనికేగుటకు గోపికలు, అక్కడ కావలియున్న భవన రక్షకుని అనుమతి కోరుతున్నారు. మాయావి, ఇంద్రనీలవర్ణుడగు సర్వేశ్వరుడు పర అను ధ్వనిచేయు వాయిద్యమును మాకు ఇస్తారని మాట ఇచ్చినాడు. ఏ ప్రతిఫలము ఆశించక పరిశుభ్రంగా వచ్చాము. నిద్ర నుంచి లేచునటుల పాడుటకు వచ్చినాము. నీవు ఏ అభ్యంతరము చెప్పక దృఢముగానున్న తలుపులను తెరువుము. మమ్ముల లోపలికి వచ్చుటకు అనుమతి నిమ్ము. అని గోపికలు ద్వారపాలకుని ప్రార్థిస్తున్నారు.

**ఫలం:** ఆచార్యుని అనుగ్రహం లభిస్తుంది. ❑

# ఎదుగుదల తక్కువగా ఉందా..

**కొంత మంది పిల్లల నాలుగేళ్ల పిల్లాడిలా కనిపిస్తాడు. తిండి విషయంలో ఎప్పుడూ పేచీనే. ఇలా వయసుకు తగిన ఎత్తు, బరువు పెరగనప్పుడు గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపు**


పిల్లల ఇష్టపడేది వండిపెడితే చాలదు. అందులో పోషక విలువలుండేలా చూసుకోవాలి. పిల్లల వయసు పెరిగేకొద్దీ పోషకాల అవసరమూ పెరుగుతుంది. ఆ పోషకాలు అందినప్పుడే వాళ్లు వయసుకు తగ్గ బరువు, ఎత్తు పెరుగుతారు. 2 నుండి 6 ఏళ్ల లోపు పిల్లలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రోత్ డైరీ లేదా ట్రాకర్‌ను ఉపయోగించి ఎత్తును పరిశీలిస్తూ ఉండాలి. ఎదుగుదల సరిగా లేదని గుర్తిస్తే పోషకాహార నిపుణులని కలవాలి. అంతకంటే ముందు భోజన సమయానికి ముందు లేదా తర్వాత చిరుతిళ్లు, ప్రాసెస్డ్‌ఫుడ్ తీసుకొనే అలవాటుని పిల్లలకు దూరం చేయాలి. ఏవో ప్రత్యేక సందర్భాల్లో తప్ప పిల్లలకు ఇంటి భోజనాన్నే అలవాటు చేయాలి. మనం వండే వంటలో ప్రొటీన్లు, విటమిన్లు ఖనిజ లవణాలు ఉండేట్టు జాగ్రత్త పడితే పిల్లల ఎముకలు, కండరాలు బలోపేత మవుతాయి. ఎదుగుదలకు కావాల్సినంత శక్తి, పోషకాలను అందిస్తాయి.



**చూపించి నేర్పించాలి....** సెలవు రోజున పిల్లలను వంటింట్లోకి ఆహ్వానించండి. వారికి నచ్చే కూరగాయలు వండుతూ.. సాయం చేయమనండి. పండ్లను వారితో నచ్చిన ఆకారాల్లో కట్ చేయించి వాళ్లకే వడ్డించండి. కాసేపు తోటపని, ఇంటి శుభ్రత అంటూ చిన్నచిన్న పనులు అప్పజెప్పి వాళ్లతోపాటే ఉండాలి. ఇవన్నీ వ్యాయామంగా మారి కండరాలకు వ్యాయామం అందుతుంది. ఆకలి పెరగుతుంది. అలాగే పోషక విలువలపైన అవగాహన కలిగిస్తే, అది వారి ఎదుగుదలకు ఉపయోగపడుతుంది. ❑

# చలికాలంలో టమాటా సూప్..

వెజిటబుల్ లేదా చికెన్ సూప్ కంటే... ఈ టమాట సూప్ చేయడం చాలా తేలిక. ఆరోగ్యానికి ఎంతో మంచిది. బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది చలికాం నానాటికీ చలి పెరుగుతోంది. ఈవెనింగ్ వేడిగా నోట్లో పడితే.. మనసుకి ఆహ్లాదంగా ఉంటుంది. చలి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆరోగ్యానికి ఎంతో మంచిది. టమాటాలు కొవ్వును కరిగిస్తాయి. కాబట్టి బరువు తగ్గుతారు కూడా.



**తయారు చేయువిధానం :**

2 గుడ్లు, ఓ కప్పు టపాట ప్యూరీ, 8 కప్పుల చికెన్ స్టాక్, 1 టేబుల్ స్పూన్ బటర్, 2 టేబుల్ స్పూన్ల కార్న్‌ఫ్లోర్, అరటీస్పూన్ మిరియాలపొడి, 1 టేబుల్ స్పూన్ సోయా సాస్, సరిపడా పంచ దార, సరిపడా ఉప్పు, కొన్ని కొత్తిమీర ఆకులు, కొద్దిగా కారం.

**తయారు చేయువిధానం :** చికెన్ స్టాక్ ఉడకబెట్టండి. అది ఉడికినప్పుడు టమట ప్యూరీ అందులో వెయ్యండి. కాస్త ఉడికాక.. కార్న్‌ఫ్లోర్ కలపండి. ఇప్పుడు గుడ్డు, బటర్ తప్ప.. మిగతా అన్నీ వేసి.. బాగా ఉడికించండి. ఇప్పుడు గుడ్లను పగలగొట్టి హాట్ సూప్‌లో మెల్లగా వెయ్యండి. చివర్లోకారం పొడి, కొత్తిమీర, వెన్నువేయండి.. అంతే వేడివేడిగా.. ఎగ్ టమాటా సూప్ తింటుంటే.. చలిపులి.. పరారే .. పరారే.. ❑

# కలువ కళ్లకు కొన్ని జాగ్రత్తలు..

**నోటితో చెప్పలేని మాటలెన్నో కళ్లతో పలికించొచు . మరి అంతటి ముఖ్యమైన నయనాల అందాన్ని పెంచుకోవాలంటే వాటి సంరక్షణపై శ్రద్ధ పెట్టాల్సిందే. అప్పుడే మిలమిలా మెరుస్తాయి. అవేంటో చూద్దామా!**

చదువులూ, ఉద్యోగాలరీత్యా గంటలు గంటలు ప్రయాణాలు చేసే అమ్మాయిల సంఖ్య ఎక్కువే. దీనికి తోడు కంప్యూటర్ మీద ఎక్కువ సమయం పనిచేసే సంస్కృతీ పెరిగింది. ఇలాంటివారు కళ్లపై కాస్త ఎక్కువ శ్రద్ధ చూపించాలి. రోజులో కనీసం నాలుగైదు సార్లైనా కళ్లను చన్నీటితో కడగాలి. స్మార్ట్‌తెరలు చూస్తూ గడిపేవారు. కళ్లకు విశ్రాంతిని ఇవ్వాలి. మార్కెట్‌లో ఐ మాస్క్‌లు దొరుకుతున్నాయి వీటిని ధరిస్తే. కంటి అలసట తగ్గి, చూడ్డానికి తాజాగా కనిపిస్తాయి. ( రోజూ ఎన్ని గంటల సమయం నిద్రపోతున్నామన్నదీ కంటి ఆరోగ్యంపై ప్రభావం చూపించే విషయమే అని మరిచిపోవద్దు. ఎందుకంటే నిద్రలేమి వల్లనే. కళ్లకింద నలుపు, వలయాలు, గీతలు ఒకటేమిటి వృద్ధాప్య ఛాయల్ని గుర్తు తెచ్చే సూచికలెన్నో వచ్చేసాయి. అందుకే, ఏడెనిమిది గంటలు గాఢనిద్రపోయేలా చూసుకోండి. అప్పుడు మీ నయనాలే కాదు. ముఖమూ మెరిసిపోతుంది.



( కొందరు పండగలూ, పార్టీలకు తరచూ కళ్లకు అలంకరణ చేసుకుంటారు. ఇంకొందరేమో వృత్తిరీత్యా తప్పక ఆ పని చేస్తారు. ఇలా ఎక్కువ సమయం కంటి మేకప్ వేసుకుని ఉండాల్సి వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఇందుకోసం వాడే ఉత్పత్తులు నాణ్యమైనవే ఉండాలి. లేదంటే ఇన్‌ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉంటుంది. అలానే, నిద్రపోయే ముందు తప్పనిసరిగా తొలగించాలి. ❑

# లెదర్.. భద్రమిలా!

- నీరు, దుమ్ము.. ఏం పడినా చేత్తో మాత్రం శుభ్రం చేయొద్దు. మృదువైన కుచ్చు ఉన్న బ్రష్ లేదా వస్త్రాన్ని ఉపయోగించాలి. లెదర్ కోసం ప్రత్యేక క్లీనర్లు వస్తున్నాయి. కానీ వాటితో చేటే అంటున్నారు. నిపుణులు. బదులుగా నిమ్మరసాన్ని కలిపి లేదా గాఢత తక్కువున్న సబ్బునీరు, బేకింగ్ సోడా, వైట్ వెనిగర్ కలిపిన నీటిని వస్త్రంపై జల్లి దానితో తుడవాలి. అప్పుడూ కొద్దిగా తడిచేసుకోవాలే గానీ.. నీరు కారుతున్నట్లుగా ఉండకూడదు.
- వాడిన తర్వాత లెదర్ వాటిని దాస్తుంటారు. మంచి అలవాటే అయితే ఘూ, జాకెట్లు వంటి వాటికి తేమ చేరే ఆస్కారమెక్కువ. దీంతో సూక్ష్మ క్రిములూ వచ్చేస్తాయి. కాబట్టి, పైనే కాదు.. లోపలా శుభ్రం చేయాలి. తేమ లేదనుకున్నాకే దాయాలి. ప్లాస్టిక్ కవలర్లలో ఎట్టిపరిస్థితుల్లోనూ ఉంచొద్దు. నేత సంచులనే ఎంచుకోండి.
- జ్యూస్, కూర వంటి మొండి మరకలు పడితే.. వెంటనే శుభ్రం చేయాలి. పూర్తిగా ఎండిపోయేవరకూ చూడొద్దు. వెట్‌వైప్‌లతో తుడవాలి. లేదా ఆ మరకపై మొక్కజొన్న పొడి లేదా టాల్కమ్ పౌడర్ చల్లి కొన్ని గంటలు పక్కన ఉంచాలి. తర్వాత వస్త్రంతో తుడిస్తే సరి. రంగులో మార్పు కనిపిస్తోంటే.. అప్పుడు డిష్‌వాష్ కలిపిన నీటిలో ముంచిన వస్త్రంతో తుడవాలి.
- రోజులు గడిచే కొద్దీ లెదర్ వస్తువుల్లో మెరుపు తగ్గుతుంది. బరకగా మారినట్లు కనిపిస్తాయి. అలా అవ్వకూడదంటే మూడు నెలలకోసారి కొబ్బరి, అవకాడో, జొజొబా నూనెలను కలిపి ఓ వస్త్రంపై స్ప్రే చేసి దాంతో తుడుస్తుండాలి. ❑

# ముత్యాల ముగ్గు




15 చుక్కులు
3 వరుసలు
ఇటు అటు వదిలి
3 వరకు

కె. లక్ష్మి
హైద్రాబాద్







సి. ఇందుసాయి
సూళ్ళుపేట ,
తిరుపతి

13 చుక్కులు
3 వరుసలు
3 వరకు సరి చుక్కలు

18 చుక్కులు
4 వరుసలు
ఇటు అటు వదిలి 4 వరకు





-హాసిత ఉన్నవ
విద్యానగర్

**ముగ్గులకు ఆహ్వానం**

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

# కొత్త యేడాదిలో ఫుల్‌జోష్‌తో టీమిండియా!




**ముంబయి:** మిశ్రమఫలితాలనుమూటగట్టుకున్న టీమిండియా కొత్తసంవత్సరంలో పూర్తి బిజీ షెడ్యూలుతోముందుకు పోతోంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉన్న టీమిండియా అక్కడే కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటుంద.ఇ మూడునుంచి రెండోటెస్ట్‌తో ఈ ఏడాది ఆటను ప్రారంబిస్తుంది. తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌తో సొంతగడ్డపై మూడు టి20ల సిరీస్ ఆడనుంది. తర్వాత డబ్ల్యుటిసిలో భాగంగా ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై టెస్ట్‌సిరీస్ ఆడుతుంది. ఆ తర్వాత రెండునెలలపాటు ఐపిఎల్ జరుగుతుండగా క్యాష్‌రిచ్‌లీగ్‌ముగిసిన వెంటనే టి20 ప్రపంచకప్ మొదలవుతుంది. మెగా టోర్నీ అనంతరం శ్రీలంకపరనయటనకు టీమిండియా వెళ్లి అక్కడ మూడు వన్డేలు మూడు టి20లు ఆడుతుంది. తర్వాత డబ్ల్యుటిసిలోభాగంగా బంగ్లాదేశ్‌తో సొంతగడ్డపై రెండుటెస్ట్‌లసిరీస్ న్యూజిలాండ్‌తోమూడు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడనుంది. కొత్త ఏడాదిచివరిలో ఆసీస్‌పర్యటనకువెళ్లనుంది.అక్కడ ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడనుంది. మొత్తంగాచూస్తే టీమిండియా కొత్త ఏడాదిలో తన సిరీస్‌తో పూర్తిగా బిజీ అవుతుంది.

# పేసర్ శార్దూల్‌కు గాయాలు

## రెండో టెస్టుకు డౌటే...!




**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో రెండో టెస్టుకుముందు టీమిండియాకు షాక్ తగిలింది. పేసర్ శార్దూల్‌ఠాకూర్ గాయపడ్డాడు. రెండో టెస్టు సన్నద్ధత కోసం టీమిండియా తీవ్రంగా నెట్స్‌లో సాధనచేస్తోంది. ఈక్రమంలో నెట్స్‌లో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేస్తుండగా శార్దూల్‌ఠాకూర్ ఎడమ భుజానికి బంతి బలంగా తాకింది దీనితో శార్దూల్‌ఠాకూర్ అసౌకర్యానికి గురయ్యాడు.

తర్వాత బౌలింగ్‌కూడా చేయలేదు. చేతికి పట్టీకట్టుకుని కనిపించాడు. దీనితో ఆతడు రెండో టెస్టులో ఆడటం సందేహంగానే ఉంది. తొలిటెస్ట్‌లో 24పరుగులుచేసి పర్వాలేదనిపించాడు. బౌలింగ్‌లోమాత్రం తేలిపోయాడు. 19 ఓవర్లలో 101 పరుగులు ఇచ్చుకున్నాడు. కేవలం ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లోనూ విఫలం అయ్యాడు. కేవలం రెండు పరుగులు మాత్రమేచేసి ఔట్ అయ్యాడు.

# దక్షిణాఫ్రికా బోర్డుపై నెటిజన్ల ఫైర్!

**కేప్‌టౌన్:** టీమిండియాను తొలి టెస్టులోమూడురోజుల్లోనే ఓడించిన సఫారీ తమను ఓడించడం అంత సులువేమీ కాదని సంకేతాలిచినచంది. సెంచూరియన్‌వేదికగాజరిగిన టెస్టులో 32 పరుగులతేడాతో భారత్ ఓటమి చవిచూసింది. అయితే తర్వాత దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డు నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. దేశగౌరవం కంటే డబ్బుగురించి నీచమైన నిర్ణయాలు తీసుకున్నారంటూ దక్షిణాఫ్రికాబోర్డుపై నిప్పులు చెరుగుతున్నారు. నూజిలాండ్‌పరనయటనకు సెలక్టర్లు సఫారీ జట్టునుప్రకటించారు. ఫిబ్రవరి నాలుగునుంచి కివీస్‌తో రెండు టెస్టులసిరీస్ అడుతుంది. అయితే ఎంపికచేసిన 14 మంది జట్టులోస గానికిపైగా అన్‌క్యాప్డ్‌ప్లేయర్లే ఉన్నారు. కెప్టెన్‌గా ఉన్న నీల్‌బ్రాండ్‌కూడా అరంగేట్రంచేయని ఆటగాడే కావడం గమనార్హం. సెలక్టర్లు ఈనిర్ణయం తీసుకోడానికికారణం సౌతాఫ్రికా 20 లీగ్. ఈ లీగ్ జనవరి 10నుంచి ఫిబ్రవరి 10వరకూ జరుగుతుంది. ఈ లీగ్‌లోప్రధానప్లేయర్లను ఆడించాలనే లక్ష్యంతోకివిస్‌కు జూనియర్లను పంపనున్నది. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న దక్షిణానరఫికా క్రికెట్ బోర్డుకుఎ స్ఎ టి20 లీగ్‌భరోసా ఇచినచంది. 2023లో జరిగిన తొలిసీజన్‌లో లాభాలు తెచ్చిపెట్టింది. దీనికితోడు ఎస్ఎ20కి సఫారీక్రికెట్‌బోర్డుకుమధ్య ఆటగాళ్లు తప్పక ఉండాలన్న ఒప్పందం ఉంది. అందువల్లనే ఇపుడు కివీస్ గడ్డపైకి యూత్‌ను పంపిస్తోంది. కాసులకోసం సఫారీక్రికెట్‌బోర్డు కక్కుర్తిపడుతోందంటూ ఇపుడు బోర్డుపై విమర్శలు గుప్పిస్తున్నారు.




# సన్‌రైజర్స్‌కు ముగ్గురు కెప్టెన్సీ చేసిన క్రికెటర్లు!



**చెన్నై:** ఐపిఎల్ మినీవేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణయాలపై మిశ్రమ స్పందన వస్తోంది. జట్టుసిఇఒ కావ్యమారన్ వేలంలో మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొందరు ప్రశంసిస్తే విదేశీప్లేయర్లపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టారని కొందరు విమర్శిస్తున్నారు.అయితే కావ్య నిర్ణయాలు గొప్పవని చెప్పడానికి కొంత స్పష్టత కూడా ఉంది. టి20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్న శ్రీలంక క్రికెటర్ హసరంగను అక్కడిబోర్డు నియమించుకుంది. ఇటీవలి వేలంలో హసరంగను ఎస్సార్‌హెచ్ 1.50 కోట్లకే కొనుగోలుచేసింది. ఈ స్టార్ స్పిన్నర్‌కు వేలంలో భారీ డిమాండ్ ఉంటుందని అందరూ అంచనావేసారు. కానీ ఆరెంజ్ ఆర్మీ తక్కువధరకే సొంతంచేసుకుంది. శ్రీలంకలో హసరంగ కెప్టెన్‌గా ఎంపికకావడంతోసన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్టులోకెప్టెన్సీ అనుభవం ఉన్న ప్లేయర్లసంఖ్య మూడుకు చేరింది. ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ మార్క్‌రమ్‌తోపాటు ప్యాట్‌కమిన్స్, హసరంగలున్నారు. ఇక వేలంలో కమిన్స్‌కోసం హైదరాబాద్ రూ.20.50 కోట్లుచెల్లించిన సంగతి తెలిసిందే. అంతభారీ ధరతో కొనుగోలుచేయడం ఆయన్ను కెప్టెన్‌చేయడానికేనని అందరూ భావించారు. ఇక ట్రావిస్‌హెడ్‌ను 6.80 కోట్లు, జైదేవ్ ఉనద్కత్ రూ.1.60 కోట్లు, హసరంగ 1.50 కోట్లు, జాతవేద్ సుబ్రహ్మణ్యన్ రూ.20 లక్షలు, ఆకాశ్‌సింగ్‌లను 20 లక్షలకు కొనుగోలుచేసింది.

# మెస్సీని వెనక్కి నెట్టేసిన కోహ్లీ!




**న్యూఢిల్లీ:** క్రికెట్ కింగ్ విరాట్‌కోహ్లీ ప్రతిష్టాత్మక ఫ్యూబిటీ అథ్లెట్ ఆఫ్‌ది ఇయర్ 2023 అవార్డు సాధించాడు. ఫ్యూబిటీ అనేదిప్రపంచంలోని అతిపెద్ద ఇన్‌స్టాగ్రామ్‌పేజీల్లో ఒకటి. 35 మిలియన్లమంది ఫాలోవర్లు ఉంటారు. ఈ అవార్డుకోసం హోరాహోరీగా సాగినపోరులో కోహ్లీ ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్‌మెస్సీని 78.22శాతం ఓటర్లతో ఓడించాడు. మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నప్పటికీ కోహ్లీ క్రేజ్‌ముందు ఆతడు నిలబడలేకపోయాడు. ప్రపంచం మొత్తంమెస్సీ మేనియా ఉనప్పటికీ క్రికెట్ అభిమానులు ఏకపక్షంగా కోహ్లీకి ఓట్లువేసి గెలిపించారు. ఈ అవార్డుకోసం కోహ్లీ మెస్సీతోపాటు నోవాక్ జకోవిచ్, పాట్‌కమిన్స్, లెబ్రాన్‌జేమ్స్, ఎర్లింగ్ హాలాండ్, క్రిస్టియానో రొనాల్డో, మాక్స్ వెర్స్టాపెన్, మైఖైల్ జోర్డాన్ తదితరులు పోటీపడ్డారు. 2023లో వివిధక్రీడల్లో మంచి ప్రతిభ చూపించిన ఆటగాళ్లమధ్య పోటీని నిర్వహించగా ఫైనల్‌రౌండ్‌లోకోహ్లీ, మెస్సీమధ్యనే పోరునడిచింది. కోహ్లీ ఏడాది పొడవునా పరుగులతో ర్యాలీతీసి ప్రపంచరికార్డులు బ్రేక్‌చేస్తేమెస్సీ ఏడాదిపొడవునా గోల్స్ వర్షం కురిపించడంతోపాటు తన జట్టుకు పలు అపురూపమైన విజయాలు తెచ్చాడు.






# కొత్త యేడాదిలో అంతుచిక్కని రూపాయి!



**ముంబై, డిసెంబరు 31:** ఇండియన్ రూపాయి సుమారు పదేళ్లపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రజలను, పాలకులను ఇబ్బందులకు గురిచేస్తూ వచ్చింది. గ్లోబల్, దేశీయ పరిస్థితులు 2013లో రూపాయి పతనానికి దారితీశాయి. నాటి నుంచి ఇంచుమించు స్థిరంగా కొనసాగిన భారత కరెన్సీ, ఈ సారి అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా తీవ్ర ఆటుపోట్లకు గురైంది. 2021 నుంచి దాదాపు 12శాతం నష్టపోయింది. అయితే 2023లో దాదాపు కన్సాలిడేషన్‌లో ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో భారత రూపాయి కొంతకాలంగా పతనమవుతూ వచ్చింది. డాలరు బలపడడం, ముడిచమురు ధరలు విపరీతంగా పెరగడం, విదేశీ పెట్టుబడులు వెనక్కి తరలిపోవ డమే ఇందుకు ప్రధాన కారణాలుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ 2023 లో వడ్డీరేట్లను మొదట్లో కొంతమేర పెంచినా తదుపరి వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఉందని సానుకూలంగా స్పందించింది. భారత దిగుమతు ల్లో అత్యధికం ముడిచమురే కావడంతో, పెరిగిన ధరల కారణంగా వాణిజ్యలోటు ఏర్పడింది. ఇన్వె స్టర్లు ఈక్విటీ, రుణాల రూపంలో ఉన్న విదేశీ ప్రైవేట్ పెట్టుబడులను డాలర్లలోకి మార్చుకోవ డంతో రూపాయి విలువ పడిపోయింది. దాంతో తీవ్ర ఒత్తిడికి గురైంది. నవంబరు చివరి నుంచి డిసెంబర్ నెలలో మార్కెట్లు జీవితకాల గరిష్టా ల్లోకి చేరుకోవడంతో తిరిగి ఎఫ్ఐఐలు మార్కెట్ లో పెట్టుబడులు పెడుతున్నారు. ఫలితంగా నెల రోజుల నుంచి రూపాయి కన్సాలిడేషన్‌లో ఉంది. రూపాయి పతనానికి ఈ యేడాదిలో కొంత విరా మం లభిస్తుందన్నది ఆర్థిక నిపుణుల అంచనా. గతంలో మనకరెన్సీ పతనానికి దారితీసిన పరిస్థి తుల తీవ్రత 2024లో అంతగా ఉండకపోవచ్చు. భారత్ తన చమురు అవసరాలకు సుమారు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. నిజా నికి ముడిచమురు వినియోగం దేశ ఆర్థికప్రగతికి చిహ్నం. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు ఇటీవల తగ్గుముఖం పట్టడం దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. మన చమురుదిగుమతులు దేశ మొత్తం దిగుమతుల్లో 30 శాతం వరకు ఉన్నాయి. భారత కరెంటు ఖాతాలో సింహభాగం సాఫ్ట్‌వేర్ ఎగుమతులు, ప్రైవేట్ బదలాయింపులదే. భవిష్యత్తులో ఈ రెండింటి వాటా ఇంకా పెరుగుతుం దన్న అంచనాలు ఉన్నాయి. దిగివస్తున్న ముడిచమురు ధరలతో వస్తువాణిజ్య లోటు తగ్గుముఖం పట్టడం, సాఫ్ట్‌వేర్, ప్రైవేట్ బదలాయింపులు పెరగడం, కరెంటు ఖాతా లోటును కొంతవరకు పరిష్కరించగలుగుతాయి.

కొత్త యేడాదిలో ముఖ్యంగా ముడిచమురు వాణిజ్యలోటు తగ్గడం, కరెంటు ఖాతా లోటు సన్నగిల్లడం, విదేశీ పెట్టుబడుల రాక వంటి బలమైన ఆర్థిక పరిస్థితులు రూపాయిని బలోపేతం చేస్తాయని చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెల కొన్న మాంద్యం పరిస్థితులతో కొన్ని దేశాలకు ఇబ్బందులు ఎదుర వుతున్నాయి. ఈ యేడాదిలో మాంద్యం మరింత తీవ్రంగా మారవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నా రు. 2023లో ప్రపంచ వృద్ధిరేటు 3శాతం. 2024లో ఇది 2.9 శాతానికి పడిపోతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) గతంలో వెల్లడించింది. ఈ లోగా డాలరు సాధారణంగానే బలపడుతుంది. 2001 మాంద్యం సమయంలో డాలరు సూచి ఆ యేడాది జనవరిలో 108గా ఉండగా, జులై నాటికి 121కు పెరిగి, ఆ తర్వాత తగ్గింది. అలాగే 2008-09 మాంద్యం కాలంలో డాలరు సూచి 71 నుంచి 89కు ఎగబాకి ఆ తర్వాత కిందికి వచ్చింది.

# విదేశీ ప్రయాణాలకు క్రెడిట్ కార్డులే బెటర్!


**ముంబై, డిసెంబరు 31:** తరచుగా విదేశాలకు వెళ్లే వ్యక్తుల అధిక ఖర్చును తగ్గించడానికి డెబిట్ కార్డు లేదా క్రెడిట్ కార్డును ఉపయోగించాలా అని అను మానపడతారు. అధికంగా ఖర్చు చేయకుండా ఉండేందుకు డెబిట్‌కార్డుని ఉపయోగించడం సరైనదా? లేక క్రెడిట్ కార్డుని ఉపయోగించాలా? టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టిసిఎస్)ను నివారించడంలో క్రెడిట్ కార్డు సహాయ పడుతుంది. మీరు విదేశాలలో డెబిట్ లేదా క్రెడిట్‌కార్డుని ఉపయోగించినప్పుడు మీకు ఎలాంటి ఛార్జీలు విధిస్తారు అనే ప్రశ్న కూడా తలెత్తుతుంది. విదేశాలకు ట్రిప్ ప్లాన్ చేస్తున్నప్పుడు ఇలాంటి ప్రశ్నలు మీ మదిలో మెదులుతాయి. గుర్తుంచుకోవాల్సిన మొదటి విషయం ఏమిటంటే, డెబిట్ కార్డుతో ఖర్చు చేయడం అంటే మీ బ్యాంకు ఖాతా నుంచి డబ్బు వెంటనే డెబిట్ అవుతుంది. మీరు విదేశాల్లో చేసే ఖర్చులకు చెక్ పెట్టాలనుకుంటే, డెబిట్ కార్డు సరైన ఎంపిక. మరోవైపు మీ అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో మీ చేతిలో తక్కువ నగదు లేదా మీ ఖాతాలో నిధులు తక్కువగా ఉన్నప్పుడు క్రెడిట్ కార్డు చాలా సహాయపడుతుంది. దీనితో పాటు క్రెడిట్ కార్డు 45 నుంచి 50 రోజుల వడ్డీ రహిత వ్యవధిని అంది స్తుంది. దీని వల్ల మీరు బిల్లును తర్వాత చెల్లించవచ్చు. అదేవిధంగా డెబిట్ కార్డు ద్వారా ఎటిఎంల నుంచి డబ్బు విత్‌డ్రా చేస్తే ఫ్లాట్ విత్‌డ్రా ఫీజు పడుతుం ది. ఇది సాధారణంగా క్రెడిట్ కార్డులపై వసూలు చేసే నగదు ఉపసం హరణ రుసుము కంటే చాలా తక్కువ. ప్రతి లావాదేవీలపై సాధారణంగా 125 నుంచి 150 రూపాయల ఫ్లాట్ ఉపసంహరణ ఫీజును విధిస్తారు. అందువల్ల మీకు వెంటనే నగదు అవసరమైతే ఫీజులు ఎలా ఉంటాయో అర్థమైంది కదా. మీ బ్యాంకు ఖాతాలో నిధులు ఉంటే, మీరు ఎటిఎంల నుంచి ఉపసంహరణ కోసం డెబిట్ కార్డుని ఉపయోగించాలి. నగదు ఉపసంహరణ కోసం క్రెడిట్ కార్డుని ఉపయోగంచడం మానుకుంటేనే మంచిది. టిసిఎస్ పరంగా, అక్టోబరు 2023 నుంచి కొత్త నియమం అమల్లోకి వచ్చింది. వ్యక్తిగతంగా ఎవరైనా ఒక ఆర్థిక సంవత్సరంలో 7 లక్షల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే టిసిఎస్ చెల్లించాలి. ఒకే ఆర్థిక సంవత్సరంలో డెబిట్ కార్డుని ఉపయోగించి 7 లక్షల రూపాయల వరకు ఖర్చు చేస్తే మాత్రం టిసిఎస్‌ను విధించరు. దీంతో పాటు అంతర్జాతీయ క్రెడిట్ కార్డులపై టిసిఎస్ లేదు. ఇది లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్(ఎల్ఆర్ఎస్)కు వెలుపల ఉంటుంది. విదేశాల్లో ఖర్చు చేస్తున్నప్పుడు, మీ డెబిట్ లేదా క్రెడిట్ కార్డుకు అదనపు ఛార్జీలను లెక్కించి, చెక్ చేయండి. ఆ తర్వాత మాత్రమే మీరు మీ కార్డుని ఉపయోగించాలో, లేదో నిర్ణయించుకోవాలి.






# యేడాదంతా వణికిపోయిన ఉద్యోగులు..

**ముంబై, డిసెంబరు 31:** గత రెండేళ్లుగా ఐటితో పాటు వివిధ రంగాలను కుదిపేస్తున్న పేరు లేఆఫ్స్. ఏ రోజు, ఎక్కడ ఏమి జరు గుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఓ పక్కన పూర్తిస్థాయిలో నైపుణ్యాలు లేక ఉద్యోగార్థులు, మరోపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న కంపెనీల మధ్య పోటీ ఏర్పడింది. అంతర్జాతీ యంగా అలుముకున్న ఆర్థిక అనిశ్చితికి ఉత్పాదక ఏఐ కూడా తోడు కావడంతో జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడింది. సెలవుల సీజన్, కొత్త యేడాది తేడా లేకుండా ఆయా కంపెనీలు తమ సిబ్బందికి ఉద్వాసన పలుకుతున్నాయి. కాగా గత రెండేళ్లలో ఉద్యోగాలు కోల్పోయిన వారి



సంఖ్య ఎంతో తెలిస్తే ఆశ్చర్యపోవడం ఖాయం. ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్‌లతో సహా టెక్ కంపెనీలు గత రెండేళ్లలో 4 లక్షల 25వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించాయి. ఇక దేశంలో 36వేల కంటే ఎక్కువమందిపై కంపెనీలు వేటువేశా యి. అయితే అవి ఇక్కడితో ఆగలేదు. ఈ యేడాది 1,178 కంపెనీ లు ప్రపంచవ్యాప్తంగా 2,60,771 మంది సిబ్బందిని తొలగించినట్లు నివేదిక వెల్లడించిం ది. టెక్ సెక్టార్ ఉద్యోగాల కోతలను ట్రాక్ చేసే ఈ వెబ్‌సైట్ డేటా ప్రకారం 2022లో 1,061 టెక్ కంపెనీలు 1,64,769 మంది సిబ్బందిని ఇంటికి పంపించాయి. అంటే గత రెండేళ్లలో దాదాపు రోజుకి 582 మంది, గంటకు 24 మంది కొలువు కోల్పోయారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.